ప్రజావీక్షణం దినపత్రిక
# విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో
ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ
ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400

# ప్రజావీక్షణం
దినపత్రిక
ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి
Subscribe

www.prajaveekshanam.in | తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 15 | సంచిక : 342 | సోమవారం, అక్టోబర్ 27, 2025, పేజీలు - 12 | వెల : 2/-
Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సీఎం రేవంత్ ప్రచారం



**హైదరాబాద్, అక్టోబరు 26:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికప్రచారానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్ధమవు తున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన షెడ్యూల్ ఖరారైంది. జూబీ హిల్స్ నియోజకవర్గ పరిధిలో భారీ బహిరంగ సభ, నాలుగు రోడ్డు షోలకు రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు. ఈ నెల 28వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహణకు కాంగ్రెస్ హై కమాండ్ ప్రణాళిక రూపొందించింది. ఈ నెల 30, 31వ తేదీల్లో ముఖ్యమంత్రి రోడ్డు షో నిర్వహించనున్నారు. నవంబర్ 4, 5వ తేదీల్లో మరో విడత రోడ్డు షోలో పాల్గొననున్నారు సీఎం రేవం త్‌రెడ్డి. రెండు విడతల్లో సీఎం రేవంత్‌రెడ్డి ర్యాలీలు: మహేష్ గౌడ్‌జూ బ్లీహిల్స్‌లో రెండు విడతల్లో సీఎం రేవంత్‌రెడ్డి ర్యాలీలు ఉంటాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఢిల్లీ వేదికగా మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. తమ ప్రభుత్వంలో జూబ్లీహిల్స్‌లో 70 శాతం సంక్షేమ పథకాలు అందాయని ఉద్ఘాటిం చారు. బీజేపీ ఎంతసేపటికీ మతం పేరుతో ఓట్లు అడగటం తప్పా హైదరాబాద్ అభివృద్ధికి ఏం చేసిందని ప్రశ్నించారు. హైదరాబాద్ డెవలప్‌మెంట్‌కి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు మహేష్ కుమార్ గౌడ్.జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ గెలుస్తుందని మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఏఐసీసీ దృష్టిలో తనతో సహా ఇతర నేతలందరూ ఉన్నట్లేనని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ హై కమాండ్ అన్ని విషయాలను చూస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్ లాగా వ్యక్తుల జీవితాల్లోకి తాము తొంగిచూడమని తెలిపారు. మాగంటి గోపీనాథ్ కుటుంబ విషయం.. వారి వ్యక్తిగత అంశమని.. వాటితో తమకు సంబంధం ఏముందని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు.

## వాళ్లు టెర్రరిస్టులు, మానవ బాంబులు కాక
# ఇంకేమవుతారు



**హైదరాబాద్, అక్టోబరు 26:** కర్నూలు బస్సు ప్రమాదంపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాగి వాహనాలు నడిపేవారు ఉగ్రవాదులని. వారి చర్యలు వలన జరిగే రోడ్డు ప్రమాదాలు ఉగ్రవాద చర్యలకు తక్కువ కాదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పం దించారు. కర్నూలు బస్సు ప్రమాదం 20 మంది అమాయకుల ప్రాణాలను బలిగొందని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం మత్తులో ఉన్న బైకర్ నిర్లక్ష్యంగా, బాధ్యతారహితంగా ప్రవర్తించడం వల్లే ఈ ప్రమాదం జరిగిం దన్నారు. ఇది రోడ్డు ప్రమాదం కాదని.. నిర్లక్ష్యపు నేరపూరిత చర్య అని పేర్కొన్నారు.ఈ ఘోర బస్సు ప్రమాదం కొన్ని సెకన్లలోనే మొత్తం కుటుం బాలను నాశనం చేసిందని తెలిపారు. మద్యం మత్తులో డ్రైవ్ చేసేవాళ్లు మానవ బాంబులు అని ఘాటుగా స్పందించారు. బైకర్ బి. శివ శంకర్ మద్యం మత్తులో ఉండి ప్రమాదానికి కారణం అయ్యాడని చెప్పారు. ఒక్కరి నిర్లక్ష్యం.. 20 మందిని ప్రాణాలను బలితీసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం మత్తులో వాహనాలతో రోడ్డుపైకి వచ్చి అమాయకుల ప్రాణాలను పొట్టనబెట్టుకునే వాళ్లు టెర్రరిస్టులు, మానవ బాంబులు కాక ఇంకేమవుతారు.. చెప్పండి!! అంటూ ఫైర్ అయ్యారు. వాళ్ళు చేసిన ఈ తప్పిదం వల్ల ఎన్ని కుటుంబాలు మానసిక క్షోభను అనుభవిస్తున్నాయి అని పేర్కొన్నారు.మీ సరదా, జల్సా కోసం ఇతరుల ప్రాణాలను తీసే హక్కు మీకు ఎవరిచ్చారు? అని ప్రశ్నించారు. సమాజంలో మన చుట్టే తిరిగే ఇలాంటి టెర్రరిస్టులు, మానవ బాంబుల పట్ల జాగ్రతగా ఉండాలని సూచించారు. వీరి కదలికలపై వెంటనే డయల్ 100కి గానీ, స్థానిక పోలీసులకు గానీ సమాచారం ఇవ్వాలని అన్నారు. చూస్తూ చూస్తూ వాళ్ళను ఇలాగే వదిలేస్తే రోడ్డు మీదకు వచ్చి ఎంతో మం దిని చంపేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిని మాకెందుకులే అని వదిలేస్తే ప్రాణ నష్టం జరుగుతుందని'లో తన ఆవేదనను పోస్ట్ చేశారు.

## బకాయిలు చెల్లించకుంటే నవంబర్ 3 నుంచి బంద్





**హైదరాబాద్, అక్టోబరు 26:** ఫీజు రియంబర్స్‌మెంట్ విషయంలో కాంగ్రెస్ సర్కారుకు ప్రభుత్వానికి ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు మరోసారి హెచ్చరిక చేశాయి. ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు చెల్లించకపోతే నవంబర్ 3 నుంచి కాలేజీలను బంద్ చేయిస్తామని ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య స్పష్టం చేసింది. రూ.900 కోట్ల బకాయిలు ఇవ్వకుంటే మళ్లీ బంద్ తప్పని ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్స్ చైర్మన్ ఎన్ రమేశ్ హెచ్చరించారు. రూ.1200 కోట్లకు రూ.300 కోట్లే ఇచ్చారని రమేశ్ ఆరోపించారు. నవంబర్ ఒకటో తేదీలోగా మిగిలిన రూ.900 కోట్లు ఇవ్వాల్సిందేనన్నారు. మిగతా బకాయిలపై ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఫీజు బకాయిలు చెల్లించకుంటే మంత్రులు తమకు లేదని ఆరోపించారు. బకాయిలు అడిగితే మాపై విచారణలు చేస్తున్నారని విమర్శించారు. భయపెడితే ఊరుకోమని.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నవీన్ యాదవ్‌ను
# గెలిపించాలి



**హైదరాబాద్, అక్టోబరు 26:** రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రగతిని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు. హైదరాబాద్ నగరాన్ని ఒక మినీ ఇండియాగా తీర్చిదిద్దేందుకు రేవంత్ రెడ్డి అద్భుతమైన దార్శనికతతో పనిచేస్తున్నారని కొనియాడారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా వెంగళరావునగర్ డివిజన్‌లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఓటర్లు సీఎం రేవంత్ నాయకత్వానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. నవీన్ యాదవ్ స్థానికుడు కావడంతో ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని చెప్పారు. నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే నియోజకవర్గంలో రోడ్లు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఆయన గెలుపుతో జూబ్లీహిల్స్ అభివృద్ధి వేగవంతం అవుతుందని చెప్పారు.జూబ్లీహిల్స్ జరగబోయే ఉపఎన్నికతో బీఆర్ఎస్ కథకు చరమగీతం పాడబోతున్నామని తుమ్మల ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చారిత్రక తీర్పు ఇచ్చి, బీఆర్ఎస్‌ను రాజకీయంగా సమాధి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా విధ్వంసానికి గురైందని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలన అంటేనే అవినీతి, అణచివేత విమర్శించారు. ఇప్పుడు ఆ పార్టీకి శాశ్వతంగా ముగింపు పలకాల్సిన సమయం వచ్చిందని చెప్పారు. ఈ ఉపఎన్నికలో బీఆర్ఎస్‌ను పూర్తిగా తిప్పికొట్టాలని కార్యకర్తలకు, ప్రజలకు సూచించారు.

## మొంథా తుపాన్ అధికార
# యంత్రాంగం అప్రమత్తం




**అమరావతి, అక్టోబర్ 26:** మొంథా తుపాన్ ప్రభావం ఆంధ్రప్రదేశ్ పై ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలతోపాటు ఉన్నతాధికారులందరూ అన్ని శాఖల సమన్వయంతో పనిచేసేలా సన్నద్ధం చేశామని చెప్పారు. జిల్లాలకు అవసరమైన నిధులు అందుబాటులో ఉంచి. ప్రత్యేక అధికారులను నియమించామని వివరించారు.సంబంధించిన సమాచారాన్ని నేరుగా ప్రజలకు పంపడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. అధికార యంత్రాంగానికి, ప్రభుత్వానికి సహక రించాలని ఈ సందర్భంగా ప్రజలకు సీఎం చంద్రబాబు సూచించారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి. అక్కడ అవసరమైన అన్ని సౌకర్యాలు అధికారులను ఆదేశించామన్నారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా సీఎం చంద్రబాబు మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు.బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం మరింత బలపడి మొంథా అమరావతిలోని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ తుఫాన్ కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఈ తుఫాన్ ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని.. అలాగే బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది.

## గోవులను మతంతో
# ముడిపెట్టడం సరికాదు



**హైదరాబాద్, అక్టోబరు26:** గోపరిరక్షణను చాలా రాష్ట్రాలు ప్రోత్సహిస్తున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పలు రాష్ట్రాలు సబ్సిడీలు అందిస్తున్నాయని ఉద్ఘాటించారు. గోమాతను కొంతమంది ద్వేషిస్తారని.. ఇది ఏమాత్రం మంచిది కాదని చెప్పుకొచ్చారు. ఓ మతానికి ముడిపెట్టి గోమాతను అవమానించడం సరికాదని తెలిపారు కిషన్‌రెడ్డి. పట్టణ వీధుల్లో గోవులు ప్లాస్టిక్ వ్యర్థాలను తింటున్నాయని.. వీటిని నివారించాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. గోవుల సంఖ్య పెరుగుతోందని.. మనం వాటిని పరిరక్షించుకోవాలని కిషన్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్‌లోని లో గోసేవ తెలంగాణ విభాగం ఆధ్వర్యంలో గో విజ్ఞాన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు.గోవులతో సమాజానికి లాభాలు'ఈ కార్య క్రమంలో పాల్గొన్న వారందరికీ నా హృదయపూర్వక అభినందనలు. గ్రామీణ వాతావరణంలో పెరిగిన నాకు గోమాతపై ప్రత్యేకమైన గౌరవం, వాటి రక్షణపై అవగాహన ఉంది. అలాగే, గోవులతో సమాజానికి చేకూరే అపారమైన లాభాలు నాకు పూర్తిగా తెలుసు. పచ్చిక బయళ్లలో గోవులు స్వేచ్ఛగా తిరుగుతుంటే కలిగే ఆనందమే వేరు. ఆ దృశ్యం చూసి తరించిన వారికే ఆ అనుభూతి తెలుస్తోంది. గోవుల గొప్పతనం గురించి మన వేదాలు చెబుతూనే ఉన్నాయి. 'గావో విశ్వస్య మాతర:' అంటే 'ఆవులు విశ్వానికే తల్లి' అని అర్థం. ఈ సూక్తిని మనం నిజం చేసుకోవాల్సిన అవసరం ఉంది. గోవులు కేవలం పాలను మాత్రమే కాకుండా, వాటి శ్వాస, ఉచ్ఛ్వాసల మధ్య గడిపే సమయం మనిషిలోని సగం ఆరోగ్య సమస్యలను పరిష్కరిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు' అని కిషన్‌రెడ్డి వెల్లడించారు.

## రాష్టంలో దండుపాళ్యం ముఠా
# పాలన నడుస్తోంది



**హైదరాబాద్ అక్టోబర్ 26:** రాష్ట్రంలో దండుపా ళ్యం ముఠా పాలన నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో తెలంగాణ హో టల్స్ కార్మిక యూనియన్ నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. పలువురు హోటళ్ల కార్మిక నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. హోటల్‌లో పనిచేసే కార్మికులు బ్రతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వచ్చారని. బీఆర్ఎస్ హయాంలో వీరికి ఎలాంటి ఇబ్బంది కలిగించలేదని గుర్తుచేశారు. మం త్రి ఓఎస్డీ తుపాకీతో బెదిరించారని మంత్రి ఇంటికి పోలీసులు వెళ్లారని.. ఆ సమయంలో మంత్రి బిడ్డ బయటకు వచ్చి తుపాకీ ఇచ్చింది రేవంత్ రెడ్డి, రోహిన్ రెడ్డి అని చెప్పారని అన్నారు. మంత్రి భర్త తుపాకీ ఇచ్చారని పోలీసులే అంటున్నారని చెప్పారు. రాష్ట్రంలో పరిపాలన రౌడీ షీటర్ల పాలన అయిందన్నారు. తుపాకీ రోహిన్ రెడ్డి పెట్టారా? సుమంత్ పెట్టారా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అలీబాబా దొంగల ముఠాల పాలన తయారైందని దుయ్యబట్టారు. లిక్కర్ బాటిల్స్ స్టిక్కర్ కాంట్రాక్టు కోసం సీఎం అల్లుడు, మంత్రి కొడుకు పోటీపడ్డారని ఆరోపించారు. ఎవరికి చెప్పలేక మంచి ఐఏఎస్ రాజీనామా చేశారని తెలిపారు.

## బీఆర్ఎస్ ఏకపక్షంగా నన్ను
# బయటకు పంపింది



**నిజామాబాద్, అక్టోబరు26:** బీఆర్ఎస్ ఏకపక్షంగా తనను బయటకు పంపిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌లో అన్ని బాధ్యతలకు తాను రాజీనామా చేసి. మళ్లీ జనం ముందుకు వచ్చా నని చెప్పుకొచ్చారు. ఎవరి పనితీరు ఏమిటో రివ్యూ చేసుకుని ఉంటే మొన్నటి ఎన్నికల్లో బీఆ ర్ఎస్ ఓడిపోయేది కాదని తెలిపారు. జనం బాటకు చాలామంది అండగా నిలుస్తున్నారని వ్యాఖ్యానించారు. జనంబాట చేపట్టిన తనపై ఓ ఎంపీ లేనిపోని ఆరోపణలు చేశారని ధ్వజమె త్తారు కవిత. (ఆదివారం) నిజామాబాద్ జిల్లా లో రెండో రోజు కవిత జనంబాట కొనసా గుతోంది. మోపాల్ మండలం బైరాపూర్ గ్రామ ంలో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు.ఆ ఎంపీ చిట్టా బయట పెడతా.ఎంపీ అర్వింద్ రాజీనామా చేస్తే బీసీ బిల్లు అదే వస్తుందని చెప్పుకొచ్చారు. అతని చిట్టా త్వరలోనే బయట పెడతానని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యను అణచి వేస్తోందని ఫైర్ అయ్యారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సామాజిక తెలంగాణ కోసం జనంబాట పట్టానని ఉద్ఘాటించారు. ప్రతీ జిల్లాలో చాలా కార్యక్రమాలు చేపడతానని వివరించారు. మునిగిపోయే పడవ కాంగ్రెస్‌తో తనకేం ఏం సంబంధమని కవిత ప్రశ్నించారు. నిజామాబాద్ జిల్లాలోని యంచ గ్రామంలో ముంపు ప్రాంతాలను చూశామని చెప్పుకొచ్చారు కవిత.అన్నదాతలకి ఎకరానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూ. 50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 70 వేల ఎకరాల్లో మొక్కజొన్న రైతులు దగా పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. 80 శాతం మంది రైతులు ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకున్నాక కొనుగోలు కేంద్రాలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

**సీఎం ఇంటి ముట్టడికి సిద్ధం**
**స్టూడెంట్ యూనియన్ నాయకులు పంజాల రేవంత్**



**కరీంనగర్, అక్టోబర్ 26** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోందని బీసీ అజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంజాల రేవంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాశాఖ సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి వద్ద ఉన్నా, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల కాకపోవడం విద్యార్థులపై అన్యాయం అని విమర్శించారు.ప్రజా పాలనలో పేద విద్యార్థుల చదువులకు నిధులు లేవా? అందాల పోటీలకు నిధులు వస్తున్నాయి కానీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్‌కు రావట్లేదా? అని రేవంత్ మండిపడ్డారు.మూడు సంవత్సరా లుగా సుమారు ఎనిమిది వేల కోట్ల రూపాయల ఫీజు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులు విడుదల చేయకపోవడంతో కళాశాలలు మూతపడే స్థితికి వచ్చాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కళాశాల యాజమాన్యాలు సిబ్బందికి జీతాలు ఇవ్వలేక సతమతమవుతున్నాయని, విద్యార్థులు క్రమంగా చదువులకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని రేవంత్ అన్నారు .నవంబర్ 1లోపు బకాయిలు విడుదల చేయకపోతే సీఎం ఇంటిని ముట్టడిస్తాం.రాష్ట్రవ్యాప్తంగా మంత్రులను తిరగనివ్వమని ఎక్కడికక్కడ విద్యార్థులతో ఆందోళనలు చేస్తాం అని హెచ్చరించారు.ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కుదించే ప్రయత్నం చేస్తోంది. కమిషన్లు ఇస్తేనే విడుదల చేస్తామన్న మాటలు వస్తున్నాయి. ఇది విద్యార్థుల భవిష్యత్తును తాకట్టు పెట్టినట్టే అని రేవంత్ తీవ్రస్థాయిలో విమర్శించారు.

# మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం

**బీసీ ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్.**
**ఫెడరేషన్ నాయకులు, రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ.**



**హుజురాబాద్, అక్టోబర్ 26** హుజురాబాద్ కెసి క్యాంపులో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి బీసీ నాయకులు మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచించి న్యాయస్థానంలో బీసీలకు అనుకూలమైన తీర్పువచ్చేలా ప్రయత్నం చేయాలని ప్రభుత్వంతో పాటు విపక్షాలు కూడా బీసీల పట్ల నిజమైన మద్దతూ తెలియ జేయాలని న్యాయస్థానంలో చట్టబద్ధమైన తీర్పురావాలని కోరుకుంటూ, మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం రావాలని బీసీలకు రాజ్యాధికారంలో మేమెంతో మాకంత అనే నిష్పత్తి ప్రకారం రాజ్యాంగ సవరణ చేయాలని 9వ షెడ్యూల్ లో చేర్చి కేబినెట్ లో బిల్లు పెట్టాలని అన్ని రాజకీయ పార్టీలు ఆ బిల్లుకు మద్దతూ ఇవ్వాలని కోరుకుంటూ మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తూ వినూత్నమైన కార్యక్రమం ద్వారా అన్ని వర్గాల మద్దతు కోరుతున్న బీసీ ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్, రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ , బీసీ ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, బీసీ ఆజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యాసబట్టు మధుసూదన్ రాజు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ జినుకల లక్ష్మణ్ రావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు గజవెల్లి మనోహర్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్, జూపాక శివమణి, అఖిల్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్ నగర అభివృద్ధికి రూ.50 కోట్లు మంజూరు

**ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన నగర మేయర్ గుండు సుధారాణి**



**వరంగల్,అక్టోబర్ 26 :** నగర అభివృద్ధికి ప్రత్యేకంగా రూ.50 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి నేడోక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరంగల్ మహా నగరాభివృద్ధికి నిధులు రావడానికి ప్రత్యేక చొరవ చూపి సహకరించిన జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లాకు చెందిన రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ( సీతక్క)తో పాటు జిల్లాకు చెందిన శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కే ఆర్ నాగరాజు ,రేవూరి ప్రకాష్ రెడ్డి ,కడియం శ్రీహరి తదితర ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మేయర్ తెలిపారు.

# ఇంద్ర పార్క్ వద్ద విద్యార్థుల మహా ధర్నా

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య**





**హైదరాబాద్, అక్టోబర్ 26 :** సంక్షేమ హాస్టల్లో మెస్ చార్జీలు విడుదల చేయాలని, సొంత భవనాలు నిర్మించాలని, సంక్షేమ హాస్టల్ల అద్దె భవనాల రెంటు ఇవ్వాలని విద్యార్థులకు పాకెట్ మన కింద నెలకు 1000 రూపాయలు ఇవ్వాలని ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్ విడుదల చేయాలని కోరుతూ ఇందిరా పార్క్ వద్ద బీసీ సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు ప్రభుత్వం దిగి రాకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాల్ని చేబడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కన్వీనర్ కృష్ణ, జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, నీల వెంకటేష్, వేముల రామకృష్ణ, అంజి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక పోరాటానికి నూతన దిశ ఏఐటీయూసీ 4వ మహాసభలు విజయవంతం

**వేములవాడలో ఏఐటీయూసీ కొత్త కార్యవర్గం ఎన్నిక హక్కుల సాధనకు ఐక్య పోరాటం**
**గుమ్మి పుల్లయ్య భవన్లో ఏఐటీయూసీ మహాసభ అజ్జ వేణు అధ్యక్షులుగా ఎన్నిక**
**అన్ని రంగాల కార్మికులను కలుపుకొని పోరాటం ఏఐటీయూసీ మహాసభలో రాష్ట్ర నాయకుల పిలుపు**
**రాజన్న సిరిసిల్ల ఏఐటీయూసీ నూతన సారథ్యం 3 ఏళ్లు కార్మికుల కోసం ఉద్యమం**






**వేములవాడ, అక్టోబర్ 26** వేములవాడలోని గుమ్మి పుల్లయ్య భవన్ లో ఎఐటియు మహాసభలు ఆదివారం రోజు నిర్వహించడం జరిగింది. కార్మిక హక్కుల సాధన దిశగా భవిష్యత్తు పోరాటాలకు సన్నద్ధం కావాలని ఈ మహాసభ పిలుపునిచ్చింది.ఈ సభకు ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎమ్ నర్సింహాన్న సీపీఐ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సుదర్శన్ తెలంగాణా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు, ఏఐటీయూసీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యా రు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31న స్థాపించిన నాటి నుండి నేటి వరకు ఈ జిల్లాలో రాష్ట్ర, కేంద్ర నాయకుల సహకారంతో ఎన్నో పోరాటాలు చేసి, అనేక విజయాలు, కార్మికులకు సంబంధించిన హామీలను అమలు చేసుకున్నామని తెలిపారు. భవిష్యత్తులో అన్ని రంగాల కార్మిక వర్గాలను కలుపుకొని పోరాటాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. కార్మికుల హక్కులను, సంక్షేమాన్ని సాధించేందుకు ఏఐటీయూసీ నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.నూతన కార్యవర్గం ఎన్నిక భవిష్యత్తు పోరాటాల కోసం ఈ మహాసభలో ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గం రానున్న 3 సంవత్సరాల పాటు జిల్లాలోని అన్ని రంగాల కార్మికుల కోసం, వారి న్యాయమైన హక్కుల కోసం ఉద్యమిస్తుందని తెలిపారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గం వివరాలు: అధ్యక్షులు గా అజ్జ వేణు ప్రధాన కార్యదర్శి గా కడారి రాములు కోశాధికారి బచ్చుపల్లి శంకర్, ఉపాధ్యక్షులు గా కె వి అనసూర్య, పందుల మల్లేశం, దుంద్రపెల్లి రవీందర్, వడ్లూరి కేతవ్వ, గాజుల రాధ, సహాయ కార్యదర్శులు మీసం లక్ష్మన్, గాజుల పోశెట్టి, భూంపెల్లి భూంరెడ్డి, అనవేణి భూదన్న, శ్రీరామ్. నర్సయ్య. వీరితో పాటు కౌన్సిల్ సభ్యులుగా పండుగ పోచమల్లు, ఎల్ల దేవరాజు, కట్కూరి రాజేశ్వరి, ఈసరి. దేవయ్య, తాళ్లపెల్లి రాములు, ఎదురుగట్ల మమత, చొప్పరి అంజలి, ఓరుగంటి శ్యామల, కొండికోప్పుల పద్మ, సుంకణపెల్లి శాంత, సామనపెల్లి జ్యోతి, బీరేటి లక్ష్మి, మల్లమారి సుధారాని, సుంకపాక పుష్ప, మండల లీలావతి, ములుగు పద్మ, కన్నం రజిత, నర్సింగోజీ మారుతి, గాజుల వజ్రవ్వ, కుమ్మరి మంగ, కొత్తపెల్లి రవి, దప్పు స్వామి, బర్ర రాజయ్య, మెతుకు లచ్చయ్య, సురువు మొ%శీ%దయ్య, లింగంపల్లి సుమలత తదితరులను ఎన్నుకోవడం జరిగింది.

# ఉచిత నాచురోపతి - ఆయుర్వేద వైద్య శిబిరం

**ప్రజల ఆరోగ్య రక్షణే మా లక్ష్యం - డా. శరణ్య యాదవ్**






**రామగిరి /పెద్దపల్లి, అక్టోబర్ 26** ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య యాదవ్ ఆధ్వర్యంలో నొప్పి నిర్వహణ నిపుణులు డాక్టర్ శ్రీనివాస్ సారథ్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ సహకారంతో ఉచిత న్యాచురోపతి మరియు ఆయుర్వేద వైద్య శిబిరం సెంటినరీ కాలనీలోని డాక్టర్ శరణ్య ప్రకృతి వైద్యం హెల్త్ కేర్ సెంటర్ వద్ద ఘనంగా నిర్వహించబడింది.ఈ శిబిరంలో తొలిరోజున సుమారు 50 మంది రోగులకు ఉచితంగా వైద్య సలహాలు, చికిత్సలు మరియు ఆయుర్వేద మందులు అందించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. వివిధ రకాల నడుం నొప్పులు, మోకాలి నొప్పులు, మైగ్రేన్, సైనస్, చర్మ వ్యాధులు, డయాబెటిస్, రక్తపోటు వంటి సమస్యలపై ప్రత్యేక న్యాచురోపతి పద్ధతుల్లో చికిత్సలు అందించబడ్డాయి. డాక్టర్ శరణ్య యాదవ్ మాట్లాడుతూ ప్రకృతి వైద్యం అనేది కేవలం చికిత్స పద్ధతి మాత్రమే కాదు, అది ఒక జీవన శైలి మన శరీరంలోని స్వీయ నయం చేసుకునే శక్తిని పెంపొందించడమే న్యాచురోపతి లక్ష్యం.క్రమం తప్పకుండా సహజ ఆహారం, యోగా, ధ్యానం, సూర్యస్నానం వంటి పద్ధతు లను అనుసరించడం ద్వారా అనేక దీర్ఘకాలిక వ్యాధులను నివారించవచ్చు అని వివరించారు. డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో ఎక్కువ మంది మసిల్ పెయిన్, జాయింట్ పెయిన్, స్పైన్ సమస్యలు వంటి బాధలతో బాధపడు తున్నారు. అలాంటి వారికి మందులపై ఆధారపడ కుండా, ప్రకృతి చికిత్స ద్వారా సహజంగా ఉపశమనం కలిగిం చవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ప్రతినిధులు మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా ఇలాంటి ఆరోగ్య శిబిరాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయి. ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తాం అని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తున్న వీరిని ప్రజలు అభినందించారు. రేపు కూడా మరో 50 మంది రోగులకు ఉచిత చికిత్స మరియు మందులు అందించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని తప్పక వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ డైరెక్టర్ మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, టీవీ సురేష్ బాబు మరియు వైద్య సిబ్బంది చక్రవర్తి,పుదరిరాజు,సారిక,రమ్య,అజయ్‌పాల్గొన్నారు.

# వంట బిల్లులు వెంటనే చెల్లించాలి, మెనూ చార్జీలు పెంచాలి

**ఉపాధ్యాయ, విద్యార్థి, యువజన, మహిళ, ప్రజా సంఘాల నేతలు,**




**వెంకటాపూర్/ ములుగు .అక్టోబర్ 25** మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న వంట కార్మికుల సమస్యల,పరిశీలన కోసం,జంపాల రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ,ఉద్యోగ, విద్యార్థి,మహిళ,ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న నేతలు, ఎస్ టి యు,జిల్లా ప్రధాన కార్యధర్శి, ఏళ్ళ మధుసూదన్, హమీద్, టి టి యు, ఎండి సర్వర్ అహ్మద్, ఎం ఆర్ పి ఎస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాడపాక శ్యామ్,,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యండి అహ్మద్ పాష ,భవణ నిర్మణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యధర్శి కొక్కుల రాజేందర్ మాట్లాడుతూ పాఠశాలలలో గత 24 సంవత్సరాలుగా,వంట కార్మికులుగా పనిచేస్తూ, వారి సొంత డబ్బులతో వంటలు చేస్తూ నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందిస్తున్న వంట కార్మికులకు, వంట బిల్లులు నెలల తరబడి పెండింగ్లో ఉంటే, ఎలా వంటలు చేస్తారు అన్నారు, అలాగే విద్యార్థులకు ప్రభుత్వంఅందిస్తున్న మెనూ చార్జీలు,ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరలకు చాలా వ్యత్యాసం ఉన్నందున,నాణ్యమైన భోజనాలుఅందించలేకపోతున్నారు అన్నారు, అలాగే అతి తక్కువగా వచ్చేతనాలు కేవలం 3000 రూపాయలు, అందులో కేంద్ర ప్రభుత్వం అయితే కేవలం 600 రూపాయలు మాత్రమే చెల్లిస్తూ, ఆ వేతనాలు కూడా నెలలకు నెలలు పెండింగ్లో ఉండడం మూలాన కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు, అదీ కాక, మెనూ చార్జీలు పెంచకుండా ఈ మధ్యలో మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని, ఒకే కర్రీకి డబ్బులు చెల్లిస్తూ, రెండు కర్రీలు వండాలి అని చెప్పడం, కోడిగుడ్డుకు రూపాయలు ఆరు రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తే, మార్కెట్లో రూపాయలు ఏడు నుండి, ఎనిమిది వరకు లభిస్తుంది, మరి ఈ వ్యత్యాసంతో వారానికి మూడు కోడిగుడ్లు ఎలా అందిస్తారు అన్నారు, అది కాక పాఠశాలలో డ్వాక్రా గ్రూపుల పేరుతోని, అలాగే కొందరు ప్రధానోపాధ్యాయులు కూడా వండితే వండండి లేకుంటే వెళ్ళండి అని మానసిక వేదనకు గురి చేయడం చాలా అన్యాయం అని వాపోయారు, కనుక ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం 10,000 చెల్లించాలని,అలాగే వంట సరుకులు పూర్తిగా ప్రభుత్వమే సరఫరా చేయాలి,లేదా ప్రతి విద్యార్థికి మెనూ ఛార్జి రూపాయలు 25లు చెల్లించాలని కోరారు, అలాగే ప్రధానోపాధ్యాయులు, డ్వాక్రా గ్రూప్ సభ్యులు, ఇతరత్రా ప్రజాసంఘాల నాయకులు, వంట కార్మికులకు మీద ఒత్తిడి చేయకుండా, వారికి సహకరించాలని పిలుపునిచ్చారు, వంట కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు మేమంతా మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యధర్శి గున్నాల రాజకుమారి, పోరెడ్డి ప్రమీల, కమలక్క, రాధక్క, గడ్డం భారతి, కుదుముల సమ్మక్క,రాధిక,, తొమ్మిది మండలాల కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# బాలనగర్ లో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మార్కెట్ కమిటీ చైర్మెన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్**



**వేములవాడ, అక్టోబర్26** రాజేంద్ర సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం బాలనగర్ లో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం రోజు మార్కెట్ కమిటీ చైర్మెన్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు..ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరగాలి.రైతులను ఎవరైనా ఇబ్బంది పడితే వెంటనే సమాచారం ఇవ్వాలి. ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదని కఠిన హెచ్చరిక జారీ చేశారు.రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో ప్రతి రైతు కష్టం ఫలించేలా చర్యలు కొనసాగుతున్నాయి.రైతు సంతోషంగా ఉండడమే తెలంగాణ అభివృద్ధికి మూలం అని పేర్కొన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని వారన్నారు.. 53 అందించి రైతులు అన్ని విధాలుగా ఆదుకోవడం జరుగుతుందని వారు అన్నారు కాంగ్రెస్ పార్టీకి రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరు అండగా ఉండి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఈ ప్రభుత్వం తడిచిన వరి ధాన్యం ప్రత్యామ్నాన్ని ఆరబెట్టి పరికరాన్ని అందించడం జరిగిందని ఎవరికైనా కావాలంటే ఆ పరికరాన్ని ఉపయోగించుకో వాల్సిందిగా ప్రతి రైతుకు విజ్ఞప్తి చేస్తున్నామని తెలియజేశారు..ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగర%శీ% వెంకటస్వామి, డైరెక్టర్లు ఖమ్మం గణేష్, కత్తి కనకయ్య, విద్యాసాగర్ ,పరశు రాం నాయకులు కూరగాయల కొమరయ్య, సంఘ స్వామి యాదవ్, తోట రాజు, పులి రాంబాబు, అన్నారం శ్రీనివాస్, పుల్కం రాజు, పీర్ మహమ్మద్, దాడి మల్లేశం, అంబాటి చందు, సాయిని అంజయ్య, కుతాడి రాజేశం, కొక్కుల బాలు, కొండ శేఖర్, నాగుల విష్ణు, రమేష్, గంటల ప్రకాష్, బాబున్, మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS


సోమవారం, అక్టోబర్ 27 2025

3

www.prajaveekshanam.in

# ప్రజాస్వామ్య ప్రభుత్వంలో అధికారుల, పాలకుల అధికార దుర్వినియోగం ఇంకెన్నాళ్లు?

**పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత, ఉంద్యాల సదానంద రెడ్డి**






**హైదరాబాద్, అక్టోబర్ 26 :** ప్రజలను పాలకు లు, అధికారులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగనివ్వడం లేదని పీపుల్స్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత వి సదానంద రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంగ్లాండ్ పాలకుల నుంచి నేటి పాలకుల వరకు అధికార బదిలీ మాత్రమే జరిగిందని ఆయన అన్నారు. వారు చేసిన అరాచకాలు, స్కాములు, కబ్జాలు, దోపిడీలు, అధికార దుర్వినియోగం, మోసాలు, కపటం, కుట్రలు, కుతంత్రాలు, అబద్ధాలు లాంటివి, మనకు స్వాతంత్రం వచ్చినా, ఇంకా మన దేశంలో కొనసాగటం సిగ్గుచేటని అన్నారు. అలాంటి వాటిని నియంత్రించటం ప్రస్తుత పాలకుల, అధికారుల బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.మనకు స్వేచ్ఛ, స్వతంత్రాలు, హక్కులు, బాధ్యతలు, అర్హతలు లాంటివి ఇంకా రాలేదా అని ఆయన ప్రశ్నించారు. ఒకవేళ మనకు స్వాతంత్రమే వస్తే విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు లాంటివి మనకెందుకు దూరమయ్యాయని
ప్రజలకోసం సమన్వయంతో, జవాబుదారీతనంతో నడుచుకోవడ మనేది ఎందుకు లేదని ఇది ఎప్పటికీ సాధ్యపడుతుందని ఆయన ప్రశ్నించారు. స్వేచ్ఛ, స్వతంత్రాలు, హక్కులు, బాధ్యతలు, అర్హతలు ప్రజలకు ఇంకా అందరి ద్రాక్ష లాగానే ఉన్నాయి అని ఆయన స్పష్టం చేశారు. గత మూడు వేల సంవత్సరాల నుంచి, మన దేశంపై ఇతర దేశాల రాజకీయ, ఆర్థిక, సామాజిక దోపిడి ఎలా ఉన్నా ఇంగ్లాండ్ ప్రభుత్వ ఆధీనంలోని ఈస్ట్ ఇండియా కంపెనీ, మన దేశంలోకి రావటంతో మన దేశ రాజకీయ, ఆర్థిక, సామాజిక సంపదలన్నీ ఆవిరైపోయాయి. అంతగా ఇంగ్లాండ్ రాజకీయం, మనలను సర్వనాశనం చేయటమేకాక, అబద్ధాన్ని కూడా నిజమని నమ్మేంతగా, మనలను ప్రభావితం చేయగలిగిందని సదానంద రెడ్డి తెలిపారు. ఈస్ట్ ఇండియా కంపెనీ వ్యాపార నిమిత్తం, మన దేశంలోకి వచ్చిన 17వ శతాబ్దంలో, మన దేశ జిడిపి ప్రపంచ జిడిపిలో, పావు శాతం అంటే 25% ఉండేది. కానీ ప్రస్తుతం మనది దయనీయ దుస్థితి. మనకు స్వాతంత్రం 1947వ సంవత్సరంలో వచ్చినప్పుడు మన (?) రూపాయి విలువ, డాలర్ విలువ దాదాపుగా సమానంగా ఉండేది. ప్రస్తుతము మనము ఒక్క డాలర్ కు 87 రూపాయలు ఇచ్చుకునే నాసిరకజీవితంలోకి నెట్టివేయబడ్డామని అన్నారు. మనకు రాజ్యాంగం వచ్చి 75 సంవత్సరాలు అయిపోయింది. ఈ75 సంవత్సరాలలో 130 సార్లు, రాజ్యాంగ సవరణలు జరిగాయని అంటే మన రాజ్యాంగం, అసంపూర్ణము మరియు లోపభూయిష్టమేనా అనే అనుమానం కలుగుతున్నదని అను మానం వ్యక్తం చేశారు. ప్రజల క్షేమం, సంక్షేమం, శ్రేయస్సు వీరికి అవసరం లేదని ఈ అధికారులు, పాలకులు మనకు కీడు చేస్తున్నట్లుగాను, ఇతర దేశాలకు మేలు చేస్తున్నట్లుగానే భావించాలని ఆయన అన్నారు.ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, మన దేశ భవిష్యత్తే కాక, మన భావితరాల భవిష్యత్తు కూడా అంధకారమేనని, పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత ఉంద్యాల సదానంద రెడ్డి హెచ్చరించారు. విద్య, వైద్యాలను ప్రజల సంపదగా ప్రకటిస్తూ, ప్రజల నైపుణ్యాన్ని వెలికి తీసే విధంగా విధి, విధానాలను రూపొందించి, అమలు చేస్తూ, ఉపాధి అవకాశాలు మరియు వనరులను ప్రజలకు అందుబాటులో ఉంచినప్పుడే, అది ప్రజాస్వామ్యమని అనిపించుకొనునని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ హెచ్చరించింది.

# కురుమలు ఐకమత్యంగా ఉండాలి

**కురుమ మేధావుల సంఘం రాష్ట్ర నాయకులు కంచు ప్రభాకర్**



**భూపాలపల్లి,అక్టోబర్ 26 :** జిల్లా కేంద్రంలో కురుమ సంఘం జిల్లా కన్వీనర్ కోరే సుధాకర్ ఆధ్వర్యంలో కురుమ సంఘం జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా వచ్చేనెల 16న జిల్లా కురుమ సంఘం నూతన కమిటి ఎన్నిక జరుపాలని తీర్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన కురుమ మేధావుల సంఘం రాష్ట్ర నాయకులు కంచు ప్రభాకర్ మాట్లాడుతూ కురుమలు వారి పిల్లలను విద్యావంతులుగా చేయాలని పిలుపునిచ్చారు. కులం ఐకమత్యం ఉంటే రాజకీయ పార్టీ లు పిలిచి మరి స్థానికసంస్థ ఎన్నికల్లో టికెట్స్ ఇస్తారని, ఉమ్మడి వరంగల్ జిల్లా కురుమలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చీర అశోక్, కురుమ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు కోరే రాజ్ కుమార్, దూడల మల్లన్న దేవాలయం మాజీ చేర్మన్ బెల్లం బాలరాజ్, రేషన్ షాప్ డీలర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతారాజు రమేష్, కురుమ నర్సంపేట డివిజన్ కురుమ సంఘం కోశాధికారి అల్లి రవి, బీసీ జేఏసీ భూపాలపల్లి జిల్లా చేర్మెన్ పైడిపెల్లి రమేష్ , ఓగ్గు బిర్ల కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కంబాల రాజయ్య, బీసీ జేఏసీ భూపాలపల్లి జిల్లా కో కన్వీనర్ అమృత అశోక్, కె.వై.సి.యస్ భూపాలపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు నీల రమేష్, కురుమ సంఘం భూపాలపల్లి జిల్లా కన్వీనర్ దయ్యల కిరణ్, జిల్లా నాయకులు ఇండ్ల రవి, కోరే రాజబాబు, రేగొండ మండల అధ్యక్షులు కోరే రాజ్ కుమార్, భూపాలపల్లి పట్టణ అధ్యక్షులు కోరే కుమారస్వామి,పట్టణ ఉపాధ్యక్షులు కోరే రాంబాబు, మధిర కొమురయ్య, కంకల మధు, భూపాలపల్లి పట్టణ కోశాధికారి కంచు రాజేందర్, రేగొండ మండల కోశాధికారి రాస ప్రశాంత్, పట్టణ కమిటి సభ్యులు దొడ్డి వెంకటేశ్వర్లు, యూత్ నాయకులు సాయిల్ల అశోక్, ముదిగిరి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# చుక్కలు చూస్తున్న వరంగల్- ములుగు జాతీయ ప్రధాన రహదారి ప్రయాణికులు

**కటాక్షపురం చెరువు వద్ద రోడ్డు మార్గం ఎప్పుడు పూర్తవునో?**
**ఆదివారం సాయంత్రం భారీ వాహన డ్రైవర్ కు పోలీసులకు తీవ్ర వాగ్వాదం?**
**ఒక దశలో పోలీసులపై దాడికి ప్రయత్నించిన లారీ డ్రైవర్?**
**పారిపోతున్న డ్రైవర్ ని పట్టుకున్న పోలీసులు**
**ఇప్పటికైనా రోడ్డు నిర్మాణం పనులను వేగవంతం చేయండి**
**జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య**

**హనుమకొండ :** హైదరాబాద్- భూపాలపట్నం జాతీయ ప్రధాన రహదారి హనుమకొండ- ములుగు రోడ్డు మార్గంలో కటాక్షపురం చెరువు వద్ద రోడ్డు మార్గం పూర్తి కానందున వాహనదారులు, ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పాలకులు, అధికారులు ఈ మార్గంలోనే ప్రయాణించినప్పటికీ వారికి ఈ బాధలు ఎందుకు అర్థం కావడం లేదో అని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణ పనులలో జాప్యం జరుగుతుందని, పనులను వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు. కటాక్షపురం చెరువు మత్తడి పడితే ఆ రహదారి ఇక గోదారేనని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. జిల్లాల కలెక్టర్లు సైతం ఈ మార్గంలోనే ప్రయాణిస్తున్నప్పటికీ వారి సర్వాధికారాలను ఉపయోగించి రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలనే ఆదేశాలు ఇవ్వన్నట్లు అనిపిస్తుందని ప్రజలు గుసగుసలాడుతున్నారు. కిలోమీటర్ల మేర వాహనాలు ట్రాఫిక్ జామై పోలీసులు సైతం ఇబ్బంది పడే పరిస్థితి నెలకొన్నది. ఆదివారం సాయంత్రం ఓ భారీ వాహనం క్రమం తప్పిపోతున్న క్రమంలో పోలీసులు అడ్డగించగా ఆ లారీ డ్రైవర్ వారిపైనే దాడికి ప్రయత్నించాడు. పోలీసులు, అక్కడున్న యువకులు అతనిని పట్టుకున్నారు.
ఏది ఏమైనా ఈ ప్రదేశంలో డ్రైవర్లు ప్రయాణికులు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే విషయం వాస్తవం. ఆ డ్రైవరు సహనం కోల్పోయాడా లేదా తాగి ఉన్నాడా అనేది తెలియరాలేదు. పోలీసులపై దాడికి దిగడం పట్ల అక్కడ ఉన్నవారు బాధపడ్డారు. ఈ ప్రదేశంలో ఎన్నో ఏళ్ల నుండి ఇబ్బంది పడుతున్న సందర్భంలో మరి ఇలాంటి పరిస్థితులకు పాలకులు, అధికారులే కారణమని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా రోడ్డు మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వానికి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నిరుపేద కళ్ళల్లో వెలుగు నింపిన చెన్నూర్ లయన్స్ క్లబ్

**- చెన్నూరు లయన్స్ క్లబ్ సేవలు అమోఘం ముఖ్య అతిథి పట్టణ సిఐ పోలినేను దేవేందర్ రావు**

**చెన్నూర్, అక్టోబర్ 26. (ప్రజా వీక్షణం ) :**
డాక్టర్ భాస్కర్ మాదేకర్ ఉదార నేత్ర వైద్యశాల రేకుర్తి కరీంనగర్ వారి సౌజన్యంతో, వైస్ చైర్మన్ చిదుర సురేష్ సహకారంతో చెన్నూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం 24 అక్టోబర్ 2025 శుక్రవారం రోజున, పడమటింటి కృష్ణమూర్తి కాంప్లెక్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చెన్నూరు పట్టణ సిఐ పోలనేని దేవేందర్ రావు మాట్లాడుతూ... చెన్నూర్ లయన్స్ క్లబ్ నిరుపేదలకు అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు. ఈ శిబిరానికి 102 మంది హాజరు కాగా తమ పేరు నమోదు నమోదు చేసి బీపీ షుగర్ కంటి పరీక్షల అనంతరం 85 మంది అర్హత సాధించినట్లుగా రేకుర్తి ప్రతినిధి ప్రభాకర్ చెన్నూరు లైన్స్ క్లబ్ అధ్యక్షులు జాడి తిరుపతి తెలిపారు. మొదటి విడతగా 42 మందిని శుక్రవారం రోజున రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించడం జరిగింది. అని అందులో 37 మందికి విజయవంతంగా కంటి ఆపరేషన్ చేసుకొని ఈరోజు తిరిగి చెన్నూర్ కి రావడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చెన్నూర్ లయన్స్ అధ్యక్షులు జాడి తిరుపతి



పేషెంట్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. వారి క్షేమ సమాచారం తెలుసుకొని డాక్టర్ల సూచన మేరకు మందులు వాడుతూ కంటినీ జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు. నవంబర్ ఒకటో తారీఖు రోజు తప్పకుండా రేకుర్తికి వెళ్లి డాక్టర్ సూచన మేరకు నడుచుకోమని పేషెంట్స్ కి తగ్గ జాగ్రత్తలు చెప్పారు. రెండవ విడతలో మరో 40 మందికి పైగా కంటి ఆపరేషన్ల కోసం సోమవారం రోజున ఉదయం 10 గంటలకు రేకుర్తి కంటి దవఖానకు పంపించడం జరుగుతుంది. అని తెలియజేశారు. రిసీవింగ్ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా పండ్ల పంపిణీకి సహకరించిన లయన్ బుద్ధారపు ప్రకాష్ బాబుకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ లయన్ మోదుంపురం వెంకటేశ్వర్, కార్యదర్శి లయన్ సౌడం శ్రీనివాస్, కోశాధికారి లయన్ నిమ్మల సాగర్, లయన్ బెల్లంపల్లి నాగరాజాగౌడ్, లయన్ కట్ట సదానందం, సౌడం కిరణ్, వారి వెంట వెళ్లి వచ్చిన వాలంటీర్లు తదితరులు పాలుగోన్నారు.

# వివాహానికి హాజరై వధూవరులను దీవించిన ముంజాల బిక్షపతి

**హాజరైన మాజీ కమ్యూనిస్టు నేత పావురాల బిక్షపతి**





**కోడవటంచ/రేగొండ, అక్టోబర్ 26**
ములుగు జిల్లా బండారుపల్లి గ్రామానికి చెందిన పూర్వ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) నాయకులు కీర్తిశేషులు కామ్రేడ్ వైనాల రవి కూతురు శిరీష వివాహం కోటంచ దేవాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పూర్వ పి డి ఎస్ యు ములుగు జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించిన కామ్రేడ్ వైనాల రవి మన మధ్య లేకపోయినా వారి కుటుంబానికి మేము అండగా ఉంటామని ముంజల బిక్షపతి గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ పి వై ఎల్ రాష్ట్ర నాయకులు పావురాల బిక్షపతి, రజక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు నివాసుల ఆత్మీయ సమ్మేళనం

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి**
**గద్వాల మాజీ జడ్పీ చైర్మన్ సరితమ్మ**



**హైదరాబాద్/గద్వాల, అక్టోబర్ 26**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భాగంగా జూబ్లీహిల్స్ బోరబండ డివిజన్ లో పాలమూరు నివాసుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని జోగులాంబ గద్వాల జెడ్పి మాజీ చైర్ పర్సన్, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు ఫ్రీ బస్సు, ఉచితంగా సన్న బియ్యం,200 యూనిట్ల ఫ్రీ కరెంట్, 5లక్షలతో ఇందిరమ్మ ఇల్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీకీ ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# పెద్దపల్లి జిల్లా సేంద్రియ వ్యవసాయ రైతుకి అరుదైన గౌరవం

**ఉత్తమ రైతుగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య చేతుల మీదుగా అందుకున్న ప్రశంసా పత్రం**





**పెద్దపల్లి, అక్టోబర్ 26** సుల్తానాబాద్ మండలం మియాపూర్ గ్రామానికి చెందిన నలువల సుధాకర్ గత 20 సం. గా సేంద్రియ వ్యవసాయం ద్వారా వరి, కూరగాయలు, పప్పు దినుసులు, ఎద్దు గానుగ నూనె, మిరప, పసుపు, వంటి పంటలు పండిస్తూ, గ్రామ రైతులలో పెద్దపల్లి రైతు ఉత్పత్తి సంస్థ ఏర్పాటు చేసి రైతులకు వివిధ రకాల సేవలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. వారి సేవలను గుర్తించి రైతు నేస్తం - స్వర్ణ భారత్ స్వచంద సంస్థ ద్వారా ఉత్తమ రైతుగా గుర్తించి ప్రశంసాపత్రాన్ని ఆదివారం హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా స్వీకరించారు.

# మన శరీరంలో జింక్ లోపిస్తే కనిపిస్తే లక్షణాలు ఇవే.. ఈ ఆహారాలను తీసుకుంటే మేలు జరుగుతుంది..!

మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే అవసరం అయ్యే అనేక పోషకాల్లో జింక్ కూడా ఒకటి అనే విషయం అందరికీ తెలిసిందే. జింక్ మినరల్స్ జాబితాకు చెందుతుంది. ఇది మన శరీరంలో అనేక జీవక్రియలు సరిగ్గా నిర్వహించేందుకు సహాయం చేస్తుంది. జింక్ మనకు అనేక రకాల ఆహారాల ద్వారా లభిస్తుంది. వృక్ష సంబంధ లేదా జంతు సంబంధ ఆహారాలు వేటిని తీసుకున్నా సరే జింక్ను పొందవచ్చు. జింక్ వల్ల మన శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అలాగే జింక్ వల్ల చర్మం సురక్షితంగా మారి ఆరోగ్యంగా ఉంటుంది. గాయాలు, పుండ్లు త్వరగా మానాలంటే కూడా జింక్ అవసరం అవుతుంది. జింక్ ఉన్న ఆహారాలను తీసుకుంటే వాపులు సైతం తగ్గిపోతాయి. ఇలా జింక్ మనకు అనేక రకాలుగా ఉపయోగపడుతుంది. వీటిని తీసుకోవాలి..
తృణ ధాన్యాలను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే ఫైబర్ అధికంగా లభిస్తుంది. అలాగే జింక్ ను కూడా వీటి ద్వారా పొందవచ్చు. గోధుమలు, బ్రౌన్ రైస్, కినోవా, ఓట్స్ వంటి ఆహారాలను రోజూ తింటుంటే జింక్ సులభంగా లభిస్తుంది. అలాగే పాలు లేదా పాల ఉత్పత్తులను తీసుకోవడం వల్ల కూడా దీన్ని పొందవచ్చు. పాలు, చీజ్, పెరుగు, నెయ్యి తీసుకుంటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. వీటి ద్వారా కేవలం జింక్ మాత్రమే కాకుండా క్యాల్షియంను కూడా పొందవచ్చు. ఇది ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. అలాగే బాదంపప్పు, జీడిపప్పు, వాల్ నట్స్, పిస్తా, పల్లీలు, అవిసె గింజలు, గుమ్మడి విత్తనాలు, నువ్వులు, చియా సీడ్స్, పొద్దు తిరుగుడు విత్తనాలను తినడం వల్ల కూడా జింక్ సమృద్ధిగా లభిస్తుంది. ఈ గింజలు లేదా విత్తనాలను రోజూ గుప్పెడు మోతాదులో తీసుకుని నీటిలో నానబెట్టి తింటుంటే ఉపయోగం ఉంటుంది. అదేవిధంగా ఆలుగడ్డలు, బీన్స్, బ్రోకలీ, పుట్ట గొడుగులు, వెల్లుల్లి, ఉల్లిపాయలను రోజూ తింటున్నా కూడా జింక్ను పొందవచ్చు.జింక్ లోపిస్తే కనిపించే లక్షణాలు..ఇక మన శరీరంలో జింక్ లోపం ఉంటే పలు లక్షణాలు కనిపిస్తాయి. ఉన్నట్లుండి సడెన్గా బరువు తగ్గుతారు. గాయాలు, పుండ్లు మానడం ఆలస్యం అవుతుంది. అప్రమత్తంగా ఉండలేకపోతుంటారు. బద్దకంగా అనిపిస్తుంది. రుచి, వాసన చూసే శక్తిని కోల్పోతారు. విరేచనాలు అవుతుంటాయి. ఆకలిగా ఉండు. ఆహారం తినాలనిపించదు. చర్మంపై ఉండే రంధ్రాలు తెరుచుకుని చర్మం అంద విహీనంగా కనిపిస్తుంది. ఇలా జింక్ లోపం ఉంటే మన శరీరం మనకు ఆయా లక్షణాలను, సంకేతాలను తెలియజేస్తుంది. జింక్ లోపం ఉన్నవారు సాధారణంగా ఆయా ఆహారాలను తీసుకుంటే ఈ లోపం నుంచి సులభంగా బయట పడవచ్చు. అలాగే వైద్యులు పరీక్షలు చేసి మందులను సైతం ఇస్తారు. వాటిని కూడా క్రమం తప్పకుండా వాడుతున్నా ఉపయోగం ఉంటుంది.ఎవరెవరికి ఎంత జింక్ అవసరం..నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రకారం పురుషులకు రోజుకు 11 మిల్లీగ్రాముల వరకు జింక్ అవసరం అవుతుంది. అదే స్త్రీలకు అయితే రోజుకు 8 మిల్లీగ్రాముల వరకు జింక్ కావల్సి ఉంటుంది. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు రోజుకు 12 మిల్లీగ్రాముల వరకు జింక్ లభించేలా

# తెలంగాణలో అత్యంత భారీ వర్షాలు.. పలు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ



**హైదరాబాద్** :తెలంగాణ ప్రజలకు వాతావరణశాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాగల ఐదురోజుల పాటు రాష్ట్రంలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఆరెంజ్, రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది ఐఎండీ.మంగళశారం జయశంకర్ భూపాలపల్లి, కొత్తగూడెం, ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో అతిభారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. ఉరుములు, మెరుపులు, గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేసింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురుస్తాయంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, నల్గొండ, సూర్యాపేట, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని చెప్పింది.బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని అంచనా వేసింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది.

# చారిత్రక ఓరుగల్లు కోటలో సమస్యల తిష్ట.. అల్లాడిపోతున్న పర్యాటకులు



**వరంగల్, అక్టోబర్ 26:** చారిత్రక వైభవానికి, కాకతీయుల కళా నైపుణ్యానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచే ఓరుగల్లు కోట (వరంగల్ కోట) ఇప్పుడు సమస్యల కోటగా మారింది. కోట అందాలను తిలకించేందుకు దేశం నలుమూలల నుంచి వస్తున్న పర్యాటకులకు కనీస మౌలిక వసతులు కరువై వెనుదిరిగి వెళు_న్నారు. మరోవైపు, కోటలో పంటలు పండించే రైతులు పంట దిగుబడిని మార్కెట్‌కు తరలించడానికి ముళ్ల పొదలు, చెత్తాచెదారంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
పర్యాటకులకు చేదు అనుభవంకోట చుట్టూ నిర్మించిన సీసీ రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ పొదలు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయి. ఈ మొక్కలు ఏకంగా రోడ్డును కమ్మేయడంతో, పర్యాటకుల కార్లలో వెళ్లడం పక్కన పెడితే కనీసం నడుచుకుంటూ వెళ్లి కోట చారిత్రక కట్టడాలను, అందాలను వీక్షించలేని దుస్థితి ఏర్పడింది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులు ఈ దీన స్థితిని చూసి నిరాశతో కోటను పూర్తిగా చూడకుండానే వెనుతిరిగిపోతున్నారు. రోడ్డుకిరువైపులా చెట్లు పెరిగిన విషయం తెలియని పర్యాటకులు తమ విలువైన కార్లతో లోపలికి వస్తున్నారు. దీంతో కారుకు గీతలు పడడంతో పర్యటకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీస సౌకర్యాలు కూడా కల్పించలేని అధికార యంత్రాంగం తీరుపై పర్యాటకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంరైతుల పరిస్థితి మరింత దయనీయంఓరుగల్లు కోటలో, పరిసర ప్రాంతాలలో ఆకుకూరలు, కూరగాయలు పండించే రైతుల కష్టాలు అన్నీ ఇన్నీ కావు. పండించిన పంటను, కూర మూటలను మార్కెట్‌కు తరలించడానికి కోట చుట్టూ ఉన్న రహదారి వెంట పెరిగిన ముళ్ల పొదలు, పిచ్చి చెట్ల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటను మోసుకెళ్లే మార్గం సరిగా లేక, తరలింపు సమస్యగా మారి ఆర్థికంగా నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు.
ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉన్నారా..?అసలు ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉన్నారా? అని స్థానికులు, పర్యాటకులు ప్రశ్నిస్తున్నారు. సమీక్షలు, సమావేశాలకే పరిమితమై, క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి ఎటువంటి కార్యాచరణ లేదని స్థానికులు ఎద్దేవా చేస్తున్నారు. చారిత్రక కోటకు ఈ దుస్థితి పట్టడంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.?కోట చుట్టూ ఉన్న సీసీ రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్తాచెదారం, ముళ్ల పొదలు, పిచ్చి చెట్లను తక్షణమే తొలగించాలని స్థానికులు, రైతులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. పర్యాటకులకు, రైతులకు ఇబ్బంది కలగకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగాన్ని, ప్రజా ప్రతినిధులను వారు కోరుతున్నారు. ?చారిత్రక వారసత్వ సంపదగా ఉన్న ఓరుగల్లు కోట పరిరక్షణ, అభివృద్ధి పట్ల పాలక వర్గాలు తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఆధార్ లింక్ చేయకుంటే వేతనాలు ఆపేస్తం
## అన్నిశాఖల ఉన్నతాధికారులకు ఆర్థికశాఖ ఆదేశాలు



**హైదరాబాద్:** ప్రభుత్వంలో పనిచేసే అన్ని రకాల ఉద్యోగుల ఆధార్, సెల్‌ఫోన్ నంబర్‌తోసహా పూర్తి వివరాలను శనివారం అర్ధరాత్రిలోగా ఐఎఫ్‌ఎంఐఎస్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా శనివారం అన్ని శాఖల ఉన్నతాధికారులకు సర్క్యులర్ పంపించారు. పోర్టల్‌లో వివరాలు పొందపర్చని ఉద్యోగుల అక్టోబర్ నెల వేతనాలను విడుదల చేయబోమని హెచ్చరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో శాశ్వత, తాతాలిక ఉద్యోగులు మొ త్తం 10.14 లక్షల మంది ఉన్నారు. వీరందరి పేర్లు, హెూదా, ఆధార్, ఫోన్ నంబర్లు తదితర వివరాలన్నీ ప్రతి నెలా 10 వరకు ఆర్థికశాఖ నిర్వహణ పోర్టల్ (ఐఎఫ్‌ఎంఐఎస్)లో నమో దు చేయాలని గత నెల సెప్టెంబర్‌లో ఉత్తర్వు లు జారీ అయ్యాయి.ఈ నెల 16 వరకు సగం మంది వివరాలు కూడా పోర్టల్‌లో నమోదు చేయలేదు. 5.21 లక్షల మంది శాశ్వత ఉద్యోగులకుగాను 2.22 లక్షల మంది వివరాలే నమోదయ్యాయి. ఇక తాత్కాలిక ఉద్యోగుల్లో 4.93 లక్షల మందికిగాను 2.74 లక్షల మంది వివరాలే నమోదు చేశారు. ఏ ఒక శాఖ కూడా వందశాతం ప్రక్రియను పూర్తి చేయలేదు. ఈ క్రమంలో ప్రభుత్వ శాఖలు, సంస్థ లు, పీఎస్‌యూలు, యూనివర్సిటీలు, కార్పొరేషన్లు, సొసైటీలు, ఇతర సంస్థల్లో పనిచేసే ప్రభుత్వ, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, ఫుల్‌టైమ్, పార్ట్‌టైమ్, దినసరి వేతనాలకు పనిచేసే వివిధ రకాల ఉద్యోగుల పూర్తి వివరాలను ఐఎఫ్‌ఎంఐఎస్ పోర్టల్‌లో నమోదుచేయాలని మరోసారి ఆదేశించారు. కొన్ని కార్యాలయా ల్లో తాతాలిక ఉద్యోగులు మానేసినా, అనధికారికంగా సుదీర్ఘ సెలవులో వెళ్లినా వారి పేర్ల తో వేతనాలు డ్రా చేస్తున్నారనే విమర్శలు ఉ న్నాయి. ఈ క్రమంలో ఉద్యోగుల వివరాలను నమోదు చేయడం ద్వారా ఎంతమంది పనిచేస్తున్నారనే స్పష్టమైన వివరాలు తెలుస్తాయని భావిస్తున్నారు. పోర్టల్‌లో ఉద్యోగుల వివరాలను నమోదు చేయడం వల్ల వేతనాల చెల్లింపులో పారదర్శకత ఉంటుందని అధికారవర్గాలు చెప్తున్నాయి.చిరుద్యోగులపై కత్తిప్రభుత్వ శాఖల్లో ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు భారీ సంఖ్యలోనే ఉన్నారు. వీరికి ప్రభుత్వం ఇచ్చే ఉత్తర్వులపై అవగాహన ఉం డదు. ఇప్పటికే మూడుసార్లు ఆధార్‌కార్డు అప్‌డేట్ చేయాలన్నారు. ప్రభుత్వం వద్దే ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల సమాచారముంటుంది. ఏజెన్సీల ద్వారా అప్‌డేట్ చేయవచ్చు. లేదా ఆ ఏజెన్సీలను రద్దుచేయవచ్చు. అలా చేయకుం డా ఉద్యోగుల వేతనాలు కట్ చేస్తామనడం అత్యంత దారుణమని ఉద్యోగ సంఘాల నేతలంటున్నారు. చిరుద్యోగుల్లో ఎక్కువగా ము న్సిపాలిటీ, స్థానిక సంస్థల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులే ఉన్నారు. చిరుద్యోగులకు నష్టం జరిగితే ఊరుకోబోమని, వేతనాలు ఆపితే సహిం చే ప్రసక్తే లేదని ఉద్యోగ సంఘాల నేతలంటున్నారు. బోగస్ ఉద్యోగులున్నారని లీకులిస్తున్నారంటే ఇన్నాళ్లు కండ్లుమూసుకున్నారా? అని ప్రశ్నించారు. 20 నెలలుగా వేతనాలెలా ఇచ్చారని నిలదీస్తున్నారు. ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలను ఎందుకు కట్టడిచేయలేకపోతున్నారని అంటున్నారు. ఇప్పటికే కొన్ని శాఖల్లో ఉద్యోగుల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. మైనా ర్టీ పాఠశాలల్లో మూడు-నాలుగు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఎస్సీ, బీసీ, ఎస్టీ సంక్షేమశాఖల్లోనూ ఇదే పరిస్థితి. ఆరోగ్యశాఖలో ఆలస్యంగా వేతనాలందాయి.కార్పొరేషన్ హామీ ఏమైనట్టుఆర్థికశాఖ ద్వారా అందిన సమాచారం ప్రకారం.. రాష్ట్రంలో 4.94లక్షల మంది ఉద్యోగులు ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారు. వీరిలో 81,341 కాంట్రాక్ట్ ఉద్యోగులు కాగా, మరో 53వేల మంది మల్టీపర్పస్ ఉద్యోగులు. 1.27లక్షల మంది ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తుండగా, డెయిలీవేజెస్, ఎన్‌ఎంఆర్, ఎంటీఎస్, సెర్ప్‌లో మరో 13వేల మంది పనిచేస్తున్నారు. గౌరవ భృతి పొందుతున్న వారు 2.18లక్షల మంది ఉన్నారు. తాము అధికారంలోకి వస్తే ఏజెన్సీ వ్యవస్థను రద్దుచేస్తామని కాంగ్రెస్ హామీనిచ్చింది. ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటుచేస్తామని తెలిపిం ది. కానీ పీఠమెక్కాక ఈ హామీని విస్మరించిం ది. కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే ఉద్యోగులకు భద్రత, కమీషన్ల దందాకు చెక్ పడుతుంది. గత ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు, కార్పొరేషన్ హామీని బుట్టదాఖలు చేసేందుకే ఆధార్‌కార్డులను తెరపైకి తెచ్చారని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నేత శ్రీధర్ ఆరోపించారు.హెచ్‌వోడీలను తీసివేయాలిఇప్పటివరకు ఏయే శాఖల్లో ఐఎంఎఫ్ఐఎస్ పోర్టల్‌లో ఉద్యోగుల వివరా లు నమోదు చేయలేదో ఆ శాఖ హెచ్‌వోడీ, ఎండీ, ఉన్నత అధికారులను ఉ ద్యోగంలో నుంచి తీసివేయాలి. ప్రభు త్వ సీఎస్ నుంచి ఆదేశాలు వచ్చినా స్పందించడం లేదంటే.. ఇంతకన్నా దౌర్భాగ్యం ఇంకేమీ ఉండదు. మీరు ఎటువంటి తప్పు చేయనపుడు ఎందు కు నమోదు చేయడం లేదు? మీరు గవర్నమెంట్‌ను ఎంత మోసం చేశా రో? ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి. అధికారుల నిర్లక్ష్యానికి మేము శిక్ష అనుభవించాలా? ఇది ఎకడి న్యాయం? వాళ్లకు ప్రతినెలా ఒకటో తేదీన వేతనం పడుతున్నది. అందుకే వాళ్లకు మా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల బాధ తెలియ దు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీతం కూడా నిలిపివేయాలి. అప్పుడు మా బాధ తెలుస్తుంది. లేనిపక్షంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ పోరాటం చేస్తుంది. -తెలంగాణ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ కమిటీ

# మెట్రోఫేస్-2ని అడ్డుకుంటుంది కిషన్‌రెడ్డినే..
## మహేష్ గౌడ్ షాకింగ్ కామెంట్స్



**ఢిల్లీ, అక్టోబరు26 :** మెట్రో విస్తరణ విషయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డంకిగా ఉన్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన మెట్రో పనులు చేపట్టేలా ఎందుకు కృషి చేయడం లేదని ప్రశ్నించారు. ఆయన మెట్రో కోసం ఎందుకు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తేవడం లేదని నిలదీశారు. మెట్రోఫేస్-2ని అడ్డుకుంటుంది కిషన్‌రెడ్డినేనని ఆరోపించారు. కిషన్‌రెడ్డి బాధ్యత తీసుకుని పూర్తి చేయాలని కోరారు మహేష్ కుమార్ గౌడ్.
మెట్రో విస్తరణకి కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. సబర్మతి నిరాశ్రయులకు కేంద్ర న్యాయం చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తాము మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తున్నామని ఉద్ఘాటించారు. మూసీని ప్రక్షాళన చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందని ఉద్ఘాటించారు. మసిపూసి మారేడుకాయా చేసి మెట్రోఫేస్-2 ప్రాజెక్టు అడ్డుకుంటున్నారని ఫైర్ అయ్యారు మహేష్ కుమార్ గౌడ్.కవిత వాస్తవాలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో కవిత భాగస్వామిగా ఉన్నారని గుర్తుచేశారు. డీసీసీల నియామకం సమర్థవంతంగా కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. కొన్ని జిల్లాల్లో డీసీసీ పదవులకు 30 మందికి పైగా అభ్యర్థన పెట్టుకున్నారని తెలిపారు. నిన్న కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికలు, డీసీసీ ఎంపికపై చర్చించాని చెప్పుకొచ్చారు మహేష్ కుమార్ గౌడ్.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీమణి పద్మావతి రెడ్డి కూడా డీసీసీ పదవికి దరఖాస్తు చేశారనే సమాచారం ఉందని తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫ్యామిలీ 30 ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉన్నారని నొక్కిచెప్పారు. కొన్ని చోట్ల సమర్థవంతులు, అనుభవం ఉన్న వారికి డీసీసీ పదవి ఇవ్వొచ్చని తెలిపారు. ఎమ్మెల్యేలకు కూడా డీసీసీ పదవులు ఉంటాయని వివరించారు. ఎమ్మెల్యేల పదవి అనేది డీసీసీ అడ్డంకి కాదని స్పష్టం చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు.. ఐఏఎస్ అధికారి రిజ్వి ఎవరైనా ప్రజలకు జవాబు దారులుగా ఉండాలని సూచించారు. హాలోగ్రామ్ టెండర్లు పదేళ్లుగా ఒకే కాంట్రాక్టర్లకు ఎందుకు ఇచ్చారో అధికారి రిజ్వి సమాధానం చెప్పాలని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు.

# సిరిసిల్లలో విషాదం.. పాముకాటుకు 18 నెలల చిన్నారి బలి



**రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో విషాదం నెలకొంది. ఓ 18 నెలల చిన్నారి పాము కాటుకు బలైంది. దీంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. వివరాల్లోకి వెళ్తే.. చందుర్తి మండలం అసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రమేశ్, సుమలత అనే దంపతులు తమ బిడ్డ(18 నెలలు) వేదాన్షితో కలిసి నివాసం ఉంటున్నారు. అయితే పసిపాప శనివారం రాత్రి తన ఇంటి ముందు ఆడుకుంటుండగా, పాము కాటేసింది. చిన్నారి ఆ నొప్పి భరించలేక గట్టిగా ఏడ్చింది. దీంతో అప్రమత్తమైన తల్లిదండ్రులు పాపను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. అప్పటికే చిన్నారి చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు.వేదాన్షి మృతితో రమేశ్, సుమలత గుండెలవిసేలా రోదించారు. కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# ఓదెలలో మంచు తుఫాను.. రైళ్ల రాకపోకలకు అంతరాయం



**ఓదెల, అక్టోబర్ 26 :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో ఆదివారం తెల్లవారుజామున మంచు తుఫాను కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాతావరణంలో ఒక్కసారిగా వచ్చిన మార్పులతో మంచు తుఫాను కురిసింది. దాదాపు 100 మీటర్ల దూరంలో ఉన్న రహదారి కూడా కనిపించక రోడ్ల వెంబడి వెళ్లే వాహన ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.రైల్వే మార్గంలో కూడా విపరీతంగా మంచు కురిసింది. ఈ క్రమంలో లోకోపైలట్లకు సిగ్నల్స్ సరిగా కనిపించక రైళ్ల వేగాన్ని తగ్గించి నడిపించినట్లు తెలిసింది. దీంతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఉదయం 9 గంటల వరకు మంచు దుప్పటి కమ్మేసి ఉంది. ఇంటి ఎదురు ఇల్లు కూడా కనిపించనంతగా గ్రామాల్లో మంచు నిండిపోయింది. మంచు తుఫానును చూసి ప్రజలు ఆశ్చర్యపోయారు. వాహనదారులు ముందు హెడ్‌లైట్లను వేసుకొని వెళ్లాల్సి వచ్చింది. ఈ కారణంగా వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# చాదర్‌ఘాట్ కాల్పుల కేసులో దర్యాప్తు ముమ్మరం



**హైదరాబాద్:** చాదర్‌ఘాట్ విక్టోరియా గ్రౌండ్ కాల్పుల కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇవాళ(ఆదివారం) మరోసారి ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. ఫోరెన్సిక్ టీమ్‌తో క్లూస్ సేకరిస్తున్నారు. కాల్పుల ఘటన కేసులో %దీఅం% 304, 109, 132 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు సుల్తాన్ బజార్ పోలీసులు తెలిపారు. డీసీపీ చైతన్యకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఇద్దరు నిందితుల్లో మహమ్మద్ ఒమర్ అన్సారీ చికిత్సపొందుతుండగా.. మరో దొంగ పరారీలో ఉన్నారు. అతని కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. మరోవైపు నిందితుడు మహమ్మద్ ఒమర్ అన్సారీ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.అయితే.. చాదర్‌ఘాట్ సమీపంలో శనివారం సాయంత్రం ఇద్దరు స్నాచర్లు సెల్‌ఫోన్లు కొట్టేసేందుకు యత్నించిగా అడ్డుకున్న పోలీసులపై దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడిలో మొబైల్ స్నాచింగ్ చేసి పారిపోతున్న మహమ్మద్ ఒమర్ అన్సారీ.. ఎదురుతిరిగి గన్‌మెన్ సత్యనారాయణ మూర్తిపై కత్తితో దాడి చేశాడు. ఇది గమనించిన సౌత్‌ఈస్ట్ డీసీపీ చైతన్యకుమార్ తన దగ్గర ఉన్న గన్‌తో అన్సారీపై రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. ఒక తూటా భుజంపై, మరొకటి ఛాతీ భాగంలో తగలటంతో అన్సారీ కిందపడిపోయాడు. దీంతో వెంటనే అన్సారీని.. అలాగే గాయపడిన డీసీపీని, గన్‌మెన్‌ను పోలీసులు ఆసుపత్రిలో చేర్చారు.కాగా, ఇవాళ(ఆదివారం) డీసీపీ చైతన్య, గన్‌మెన్ సత్యనారాయణమూర్తి హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయ్యారు. మరోవైపు బంజారాహిల్స్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఒమర్ అన్సారీకి చికిత్స కొనసాగుతోంది. అయితే.. ఇప్పటికే అన్సారీపై 20 కేసులు, రెండు సార్లు పీడీ యాక్టులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇటీవలే రెండేళ్లు జైలుకెళ్లి వచ్చినట్లు పేర్కొన్నారు. జైలు నుంచి వచ్చిన తర్వాత తన కార్యకలాపాలపై ఫోకస్ పెట్టినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో ఇలాంటి ఘటన చోటుచేసుకుందని పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు ఇవాళ అన్సారీకి శస్త్ర చికిత్స నిర్వహించనున్నట్లు సమాచారం.

# గొర్రెల మందపై చిరుత దాడి.. చివరకు చెట్టుపై



**జయశంకర్ భూపాలపల్లి:** మహాముత్తారం మండలంలో చిరుతపులి సంచారం కలకలం రేపింది. జీలపల్లి గ్రామ పరిధిలోని పర్లపల్లి సమీపంలో గొర్రెల మందపై శనివారం రాత్రి చిరుతపులి దాడి చేసినట్లు స్థానికులు తెలిపారు. గొర్రెల మందను యజమాని మేడిపల్లి రామయ్య షెడ్డులోకి తోలి రాత్రికి ఇంటికి వెళ్లాడు. తిరిగి ఇవాళ(ఆదివారం) తెల్లవారుజామున షెడ్డుకు వచ్చి చూసేసరికి గొర్రెలు అన్ని చెల్లాచెదురై, గాయాలతో పడి ఉన్నాయి. అందులో రెండు గొర్రెలు మృతి చెందినట్లు రామయ్య తెలిపాడు. గొర్రెల మందపై చిరుతపులి దాడి చేసినట్లు అనుమానం వ్యక్తం చేశాడు. అనంతరం సమీపంలోని చెట్టుపై ఒక గొర్రె కళేబరం కనపడటంతో.. తీవ్ర భయాందోళనకు గురై వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చాడు.గొర్రెల యజమాని మేడిపల్లి రామయ్య సమాచారం మేరకు ఫారెస్ట్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. దాడి చేసిన జంతువు పాదముద్రలు గుర్తించి చిరుతపులిగా నిర్ధారించారు. అనంతరం చనిపోయిన, గాయపడిన గొర్రెలను పరిశీలించారు. చిరుత గొర్రెలమందపై దాడితో చుట్టూ ప్రక్క గ్రామాల ప్రజలు, రైతులు, పశు కాపర్లు భయాందోళనకు గురవుతున్నారు. చిరుత సంచారం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అడవులకు వెళ్లవద్దని అధికారులు సూచిస్తున్నారు. చిరుతపులి ఆనవాళ్లు కనిపిస్తే పారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# అంతర్జాతీయ అవార్డుకు ఎంపికైన తెలంగాణ తేజం



**హైదరాబాద్:** తెలంగాణకు చెందిన యువ ఇంజనీర్ హనూష దురిశెట్టికి అరుదైన గౌరవం దక్కింది. ఆమె 'రైజింగ్ టెక్నికల్ కంట్రిబ్యూటర్ అవార్డు'కు ఎంపికైంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆమె సాధించిన విజయానికి గానూ సొసైటీ ఆఫ్ విమెన్ ఇంజనీర్స్ సంస్థ హనూష దురిశెట్టిని ఈ అవార్డుకు ఎంపిక చేసింది. హనూష దురిశెట్టి హైదరాబాద్ లోని సీబీఐటీ కాలేజీ నుంచి ఇంజనీరింగ్ పట్టా పొందారు. జాన్స్ హాప్ కిన్స్ యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించారు.తెలంగాణకు చెందిన యువ ఇంజనీర్ హనూష దురిశెట్టికి ప్రతిష్టాత్మక 'రైజింగ్ టెక్నికల్ కంట్రిబ్యూటర్ అవార్డు'కు ఎంపిక చేసింది సొసైటీ ఆఫ్ విమెన్ ఇంజనీర్స్ సంస్థ. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ ప్రొఫెషనల్ సంస్థలో 85 దేశాల నుంచి 47 వేలమంది సభ్యులుగా ఉన్నారు. ఈ అవార్డును యువత ఎవరైతే టెక్నాలజీలో అద్భుతమైన ప్రతిభను కనబరుస్తారో వారికి అందజేస్తారు. తమ నూతన ఆవిష్కరణలతో ఇంజనీరింగ్ రంగంలో ప్రతిభను చూపిస్తారో వారిని ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు

ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
సోమవారం, అక్టోబర్ 27 2025

www.prajaveekshanam.in

## తలలు పగులగొట్టి వృద్ధ దంపతుల దారుణ హత్య




**హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లా జమ్మలమడుగు మండలంలోని మోరగుడి సమీపంలో వృద్ధ జంట దారుణ హత్యకు గురైంది. పోలీసుల కథనం ప్రకారం.. నాగప్ప (60), ఓబులమ్మ దంపతులు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మరోవైపు ఓబులమ్మ అంగీకారంతో పెద్దక్క (53) తో సుమారు 30 ఏళ్లుగా నాగప్ప సహజీవనం చేస్తున్నాడు.వారు తాడిపత్రి రహదారిలోని పెద్ద పసుపుల మోటులో ఇటుకల బట్టీలు నడుపుతున్నారు. నాగప్ప, పెద్దక్క తాడిపత్రిలో రహదారిలోని ఇటుకల బట్టీ వద్ద నివాసముంటున్నారు. ఓబులమ్మ తన ఇద్దరు కుమారులతో జమ్మలమడుగు పట్టణంలో ఉంటున్నారు. ఆదివారం ఉదయం నాగప్ప, పెద్దక్క తాడిపత్రి రహదారిలోని ఇటుకల బట్టీలో నిద్రిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు రోకలి బండతో వారి తలలు పగలగొట్టి హతమార్చారు.హత్యా జరిగిన ప్రదేశం పక్కనే ఉన్న గదిలోగల బీరువాలోని వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ హత్యలు డబ్బు


## ముంచుకొస్తున్న తుఫాను, ప్రయాణాలు వద్దు..ర ఈ జిల్లాలకు ముప్పు- సెలవులు రద్దు

**అమరావతి:**రాష్ట్రానికి 'మొంథా' తుపాను ముప్పు ముంచుకొస్తోంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ దిశగా కదిలి వాయుగుండంగా మారింది. ఉత్తర-వాయవ్య దిశగా ప్రయాణించి 28న ఉదయానికి తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉంది. అదే రోజు సాయంత్రానికి కాకినాడ వద్ద తీరాన్ని దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీంతో, ప్రభుత్వం అప్రతమత్తం అయింది. అన్ని జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించింది. ఎమర్జెన్సీ సేవల ఉద్యోగుల సెలవులను రద్దు చేసింది.తుఫాను వేళ ప్రభుత్వం అప్రమత్తం అయింది. ప్రజలకు కీలక సూచనలు చేసింది. విద్యుత్ శాఖ తో సహా ఎమర్జెన్సీ సేవల ఉద్యోగుల సెలవులను రద్దు చేసింది.



28వ తేదీ కాకినాడ వద్ద తీరం దాటే వరకు తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. అన్ని శాఖల ఉద్యోగులు సమన్వయంతో వ్యవహరించాలని ప్రభుత్వం సూచించింది.తుఫాను ప్రభావిత జిల్లాల కు ప్రత్యేక అధికారులను నియమించింది. శ్రీకాకుళం జిల్లాకు కేవీఎన్ చక్రధర బాబు, విజయ నగరం జిల్లాకు పి.రవి సుభాష్, మన్యం జిల్లాకు నారాయణ భరత్ గుప్తా, విశాఖపట్నం జిల్లాకు అజయ్ జైన్, అనకాపల్లి, అల్లూరు సీతారామరాజు జిల్లాలకు వాడ్రేవు వినయ్ చంద్, తూర్పు గోదావరి కి కే కన్నబాబు, కాకినాడ జిల్లాకు విఆర్ కృష్ణ తేజ ను నియమించారు.కోనసీమ జిల్లాకు విజయరామరాజు, పశ్చిమగోదావరి జిల్లాకు ప్రసన్న వెంకటేష్, ఏలూరు జిల్లాకు కాంతిలాల్ దండే, కృష్ణా జిల్లాకు కాటా ఆమ్రపాలి, ఎన్టీఆర్ జిల్లాకు శశి భూషణ్ కుమార్, గుంటూరు జిల్లాకు ఆర్ పి సిసోడియా, బాపట్ల జిల్లాకు ఎం వేణుగోపాల్ రెడ్డి, ప్రకాశం జిల్లా కు కోన శశిధర్, నెల్లూరు జిల్లాకు ఎన్ యువరాజ్, తిరుపతి జిల్లాకు పి అరుణ్ బాబు, చిత్తూరు జిల్లాకు పిఎస్ గిరీషాలను ప్రత్యేక అధికారులుగా ప్రభుత్వం నియమించింది.జిల్లాల్లో సైక్లోన్ కంట్రోల్ రూములు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. కాకినాడ వద్ద తీరం దాటనుండటంతో ఉభయ గోదావరి తో పాటుగా ఉత్తరాంధ్ర, క్రిష్ణా.. గుంటూరు జిల్లాలపైన ఎక్కువగా ప్రభావం ఉంటుందని భావిస్తున్నారు. దీంతో.. మూడు రోజులు ముందస్తుగానే పాఠశాలలకు సెలవు ప్రకటించారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. పునరావాస శిబిరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఇప్పటికే జిల్లాల యాంత్రాంగానికి స్పష్టం చేసింది.

## కస్టమర్ల కష్టాలకు చెక్, బ్యాంకింగ్ సేవల్లో కీలక మార్పులు




**అమరావతి:**బ్యాంకింగ్ సేవల్లో కీలక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. కస్టమర్ల కష్టాలకు చెక్ పెట్టేలా కొత్త విధానాలు అమల్లోకి వస్తున్నాయి. నామినీ విధానంతో పాటుగా లాకర్ల సమస్యలకు పరిష్కారం చూపుతూ కీలక నిర్ణయాలు జరిగాయి. దీనికి సంబంధించిన బ్యాంకింగ్ చట్టాల (సవరణ) చట్టం, 2025'ను పార్లమెంట్ ఇప్పటికే ఆమోదించింది. ఈ కొత్త చట్టం ప్రకారం ఈ ఏడాది నవంబరు 1 నుంచి బ్యాంకింగ్ చట్టాల్లో మార్పులు చోటు చేసుకోనున్నాయి. బ్యాంకుల ఖాతాదారుల సమస్యలకు పరిష్కారం దిశగా కీలక నిర్ణయాలు జరిగాయి. కొత్త బ్యాంకింగ్ చట్టాలు నవంబర్ 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. తాజా మార్పుల్లో భాగంగా బ్యాంకు డిపాజిటర్లు ఇక నలుగురి వరకు నామినీలను నామినేట్ చేయవచ్చు. ఈ నలుగురిని ఒకేసారి లేదా ఒకరి తర్వాత ఒకరిని నామినేట్ చేయవచ్చు. ఈ మార్పు వల్ల డిపాజిట్ ఖాతాదారుడికి జరగరాని అనర్థమేదైనా జరిగితే, డిపాజిట్ క్లెయిమ్ సెటిల్మెంట్ తేలికవుతుంది.అదే విధంగా లాకర్లు, సేఫ్ కస్టడీలోని వస్తువుల విషయం లో నామినేషన్‌కు అవకాశం ఉంటుంది. అంతేకాదు వరుస క్రమం ప్రకారం మాత్రమే నామినీలకు లాకర్లను నిర్వహించే అధికారం ఉంటుంది. ఈ చట్టం ద్వారా ఖాతాదారు తన తదనంతరం తన డిపాజిట్ లేదా లాకర్‌లోని వస్తువుల్లో ఏ నామినీకి ఎంత మొత్తం లేదా ఎంత శాతం చెల్లించాలనే విషయాన్ని ముందుగానే బ్యాంకుకు తెలియజేయవచ్చు.అదే విధంగా బ్యాంకుల్లో డిపాజిట్లు, లాకర్లు, సేఫ్ డిపాజిట్ వాల్ట్‌లు ఉన్న వ్యక్తిగత/జాయింట్ లేదా సోల్ ప్రొప్రైటరీ ఖాతాదారులు అందరూ.. ఇక తమకు నచ్చిన నలుగురిని తమ నామినీలుగా నామినేట్ చేయవచ్చు. ఒకేసారి లేదా వరుస క్రమంలో తమ ప్రాధాన్యత ప్రకారం నామినీలను నామినేట్ చేసే వెసులుబాటు కల్పించారు. కాగా.. కొత్త నిబంధనలతో క్లెయిమ్‌ల పరిష్కార ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా జరగనుంది.దీంతో క్లెయిమ్‌ల పరిష్కారంలో ఆలస్యం, వివాదాలకు కూడా అవకాశం లేకుండా మార్పులు చేసారు. జాయింట్ ఖాతాదారులు పరస్పర అంగీకారంతో నామినీల వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయవచ్చు. దీని వల్ల ఖాతాదారుడు చనిపోయిన సమయంలో క్లెయిమ్ సెటిల్‌మెంట్ ప్రక్రియ మరింత తేలికవుతుంది. ఇక నుంచి ఎలక్ట్రానిక్ పద్దతి లోనే అన్ని అంశాలను అప్డేట్ చేయాల్సి ఉంటుంది.

## ప్రైవేట్ బస్సులను నమ్ముకోకండి బ్రో.. బెంగళూరుకు ప్రత్యేక రైళ్లు ఏపీలో హాల్ట్ స్టేషన్లు

**అమరావతి:**పండగ సీజన్ లో రైళ్లకు ప్రయాణికుల తాకిడి అధికంగా ఉంటుంది. వివిధ పుణ్యక్షేత్రాలు, పలు పర్యాటక ప్రాం తాలను సందర్శించడానికి, దూర ప్రాంతాలకు రాకపోకలు సాగించా లనుకునే వాళ్ల రద్దీ ఎక్కువగా కనిపిస్తుంటుంది సీజన్‌లో. వాళ్లంతా కూడా రైళ్ల మీదే ఎక్కువగా ఆధా రపడుతుంటారు. ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే అధికారులు పలు ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది.

## తుఫాను తీవ్రరూపం, కుండపోత వర్షాలు ఈ జిల్లాలకు తాజా హెచ్చరిక

**అమరావతి:** ఏపీకి వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరిక జారీ చేసింది. రానున్న మూడు రోజులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. మొంథా తుఫాన్ మరింత తీవ్ర రూపం దాల్చింది. ఇవాళ సాయంత్రానికి తుపానుగా మారే అవకాశం ఉంది. కాకినాడ సమీపంలో మచిలీపట్నం-కళింగ పట్నం మధ్య తీవ్రతుపాను తీరం దాటుతుందని అంచనా వేస్తున్నారు. దీంతో.. ప్రభుత్వం అలర్ట్ అయింది. అధికారులను అప్రమత్తం చేసింది. ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని ప్రజలకు అధికారులు సూచిస్తున్నారు. పాఠశాలలకు మూడు రోజులు సెలవులు ప్రకటించారు.మొంథా తుపాను భయపెడుతోంది. సోమవారం నుంచి మూడు రోజుల పాటు ఏపీలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇదే సమయంలో అటు మచిలీపట్నంలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. నాలుగురోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు సహకరించాలని అధికారులు కోరుతున్నారు. కాగా, తుపాను తీరందాటే సమయంలో గంటకు 90-110



కి.మీ వేగంతో గాలులు వీస్తున్నాయి.సోమవారం, మంగళవారం భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. సోమవారం కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో కొన్నిచోట్ల వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ వర్షాలు పడతాయని అధికారులు తెలిపారు.కాగా, మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రత్యేక అధికారులను జిల్లాలకు పంపిన ప్రభుత్వం కీలక సూచనలు చేసింది. తీరప్రాంత ప్రజలను సుర క్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముందు గానే సిద్ధం చేయాలని సూచించారు. కాలువలు, చెరువులు, నదులను నిత్యం పర్యవేక్షించాలనినిర్దేశించారు. విద్యుత్ అంతరాయంపై ఫిర్యాదుకు అధికారులు ప్రత్యేక నంబర్లను ఏర్పాటు చేశారు.ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ ఆఫీసు నంబర్ 8331018762, విద్యుత్ అంతరాయంపై ఫిర్యాదునకు టోల్‌ఫ్రీ నంబర్ 1912, అదే విధంగా అంతరాయంపై ఫిర్యాదునకు వాట్సాప్ నంబర్ 9493916192 లను సంప్రదించవచ్చు. విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని ప్రజలకు విద్యుత్‌శాఖ హెచ్చరించింది. ఇప్పటికే తుఫాను ప్రభావిత జిల్లాల్లో మూడు రోజులు విద్య సంస్థలకు సెలవు ప్రకటించారు. ఎమర్జెన్సీ సేవల్లోని ఉద్యోగులకు సెలవు రద్దు చేసారు. ప్రభావిత జిల్లాల ప్రజలకు ఎప్పటికప్పుడు ఎస్ఎంఎస్ ల ద్వారా సమాచారం ఇవ్వాలని ఆదేశించారు.

## తిరుమలలో 250 రోజులకు పైగా.. కీలక ప్రకటన చేసిన టీటీడీ ఛైర్మన్



**శ్రీకాకుళం :**బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడన ప్రభావం వల్ల ఏపీలో భారీ వర్షాలు పడుతున్నాయి. శ్రీకాకుళం నుంచి చిత్తూరు జిల్లా వరకు విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన తీవ్ర అల్పపీడనం ఈ మధ్యాహ్నానికి నైరుతి, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడింది. ఫలితంగా వచ్చే అయిదు రోజులపాటు రాష్ట్రంలో విస్తృతంగా పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది.ఈ భారీ వర్షాలు శ్రీవారి భక్తుల చింత తీర్చాయి. తిరుమలలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో అయిదుప్రధాన జలాశయాలు పూర్తిస్థాయి నీటి మట్టాన్ని అందుకున్నాయి. జలకళను సంతరించుకున్నాయి. తిరుమలకు పాపవినాశనం, ఆకాశగంగ, గోగర్భం, కుమారధార, పసుపుధార జలాశయాలు ప్రధాన నీటి వనరులు. భారీ వర్షాల వల్ల వరదనీరు జలాశయాల్లోకి చేరుకుంటోంది. ప్రస్తుత నీటి నిల్వలు తిరుమలకు 250 రోజుల మంచినీటి అవసరాలకు సరిపోతాయి.గోగర్భం డ్యామ్ పూర్తిగా నిండిపోవడంతో ఒక గేటును తెరిచి నీటిని దిగువకు విడుదల చేస్తోన్నారు టీటీడీ అధికారులు. రిజర్వాయర్లల్లో నీటి నిల్వలు పూర్తిస్థాయికి చేరుకోవడంతో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ప్రత్యేక పూజలు గంగమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. పాపవినాశనం రిజర్వాయర్ వద్ద ఈ ఉదయం గంగ హారతి సమర్పించారు. ఆ సమయంలో ఆయన వెంట టీటీడీలోని వివిధ విభాగాధిపతులు ఉన్నారు.అనంతరం బీఆర్ నాయుడు విలేకరులతో మాట్లాడారు. తిరుమలలోని జలాశయాలు 95 శాతం నిండిపోవడం శుభ పరిణామమని, 250 రోజులకు పైగా భక్తుల నీటి అవసరాలుకు తగినంత నీళ్లు రిజర్వాయర్లల్లో వచ్చి చేరాయని చెప్పారు. పాపవినాశనం, గోగర్భం డ్యామ్ లు పూర్తిగా నిండిపోవడంతో గేట్లు తెరిచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నామని తెలిపారు. భక్తుల అవసరం కోసం తిరుమలలో ప్రతిరోజూ 50 లక్షల గ్యాలన్ల నీరు అవసరమవుతుండగా తిరుపతిలోని కళ్యాణి డ్యామ్ నుండి 25 లక్షల గ్యాలన్లు, తిరుమలలోని డ్యామ్ ల నుండి 25 లక్షల గ్యాలెన్ల నీటిని వినియోగిస్తున్నామని వివరించారు.తిరుమలలో 250 రోజుల నీటి అవసరాలకు సరిపడే నీటి నిల్వలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. డ్యామ్ లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నీటి అవసరాలను సక్రమంగా నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ శాఖను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. టీటీడీ చరిత్రలో రికార్డుస్థాయిలో మొదటిసారి ఈ ఏడాది భారీ విరాళాలు అందాయని బీఆర్ నాయుడు అన్నారు. గత 11 నెలల్లో టీటీడీ ట్రస్టులకు రూ.918 కోట్లు విరాళాలు అందినట్లు చెప్పారు.

## టీటీడీ పరకామణి చోరీ కేసు.. హైకోర్టులో కీలక పరిణామం

**తిరుమల:**తిరుమల పరకామణి చోరీ కేసు లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ కేసులో హైకోర్టు ఆగ్రహంతో సీఐడీ రికార్డులను సీజ్ చేసింది. టీటీడీ కౌంటర్ దాఖలు చేయటం పైన ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయస్థానం ఈవో కోర్టు ముందు హాజరు కావాలని ఆదేశించింది. కాగా, ఇప్పుడు మాజీ ఏవీఎస్ఓ సతీశ్ కుమార్ హైకోర్టులో దాఖలు చేసిన కౌంటర్ లో కీలక అంశాల ను ప్రస్తావించారు. చోరీ కేసు రాజీ చేసుకోవటానికి టీటీడీ... బోర్డు అనుమతి అవసరం లేదని చెప్పటం ఆసక్తి కరంగా మారుతోంది.టీటీడీ పరకామణిలో చోటు చేసుకున్న చోరీ కేసు విచారణలో అనేక అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా సతీశ్ కుమార్ దాఖలు చేసిన కౌంటర్ లో టీటీడీ పరకామణి విభాగం ఇంఛార్జి అధికారిగా చోరీ కేసులో రాజీ చేసుకునే అధికారం లోక్ అదాలత్ చట్ట ప్రకారం తనకు ఉందని పేర్కొన్నారు. టీటీడీ చట్టం రాష్ట్ర శాసనమని, ఐపీసీ, సీఆర్‌పీసీ కేంద్ర చట్టాలని చెప్పుకొచ్చారు.చోరీ వ్యవహారంపై నమోదు చేసిన సెక్షన్లు రాజీకి అవకాశం ఉన్నవేనని..ఈ కేసును రాజీ చేసుకోవడానికి టీటీడీ




బోర్డు తీర్మానాలు అవసరం లేదని స్పష్టం చేసారు. చోరీ ఘటనపై ఫిర్యాదు చేసింది తానేనని, ఫిర్యాదుదారుడు రాజీ చేసుకోవడానికి ఎలాంటి నిషేధం ఉండదని కోర్టుకు వివరించారు. తాను సదుద్దేశంతో కేసు రాజీ చేసుకున్నాని చెప్పారు.పరకామణిలో గుమస్తా సీవీ రవికుమార్ చోరీకి పాల్పడిన ఘటనపై నమోదు చేసిన కేసును లోక్ అదాలత్‌లో రాజీచేసుకోవడాన్ని సవాలు చేస్తూ హైకోర్టులో పిటీషన్ దాఖలైంది. ఈ వ్యవహారంపై సీఐడీతో దర్యాప్తు చేయించాలని టీటీడీ ఈవోకు ఇచ్చిన వినతిపై చర్యలు లేవంటూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యంలో ప్రతివాదిగా ఉన్న ఏవీఎస్‌వో వై సతీష్‌కుమార్ తాజాగా హైకోర్టులో అఫిడవిట్ వేశారు.రవికుమార్ రూ.72వేల విలువ చేసే అమెరికన్ డాలర్లు చోరీ చేస్తూ సీసీ కెమేరాలకు బహిరంగంగా దొరికారని, వాటిని సీజ్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేసింది తానేనని ఏవీఎస్‌వో సతీష్‌కుమార్ పేర్కొన్నారు.సీవీ రవికుమార్ ఈ కేసును రాజీ చేసుకోవాలనే ఉద్దేశంతో ఉన్నారన్నారు. ఈ వ్యవహారంలో ఫిర్యాదుదారుడిగా తాను రాజీకి ఒప్పుకున్నానని, ఇందులో సదుద్దేశం తప్ప ఎలాంటి దురుద్దేశం లేదన్నారు. తన ఉన్నతాధికారుల సూచన మేరకు, టీటీడీ, భక్తుల ప్రయోజనాలు కాపాడేందుకు కేసు రాజీకి నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. దీంతో, పిటిషనర్ చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని, వ్యాజ్యాన్ని కొట్టేయాలని కోరారు. సోమవారం ఈ వ్యాజ్యంపై హైకోర్టు విచారణ జరపనుంది.

## మొంథా తుఫాన్ ప్రభావిత జిల్లాలకు ప్రత్యేక అధికారులు

**అమరావతి:** మొంథా తుఫాన్ ప్రభావిత జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ.. ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సీఎస్ విజయానంద్ జీఓఆర్టీ నెంబర్ 1982 జారీ చేసింది. ఈ ప్రత్యేక అధికారులు రిలీఫ్ రిహాబిలిటేషన్ కార్యక్రమాలను తుఫాను ప్రభావంతో వర్షాలు తగ్గేవరకు చేపట్టాలని ఆదేశించారు.శ్రీకాకుళం జిల్లాకు కేవీఎన్ చక్రధర బాబు, విజయనగరం జిల్లాకు పి.రవి సుభాష్, మన్యం జిల్లాకు నారాయణ భరత్ గుప్తా, విశాఖపట్నం జిల్లాకు అజయ్ జైన్, అనకాపల్లి, అల్లూరు సీతారామరాజు జిల్లాలకు వాడ్రేవు వినయ్ చంద్, తూర్పుగోదావరి కి కే కన్నబాబు, కాకినాడ జిల్లాకు విఆర్ కృష్ణ తేజ, కోనసీమ జిల్లాకు విజయరామరాజు, పశ్చిమగోదావరి జిల్లాకు ప్రసన్న వెంకటేష్, ఏలూరు జిల్లాకు కాంతిలాల్ దండే, కృష్ణా జిల్లాకు కాటా ఆమ్రపాలి, ఎన్టీఆర్ జిల్లాకు శశి భూషణ్ కుమార్, గుంటూరు జిల్లాకు ఆర్ పి సిసోడియా, బాపట్ల జిల్లాకు



ఎం వేణుగోపాల్ రెడ్డి, ప్రకాశం జిల్లా కు కోన శశిధర్, నెల్లూరు జిల్లాకు ఎన్ యువరాజ్, తిరుపతి జిల్లాకు పి అరుణ్ బాబు, చిత్తూరు జిల్లాకు పిఎస్ గిరీషాలను ప్రత్యేక అధికారులుగా ప్రభుత్వం నియమించింది.ఉత్తర కోస్తా జిల్లాలు అయిన శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, ఏఎస్ఆర్, ఈస్ట్ గోదావరి, కాకినాడ, కోనసీమ జిల్లాలకు జోనల్ ఇన్చార్జిగా అజయ్ జైన్‌ను.. దక్షిణ కోస్తా జిల్లాలు వెస్ట్ గోదావరి, ఏలూరు, కృష్ణ, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు జోనల్ ఇన్చార్జిగా ఆర్‌పీ సిసోడియాలను నియమించారు. ఈ అధికారులంతా వారికి కేటాయించిన జిల్లాలకు వెళ్లి ఆయా జిల్లాల కలెక్టర్లతో సమన్వయం చేసుకొని సైక్లోన్ కంట్రోల్ రూములు ఏర్పాటు చేసుకోవాలని సీఎస్ విజయానంద్ ఆదేశించారు. వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పునరావాస కార్యక్రమాలు ఎప్పటికప్పుడు నిర్వహించాలని సూచించారు. సాధారణ పరిస్థితులు వచ్చేవరకు ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు నిర్వహించాలని ఆయన వెల్లడించారు.

## ఒక్కరూపాయి ఖర్చు లేకుండా మీ దగ్గరకే వైద్యం.. ఇదే చంద్రబాబు ఆరోగ్య రథం

**అమరావతి:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజల సంక్షేమానికి అనేక పథకాలను అందిస్తూనే, ఏపీ వ్యాప్తంగా ప్రజల ఆరోగ్య రక్షణ పైన కూడా చంద్రబాబు ప్రత్యేకమైన దృష్టిని సారిస్తున్నారు. ఇప్పటికే ఆరోగ్య శ్రీ పథకాన్ని 25 లక్షలకు పెంపు చేసిన చంద్రబాబు యూనివర్సల్ హెల్త్ పాలసీని అందిస్తున్నారు.ఏపీలో సిద్ధమైన ఆరోగ్య రథంమారుమూల గ్రామీణ ప్రాంతాలలోనూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్న చంద్రబాబు ఇప్పటికే 104 సంచార వైద్య సేవలను అందిస్తున్నారు. అయితే మరింత సమర్థవంతంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆరోగ్య రథం పేరుతో ఉన్న నమూనా వాహనాలను సిద్ధం చేశారు.47 రకాల వైద్య పరీక్షలతో పాటు ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులురాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఈ వాహనాల ద్వారా 47 రకాల వైద్య పరీక్షలను నిర్వహించి రోగుల ఆరోగ్య పర్యవేక్షణ కోసం ఎలక్ట్రానిక్ హెల్త్




రికార్డులను నిర్వహించనున్నారు. సీఎం చంద్రబాబు ఆమోదం పొందిన వెంటనే ఈ కొత్త వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయి.104 మొబైల్ మెడికల్ వాహనాలతో ఈ ఇబ్బందులుప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 936 వరకు 104 మొబైల్ మెడికల్ యూనిట్లు పనిచేస్తున్నాయి. అయితే ఇవి తరచూ మరమ్మతులకు రావడంతో ప్రతి వాహనం నెలకు

## మణిపూర్‌లో డెంగ్యూ విజృంభన.. 3,300 దాటిన కేసులు





**మణిపూర్:** మణిపూర్‌లో డెంగ్యూ విజృంభిస్తున్నది. అక్టోబర్ 25 నాటికి ఆ రాష్ట్రవ్యాప్తంగా 3,334 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. ఇంఫాల్ వెస్ట్‌లో అత్యధికంగా 2,323 కేసులు వెలుగులోకి వచ్చాయి. ఇంఫాల్ తూర్పులో మొత్తం 608 కేసులు నమోదయ్యాయి. మణిపూర్‌లో గత 24 గంటల్లో 69 కొత్త కేసులు నమోదైనట్లు ఆ రాష్ట్ర ఆరోగ్య సేవల డైరెక్టరేట్ తెలిపింది. ఇంఫాల్ వెస్ట్‌లో కొత్తగా 38 కేసులు, ఇంఫాల్ తూర్పులో 21 కొత్త కేసులను గుర్తించినట్లు పేర్కొంది.కాగా, మణిపూర్‌లోని అన్ని జిల్లాల్లో డెంగ్యూ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్లు ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. బిష్ణుపూర్‌లో 96, తౌబాల్‌లో 74, సేనాపతిలో 61, కాక్చింగ్ జిల్లాలో 45 డెంగ్యూ కేసులు నమోదైనట్లు చెప్పారు. ఉఖ్రుల్, చందేల్, తమెంగ్‌లాంగ్, టెంగ్నౌపాల్, కామ్‌జోంగ్, నోనీ, కాంగ్‌పోక్‌పి, చురచంద్‌పూర్ జిల్లాల్లో 50 కంటే తక్కువ కేసులు ఉన్నాయన్నారు.మరోవైపు జిరిబామ్, ఫెర్జావల్‌లో ఎలాంటి డెంగ్యూ కేసులు నమోదు కాలేదని ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. బిష్ణుపూర్ జిల్లాలో డెంగ్యూ వల్ల ఒకరు మరణించినట్లు వెల్లడించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తున్నట్లు వివరించారు.

## 70 మంది ప్రయాణికులతో వెళ్తూ మంటల్లో చిక్కుకున్న మరో బస్సు



**కర్నూలు :**ఏపీలోని కర్నూలు జిల్లాలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు మంటల్లో చిక్కుకుని 20 మంది మరణించిన ఘటనను మరువకముందే మరో ఘటన చోటుచేసుకుంది. ఢిల్లీ నుంచి గోండా కు 70 మంది ప్రయాణికులతో వెళ్తున్న ట్రావెల్స్ బస్సు ఒక్కసారిగా మంటల్లో చిక్కుకున్నది.ఆగ్రా-లక్నో జాతీయ రహదారిపై రేవ్రీ టోల్‌ప్లాజాకు 500 మీటర్ల దూరంలో ఆదివారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. ముందుగా ముందు టైర్‌లో చెలరేగిన మంటలు క్రమంగా బస్సు మొత్తం వ్యాపించాయి. వెంటనే అప్రమత్తమైన బస్సు డ్రైవర్, కండక్టర్ ప్రయాణికులందరినీ సురక్షితంగా కిందకు దించారు.పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకుని మంటలను ఆర్పేశారు. కానీ అప్పటికే బస్సు పూర్తిగా కాలిపోయింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికిగల కారణాలు తెలియాల్సి ఉందని అన్నారు.

## బైక్ స్టంట్‌లో బీటెక్ విద్యార్థి మృతి.. స్కిడ్ కావడంతో ఎగసిన నిప్పురవ్వలు



**సిమ్లా:** బైక్ స్టంట్ బెడిసికొట్టింది. బైక్ స్కిడ్ కావడంతో నిప్పురవ్వలు ఎగసిపడ్డాయి. స్టంట్ చేసిన బీటెక్ విద్యార్థి అక్కడికక్కడే మరణించాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. హిమాచల్ ప్రదేశ్‌లోని మండి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. నాగ్‌చాలాకు చెందిన 22 ఏళ్ల అనికేత్ బిటెక్ విద్యార్థి. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌తో పాపురల్ అయిన అతడు శనివారం అర్ధరాత్రి వేళ రీల్ కోసం ప్రయత్నించాడు. కిర్తాపూర్-మనాలీ నాలుగు లేన్ల రహదారిలోని మలోరి టన్నెల్ సమీపంలో బైక్‌పై స్టంట్ చేశాడు.కాగా, ఆ స్టంట్ బెడిసికొట్టింది. అనికేత్ బైక్‌పై నియంత్రణ కోల్పోయాడు. టన్నెల్ మలుపు వద్ద రోడ్డుపై బైక్ జారడంతో నిప్పురవ్వలు ఎగసిపడ్డాయి. ఈ ప్రమాదంలో అనికేత్ మెడ విరిగింది. దీంతో అతడు అక్కడికక్కడే మరణించాడు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. అనికేత్ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం మెడికల్ కాలేజీ హాస్పిటల్‌కు తరలించారు.మరోవైపు ఈ ప్రమాదకర స్టంట్‌కు ప్రయత్నించమని అనికేత్‌ను ప్రేరేపించిన వీడియోగ్రాఫర్‌ను ఈ కేసులో నిందితుడిగా పోలీసులు పేర్కొన్నారు. మొబైల్ ఫోన్‌లు, కెమెరా ఫుటేజ్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ స్టంట్‌కు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## దేశంలో ఏకంగా 22 ఫేక్ యూనివర్సిటీలు.. హెచ్చరించిన యూజీసీ




**ఢిల్లీ :**దేశంలో మొత్తం 22 ఫేక్ యూనివర్సిటీలు ఉన్నాయని 'యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ హెచ్చరించింది. ఢిల్లీలోని కోట్లా ముబారక్‌పూర్‌లోగల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ ఇంజినీరింగ్ సంస్థ విషయంలో యూజీసీ మరోసారి హెచ్చరికలు చేసింది. ఆ యూనివర్సిటీ అనుమతులు లేని డిగ్రీ కోర్సులను నిర్వహిస్తోందని పేర్కొంది. ఆ సంస్థ జారీచేసే డిగ్రీలకు ఎలాంటి విలువ లేదని తెలిపింది. అసలు ఈ విశ్వవిద్యాలయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన ఏ చట్టాలకు లోబడి ప్రారంభించలేదని యూజీసీ స్పష్టం చేసింది.యూజీసీ డేటా ప్రకారం దేశంలో 22 గుర్తింపులేని యూనివర్సిటీలను నిర్వహిస్తున్నారని తేలింది. వీటిల్లో 9 దేశ రాజధాని ఢిల్లీలో ఉన్నాయి. వాటిలో ఐదు ఉత్తర్‌ప్రదేశ్‌లో ఉండగా.. మిగిలినవి కేరళ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరిల్లో నిర్వహిస్తున్నట్లు యూజీసీ గణాంకాలు చెబుతున్నాయి. ఢిల్లీలోని విద్యార్థులను మాయచేసి ఈ విశ్వవిద్యాలయాలు ఆకర్షిస్తున్నాయి.తమ సంస్థలకు పేర్లుపెట్టే సమయంలో 'నేషనల్', టెక్నాలజీ, మేనేజ్‌మెంట్, ఇన్‌స్టిట్యూట్ వంటి పదాలు వాడుతున్నారు. ఇక యూపీలో విద్యాపథ్, పరిషద్, ఓపెన్ యూనివర్సిటీ లాంటి పదాలను వినియోగిస్తున్నారు. విద్యార్థులు ఏదైనా సంస్థలో చేరే సమయంలో దాని పేరు సెక్షన్ 2 (ఎఫ్) లేదా 3 కింద యూజీసీ గుర్తించిన జాబితాలో ఉందో లేదో చెక్ చేసుకోవాలి.ఇక ఏఐసీటీఈ, పీసీఐ, ఎన్ఎంసీ వంటి కౌన్సిల్స్ నుంచి ఆయా సంస్థల్లో ఏ కోర్సుల నిర్వహణకు అనుమతులు లభించాయో సరిచూసుకోవాలి.

## రూ.10 కోట్లు ఇవ్వకుంటే మీ కొడుకుని చంపేస్తాం.. బీజేపీ ఎంపీకి బెదిరింపు కాల్



**న్యూఢిల్లీ:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీ, లోక్‌సభలో ఆ పార్టీ చీఫ్ విప్ సంజయ్ జైశ్వాల్ గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు కాల్స్ వచ్చాయి. రూ.10 కోట్ల ఇవ్వకుంటే ఆయన కుమారుడిని చంపేస్తామని అజ్ఞాత వ్యక్తులు బెదిరించినట్టు పోలీసులు తెలిపారు.శుక్రవారం మధ్యాహ్నం కొద్దిపాటి వ్యవధిలోనే తనకు రెండు బెదిరింపు కాల్స్ వచ్చినట్టు సంజయ్ జైశ్వాల్ శనివారంనాడు ఫిర్యాదు చేశారని ఎస్‌డీపీఓ (బెట్టాయ్ టౌన్) వివేక్ దీప్ తెలిపారు. టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసి కాల్ చేసిన వ్యక్తిని ట్రాక్ చేస్తున్నట్టు చెప్పారు. కాల్ చేసిన వ్యక్తికి క్రిమినల్ ముఠాతో సంబంధం ఉన్నట్టు కనిపిస్తోందన్నారు.

## కాంకేర్ జిల్లాలో మరో 21 మంది మావోయిస్టుల లొంగుబాటు




మావోయిస్టు పార్టీకి ఎదురుదెబ్బ తగులుతున్నది. ఇటీవల పెద్ద ఎత్తున మావోయిస్టులు లొంగిపోతున్న విషయం తెలిసిందే. తాజాగా మరో 21 మంది మావోలు పోలీసుల ఎదుట లొంగిపోయారు. బస్తర్ రేంజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లొంగిపోయిన మావోయిస్టులు కేశ్‌కాల్ డివిజన్ కుమారి, కిస్కోడా ఏరియా కమిటీ మావోయిస్టులని.. లొంగిపోయిన వారిలో కేశ్‌కాల్ డివిజన్ కమిటీ కార్యదర్శి ముకేష్, నలుగురు డీవీసీఎంలు (డివిజన్ వైస్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ఏఎంసీ (ఏరియా కమిటీ సభ్యులు)లతో పాటు ఎనిమిది మంది పార్టీ సభ్యులు ఉన్నారని పోలీసు అధికారులు తెలిపారు. బస్తర్‌రేంజ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పీ సుందర్‌రాజ్ మాట్లాడుతూ.. మావోయిస్టులు తాము అనుసరిస్తున్న మార్గం వ్యర్థమని భావించి.. వారి జీవితాలను పునర్నిర్మించుకునేందుకు జనజీవన స్రవంతిలోకి తిరిగి రావాలని ఎంచుకున్నారన్నారు. ఆయుధాలను విడిచిపెట్టిన 21 మందిలో 13 మంది మహిళలు, ఎనిమిది మంది పురుషులు ఉన్నారన్నారు. వారంతా సాయుధ పోరాటాన్ని వీడి శాంతి, పురోగతి మార్గంలో వెళ్లాలనుకుం టున్నారని పోలీస్ అధికారి పేర్కొన్నారు.లొంగుబాటు సమయంలో మావోయిస్టులు 18 ఆయుధాలను అప్పగించారు. ఇందులో మూడు ఒకే 47 రైఫిల్స్, నాలుగు ఎస్ఎల్ఆర్‌లు, రెండు ఇన్సాస్ రైఫిల్స్, ఆరు 303 రైఫిల్స్, రెండు సింగిల్ షాట్ రైఫిల్స్, ఓ బీజీఎల్ (బారెల్ గ్రెనేడ్ లాంచర్) ఉన్నాయి. చట్టప్రకారం పునరావసం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు. లొంగుబాటు, పునరావాసానికి సంబంధించిన వివరాలన్నీ త్వరలోనే వివరిస్తామని ఐజీ సుందర్‌రాజ్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. ఇటీవల పెద్ద సంఖ్యలో మావోయిస్టులు అడవి మార్గాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలుస్తున్నారు. అక్టోబర్ మూడో వారంలో దాదాపు 238 మంది మావోయిస్టులు లొంగిపోచారు. 17న బస్తర్ జిల్లా ప్రధాన కార్యాలయం జగదల్‌పూర్‌లో అధికారుల ముందు లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యుడితో సహా దాదాపు 210 మంది మావోయిస్టులు లొంగిపోయిన విషయం తెలిసింది. రూ.9.18 కోట్ల రివార్డును ప్రకటించారు. లొంగిపోయిన సీనియర్ నేతల్లో కేంద్ర కమిటీ సభ్యుడు రూపేష్ అలియాస్ సతీశ్, భాస్కర్ అలియాస్ రాజ్‌మన్ మాండవి, రాణిత, రాజు సలాం, ధన్ను వెట్టి, అలియాస్ సంతు, నలుగురు సభ్యులు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ, ప్రాంతీయ కమిటీ సభ్యుడు రతన్ ఎలామ్ ఉన్నారు.

## ముప్పు నుంచి తప్పించుకునేందుకు వ్యక్తి యత్నం.. మట్టిచరియలు విరిగిపడటంతో మృతి




**తిరువనంతపురం:** మట్టిచరియలు విరిగిపడే ముప్పు నుంచి తప్పించుకునేందుకు ఒక వ్యక్తి ప్రయత్నించాడు. మరికొందరితోపాటు ఇళ్లను వీడి శిబిరానికి చేరుకున్నాడు. అయితే రాత్రి వేళ భార్యతో కలిసి ఇంటికి తిరిగి వెళ్లాడు. మట్టిచరియలు విరిగిపడటంతో అతడు మరణించాడు. కేరళలోని ఇడుక్కి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదిమలిలోని మన్నంకండంలో జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ హైవే కింద ఉన్న కొండ వాలులో ఒక నివాస కాలనీ ఉన్నది. తవ్వకాల వల్ల మట్టిచరియలు విరిగిపడే అవకాశం ఉండటంతో శనివారం సాయంత్రం 22 కుటుంబాలను ఆదిమలిలోని స్కూల్‌లో ఏర్పాటు చేసిన శిబిరానికి తరలించారు.కాగా, 48 ఏళ్ల బీజు కూడా తన ఇంటిని వీడి భార్య సంధ్యతో కలిసి ఆ శిబిరానికి వెళ్లాడు. అయితే అతడు భార్యతో కలిసి రాత్రి వేళ ఇంటికి తిరిగి వచ్చాడు. వారు ఆహారం వండుకున్నారు. రాత్రి 10.30 గంటల సమయంలో మట్టిచరియలు విరిగిపడ్డాయి. దీంతో బీజు ఇంటితో పాటు మరో ఎనిమిది ఇళ్లలు ధ్వంసమయ్యాయి.మరోవైపు ఇది తెలుసుకున్న స్థానికులు పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. దీంతో వారు అక్కడకు చేరుకున్నారు. ఇంటి శిథిలాల కింద చిక్కుకున్న బీజు, అతడి భార్య సంధ్యను రక్షించేందుకు రెస్క్యూ ఆపరేషన్ చేట్టారు. ఐదు గంటలు శ్రమించిన తర్వాత వారిని బయటకు తీశారు. ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బీజు మరణించాడు. అతడి భార్యను అలువాలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.కాగా, రహదారి విస్తరణ కోసం ఎలాంటి భద్రతా జాగ్రత్తలు లేకుండా మట్టిని తొలగిస్తున్నారని బాధిత కుటుంబంతోపాటు ఇండ్లు ధ్వంసమైన స్థానికులు ఆరోపించారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదాన్ని పరిగణనలోకి తీసుకోకుండా కొండ వాలును తొలగిస్తున్నారని విమర్శించారు. ఇండ్లు కోల్పోయిన తమకు ప్రభుత్వం పునరావాస చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## మీ అమ్మ మనతో కలిసి ఉండటానికి వీల్లేదు.. భార్య వేధింపులతో భర్త ఆత్మహత్య



**న్యూఢిల్లీ :** మీ అమ్మ మనతో కలిసి ఉండటానికి వీల్లేదు అని భార్య వేధింపులకు గురి చేసింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన హర్యానాలోని ఫరీదాబాద్‌లో శనివారం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌కు చెందిన యోగేశ్ కుమార్‌కు నెహా రావత్ అనే మహిళతో తొమ్మిదేండ్ల క్రితం వివాహమైంది. వీరికి ఆరేళ్ల పాప ఉంది. యోగేశ్ కుమార్ వృత్తిరీత్యా రేడియోథెరపిస్ట్. కాగా గురుగ్రామ్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో పని చేస్తున్నాడు. నేహా రావత్ ప్రయివేటు ఉద్యోగి.ఇక పెళ్లైనప్పటి నుంచి ఈ దంపతులిద్దరూ నోయిడాలో నివాసం ఉంటున్నారు. అయితే ఇద్దరూ ఉద్యోగస్తులు కావడంతో.. బిడ్డ ఆలనాపాలనా చూసుకనేందుకు యోగేశ్ తన తల్లిని నోయిడాకు పిలిపించాడు. ఆమె రావడం నేహా రావత్‌కు ఇష్టం లేదు. దీంతో దంపతుల మధ్య వివాదాలు మొదలయ్యాయి.ఈ క్రమంలో ఆరు నెలల క్రితం యోగేశ్ ఫరీదాబాద్‌లోని సెక్టార్ 87లోని పియరల్ సొసైటీకి తన బిడ్డతో కలిసి షిఫ్ట్ అయ్యాడు. నోయిడా నుంచి నేహా వచ్చేందుకు అంగీకరించలేదు. మళ్లీ తన బిడ్డ కోసం తల్లిని పిలిపించాడు. ఇక నెల రోజుల క్రితం నేహానే.. యోగేశ్ నివాసం ఉంటున్న పియరల్ సొసైటీకి వచ్చింది. తమ వద్ద మీ అమ్మ ఉండటానికి వీల్లేదు.. గ్వాలియర్ పంపించేయ్.. అప్పుడే నీతో ఉంటాను అని తెగేసి చెప్పింది నేహా.గురువారం నాడు తన భార్యతో కలిసి యోగేశ్ గ్వాలియర్ వెళ్లాడు. తిరిగి ఫరీదాబాద్ చేరుకునే క్రమంలో భార్యను నోయిడాలో వదిలిపెట్టాడు. యోగేశ్ ఒక్కడే పియరల్ సొసైటీకి చేరుకున్నాడు. తాను నివాసం ఉంటున్న 15వ అంతస్తు నుంచి దూకి యోగేశ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు.యోగేశ్ బంధువు ప్రకాశ్ సింగ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నేహా రావత్‌తో పాటు ఆమె తల్లిదండ్రులు శాంతి రావత్, వీర్ సింగ్ రావత్, సోదరులు అశిష్ రావత్, అమిత్ రావత్ వేధింపుల వల్లే యోగేశ్ ఆత్మహత్య చేసుకున్నాడని ప్రకాశ్ సింగ్ తన పేర్కొన్నాడు.

## ఢిల్లీ ఎయిర్‌పోర్టు టీ2 టర్మినల్ నుంచి ఎయిర్ ఇండియా డొమెస్టిక్ ఫ్లైట్‌ల రాకపోకలు




**ఢిల్లీ :** ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో టర్మినల్ విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఎయిర్ ఇండియా కీలక ప్రకటన చేసింది. తన టర్మినల్ ప్లాన్‌లో స్వల్ప మార్పులు జరిగినట్టు తెలిపింది. ఎయిర్ ఇండియాకు చెందిన 60 డొమెస్టిక్ ఫ్లైట్స్ రాకపోకలు మూడవ టర్మినల్‌కు బదులు రెండవ టర్మినల్ నుంచి జరుగుతాయని తెలిపింది. విగతా డొమెట్సిక్ ఫ్లైట్స్ యథావిధిగా టర్మినల్-3 నుంచి రాకపోకలు నిర్వహిస్తాయని పేర్కొంది. ఇక ఇంటర్నేషనల్ ఫ్లైట్స్ ఎప్పటిలాగే మూడవ టర్మినల్ నుంచి బయలుదేరతాయి. మూడో టర్మినల్ విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ప్రయాణికుల సౌలభ్యం కోసం ఎయిర్ ఇండియా ఈ మార్పులు చేసింది. టర్మినల్స్ మధ్య రాకపోకల కోసం ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొంది.ఎయిర్ ఇండియా ప్రకటన ప్రకారం, ఒకటితో మొదలయ్యే(ఉదాహరణకు నెంబర్లు ఉన్న డొమెస్టిక్ ఫ్లైట్స్ రాకపోకలు టర్మినల్-2 నుంచి జరుగుతాయి. ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి బగ్గీ రైడ్స్ కూడా అందుబాటులో ఉంటాయి. ఇక నిర్వహణ పనుల కారణంగా రెండవ టర్మినల్‌లో తాత్కాలికంగా నిలిచిపోయిన కార్యకలాపాలు నేటి నుంచి మొదలయ్యాయి. దీంతో, అన్ని టర్మినల్స్ అందుబాటులోకి వచ్చినట్టైంది. ఈ మేరకు ఫ్లైట్ నెంబర్స్ ప్లాన్‌లో కూడా మార్పులు జరిగాయి. ముఖ్యంగా ఎయిర్‌పోర్టు కార్యకలాపాలు మరింత సరళతరం చేసేందుకు, ప్రయాణికులకు జర్నీలు మరింత సౌకర్యవంతంగా ఉండేందుకు ఈ మార్పులు చేస్తున్నారు.

## పడక సుఖం కోసం పాపం.. స్తంభానికి కట్టి కర్రలతో కొట్టి చంపేశారు



**కర్ణాటక :**వివాహేతర సంబంధం అనుమానంతో మహారాష్ట్రకు చెందిన 27 ఏళ్ల వ్యక్తిని కర్ణాటకలోని బీదర్ జిల్లాలో కొట్టి చంపినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ దాడికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వివాహేతర సంబంధం అనుమానంతో జరిగిన దారుణ హత్య దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. మహారాష్ట్రకు చెందిన 27 ఏళ్ల యువకుడిని స్తంభానికి కట్టేసి కర్రలతో కొట్టి చంపారు. ఈ దాడికి సంబంధించిన వీడియో వైరల్ కావడంతో పోలీసులు వేగంగా స్పందించి నిందితులను అరెస్టు చేశారు.తాగి బండి నడిపేవాళ్లు.. ఉగ్రవాదులు, మానవబాంబులు: డ్రంకన్ డ్రైవ్ లో దొరికారో..మరణించిన యువకుడిని మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా గౌనగావ్ గ్రామానికి చెందిన విషు (%ఎఅంష్ట్రబ%)గా గుర్తించారు. విషును కొట్టిన నిందితులు, అతనికి వివాహేతర సంబంధం ఉన్న మహిళ పూజ కుటుంబ సభ్యులు కావడం గమనార్హం. నిందితులను పోలీసులు అరెస్టు చేశారు.కర్ణాటకలోని బీదర్ జిల్లాలోని చింతకి పోలీస్ స్టేషన్‌లో దాఖలైన ఎఫ్ఐఆర్ ప్రకారం.. ఓ వ్యక్తిని స్తంభానికి కట్టేసి కొడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నప్పుడు విషు అనేక గాయాలతో అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. అతన్ని మొదట చింతకి ప్రభుత్వ ఆసుపత్రికి ఆ తర్వాత బీదర్ %దీ=×మీా% ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించాడు. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో విషు తల్లి లక్ష్మి మాట్లాడుతూ.. తన కుమారుడు దాదాపు ఒక సంవత్సరం పాటు పూజ అనే వివాహిత, పిల్లలు ఉన్న మహిళతో సంబంధంలో ఉన్నాడని తెలిపింది. పూజ తన భర్తను విడిచిపెట్టి విషుతో కలిసి జీవించడానికి వచ్చిందని, ఈ విషయం ఆమె కుటుంబ సభ్యులకు కూడా తెలుసని లక్ష్మి పేర్కొంది. అయితే మూడు నెలల క్రితం పూజ తన తల్లిదండ్రుల ఇంటికి తిరిగి వెళ్లి, నాగనపల్లిలో ఉంటోంది.లక్ష్మి చెప్పిన వివరాల ప్రకారం.. మంగళవారం తన కుమారుడు పూజను కలవడానికి ఇద్దరు స్నేహితులతో కలిసి నాగనపల్లికి వెళ్లాడు. అక్కడ హనుమాన్ దేవాలయం వద్ద ఉన్నప్పుడు పూజ తండ్రి అశోక్, సోదరుడు గజానన్ విషును అడ్డుకున్నారు. పూజతో సంబంధం పెట్టుకున్నందుకు అతన్ని నిలదీశారు. అనంతరం

# పురుషసింహ సంకర రూపమే పురుష మృగం



**వల్లూరు అక్టోబర్ 26:** మండలంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన దక్షిణ కాశీ,పంచనదీ క్షేత్రం పుష్పగిరి శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ గోడపై, శ్రీ వైద్యనాథ స్వామి ఆలయ స్తంభంపై పురుష మృగం (పురుషుని తల సింహ%శీ% లేదా పులి శరీరభాగంతో కలగలిసి ఏర్పడిన రూపం కుడ్య శిల్పం బహుచిత్రంగా ఉందని రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ అన్నారు. మహాభారతం లోని పురుష మృగ కథ ప్రకారం యుధిష్టరుడు ఒక యజ్ఞం చేయటానికి పురుష మృగం తీసుకొని రమ్మని భీమునికి పురమాయించాడని తెలిపారు. అడవి మధ్యలో పురుష మృగాన్ని భీముడు గుర్తించాడు. ఆసమయంలో పురుష మృగం భీమునితో నీవు నన్ను పరుగులో ఓడించ గలిగితే నీతో నేను వస్తానని పందెం పెట్టుకుంటారని చెప్పారు. హస్తినాపురం నగరానికి నేను ముందు వెళ్తే భీమా నీవు నా బానిస అవుతావని పురుష మృగం చెప్తాడని వివరించారు. ఒకవేళ నేను ఓడిపోతే భీమా నీవు ఏమి చెప్పినా నేను చేస్తానంటారని తెలిపారు.భీముడు దానికి ఒప్పుకొని పరుగెత్తడంప్రారంభించాడని చెప్పారు. భీముడు హస్తినలో కాలు పెట్టగానే ఆ కాలును పురుష మృగం పట్టుకొని నేను విజయం సాధించానని, భీమా నీవు ప్రస్తుతం నా బానిసవని ప్రకటిస్తాడని వివరించారు. భీముడు దీనికి అంగీకరించలేదన్నారు. పురుష మృగం యుధిష్టరన్ని తీర్పు చెప్పమన్నాడనితెలిపారు.యుధిష్టరుడు నా తమ్ముడిని రెండు సమాన భాగాలుగా చీల్చి నీవు పట్టుకున్న కాలి భాగం నీకు మరొక భాగం నాకనిచెప్పారన్నారు. తన తమ్ముణ్ణి చంపటానికి వెనకాడని యుధిష్ఠిరుని తీర్పుకు మెచ్చుకొని భీముని వదులుతానని చెప్పి , పురుష మృగం యుధిష్టరుడు చేసే యజ్ఞానికి వస్తాదని వివరించారు. యజ్ఞం విజయవంతం అవటంతో తిరిగి పురుషమృగం అడవికి చేరుకుంటాడని తెలిపారు. ఈ కుడ్య శిల్పంలో సగభాగం మనిషి రూపం మిగిలిన సగభాగం సింహం లేదా పులి శరీర భాగంతో చిత్రీకరించారని తెలిపారు. తల పైన ఒక కిరీటాన్ని,చెవులకు పెద్ద లోలాకులు, పొడవాటి గడ్డాన్ని సుందరంగా చెక్కారని, ఇది ఆనాటి శిల్ప కళా నైపుణ్యానికి ఇది నిదర్శనమన్నారు. మిగిలిన శరీర భాగం లో ముందరికి కాళ్లలో ఎడమ కాలు పైకి ఎత్తి కుడికాలు క్రిందికి దించినట్లుగా, వెనుక కాళ్లలో ఎడమ కాలు కొద్దిగా ఉంచినట్లుగా కుడికాలు నిటారుగా ఉన్నట్లుగా చిత్రీకరించారని వెల్లడించారు.

# చింతకొమ్మదిన్నె మండలంలో ఉచిత వైద్య శిబిరాలు



**చింతకొమ్మదిన్నె** నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం మండలంలోని ఇప్పెంట హరిజనవాడ, రసూల్ పల్లి హరిజనవాడ, పబ్బాపురం హరిజనవాడ, బుగ్గలపల్లె హరిజనవాడ గ్రామాల్లో గవర్నమెంట్ డాక్టర్ల చేత ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించబడ్డాయి. ఈ శిబిరాలలో ప్రాథమిక వైద్య పరీక్షలతో పాటు దగ్గు, జలుబు, జ్వరం, వాంతులు, విరేచనాలు వంటి సాధారణ వ్యాధులకు మందులు పంపిణీ చేశారు. అలాగే డెంగ్యూ, మలేరియా వంటి రక్తపరీక్షలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమం వలన దాదాపు 15 గ్రామాల ప్రజలు లబ్ధి పొందారు. పెద్ద ఆసుపత్రులకు వెళ్లలేని గ్రామీణులు ఇలాంటి శిబిరాలు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. నెలకోసారి ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తే గ్రామస్థులకు ఎంతో మేలు జరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. బుగ్గలపల్లెలో జరిగిన ఈ కార్యక్రమంలో బుగ్గలపల్లె కిరణ్ కుమార్ రెడ్డి, మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎదురూరు బాబు, గూడ ప్రసాద్ రెడ్డి, సర్పంచ్ గంపల నాగముని, ఎదురూరు వెంకటసుబ్బయ్య, గుడిసె రవి, బిట్టి వెంకటేష్, వి.ఆర్.ఓ లక్ష్మీకాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా నకిలీ మద్యాన్ని అరికట్టవచ్చు

### : ఎన్ఎండి ఫయాజ్



**గోస్పాడు అక్టోబర్ 26:** మద్యం కొనుగోలులో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి నిజమైన బ్రాండ్, దుకాణం వివరాలు, మద్యం పూర్తి వివరాలను తప్పనిసరిగా తెలుసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ప్రజలకు సూచించారు.టీడీపీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఎన్ఎండి ఫయాజ్ ఆదివారం గోస్పాడు లోని లక్ష్మీ వైన్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడి మద్యం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫయాజ్ మాట్లాడుతూ ప్రజలంతా క్యూఆర్ కోడ్ ను స్కానింగ్ చేయడం ద్వారా ఏది నకిలీ మద్యం, ఏది మంచి మద్యం అనే తేడాను గుర్తించాలని కోరారు. ఈ క్యూఆర్ కోడ్ విధానం ద్వారా నకిలీ మద్యం అమ్మకాలను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. క్యూఆర్ కోడ్ లేని లేదా నకిలీ మద్యం కనిపించిన వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని ఫయాజ్ తెలిపారు. అక్రమంగా తయారు చేసిన మద్యం సేవించడం వల్ల తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో పాటు ప్రాణాపాయాలు కూడా సంభవించే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. అలాగే, అనుమానాస్పద మద్యాన్ని నివారించడానికి ఉద్దేశించిన "%స్రూ యాప్‌ను ప్రతి ఒక్కరూ ఉపయోగించాలని ఎన్ఎండి ఫయాజ్ కోరారు. ప్రజలందరూ ఆరోగ్యంగా, భద్రంగా ఉండాలంటే ఈ యాప్‌ను తప్పకుండా వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , కేవీల్ దీపక్ రెడ్డి , సర్పంచ్ బాలన్న , రంగ శేఖర్ రెడ్డి , కామిని మల్లికార్జున , ప్రసాద్ రెడ్డి , మనోజ్ తదితరులు పాల్గొన్నారు

# డి.నేలటూరులో మహిళ మృతి

## - పరామర్శించిన ఎమ్మెల్యే,మున్సిపల్ చైర్మన్



**బ్రహ్మంగారిమఠం అక్టోబర్ 26:-**మండలంలోని డి.నేలటూరు గ్రామంలో వివాహిత మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంతో మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాంరెడ్డి,బద్వేల్ మున్సిపల్ చైర్మన్ వాకమలం రాజగోపాల్ రెడ్డి ఆదివారం నాడు పరామర్శించారు.మృతి చెందిన మహిళ నేలటూరు సర్పంచ్ సుబ్బరామిరెడ్డి కూతురు అకాల మరణం చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# మొంథా తుఫాన్ ఎదుర్కొనేందుకు అధికారులు పూర్తి సన్నద్ధంగా ఉండండి

### - కడప జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్



**కడప బ్యూరో అక్టోబర్ 26 :** మొంథా తుఫాన్ విపత్తు నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 27,28 వ తేదీలలో భారీ వర్షాలు కురువనున్నాయని తుఫాన్ ను ఎదుర్కొనేందుకు అధికారులు పూర్తి సన్నద్ధంగా ఉండాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. "మొంథా"తుఫాన్ ను ఎదుర్కొనేందుకు తీసుకుంటున్న చర్యలపై జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మండల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ "మొంథా" తుఫాన్ ప్రభావం జిల్లాకు కూడా తగిలే ప్రభావం ఉన్నందున అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. ఎలాంటి పరిస్థితులనైనా సమర్థ వంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నదన్నారు. ఈనెల 27, 28వ తేదీలలో రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో భారీ వర్షాలు నేపథ్యంలో సమర్థవంతంగా విపత్తు నుఎదుర్కొనేందుకు వివిధ శాఖల వారీ గారూపొందించుకున్న కార్యాచరణ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేసే దిశగా పని చేయాలన్నారు." మొంథా" తుఫాన్ ప్రభావం వల్ల జిల్లా లో ఎక్కడా కూడా ప్రాణ నష్టం, పశు నష్టం, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండలాల ప్రత్యేక అధికారులు మండల స్థాయి లోని అధికారులను సమన్వయం చేసుకొని లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాలలో అవసరమైన అన్ని చర్యలు చేపట్టే విషయంలో ఆర్డీఓ పూర్తి స్థాయి లో పర్యవేక్షించాలన్నారు. గుర్తించిన పునవాస కేంద్రాలలో మౌలిక వసతులు, త్రాగు నీరు,ఆహార సరఫరా, విద్యుత్,వైద్య సేవలు అందించాలన్నారు. ప్రమాదకర స్థాయిలో వాగులు,వంకలు పొంగే ప్రాంతాల వైపు ప్రజలు వెళ్ల కుండా సిబ్బంది ముందస్తు చర్యలు తీసుకోవాలనన్నారు. అలాగే ఎఫెక్ట్ ఏరియాలలో ఉన్న ప్రెగ్నెంట్ మహిళలు, హెల్త్ సమస్యలు ఉన్న వృద్ధులను ముందస్తు చర్యల్లో భాగంగా సురక్షిత ప్రాంతాలకు చేర్చాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖాధికారులు, సిబ్బంది 24 గంటలు వైద్య సేవలు అందించేందుకు పూర్తి స్థాయిలో సన్నద్ధం గా ఉండాలనన్నారు. ఈ విపత్తు నేపథ్యం లో పూర్తి స్థాయి లో జిల్లా యంత్రాంగం పూర్తి సన్నద్ధం గా ఉంటూ జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ప్రతి అధికారి,సిబ్బంది సమష్టి కృషితో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. భారీ వర్షాల వలన అన్ని గ్రామాల్లో మంచినీరు, పారిశుధ్యంపై జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపాలిటీల్లో మున్సిపల్ కమీషనర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వాగులు, వంకలు ఒడ్డున ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తంగా చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పంటలను కాపాడుకునే చర్యలతో పాటు. చేతికందిన పంట దాన్యాన్ని గోడౌన్ లలో భద్రపరుచుకోవాలనాన్రు. పశుసంపదను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు ఆయా మండల తహశీల్దార్లు, ఎంపీడీవోలు లతో పాటు సంబందిత శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బందిని తుఫాను సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలన్నారు. పీఆర్, ఆర్ %డ% బి, గ్రామీణ నీటి పారుదల శాఖ, ట్రాన్స్కో, రెవిన్యూ, వ్యవసాయ సంబందిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అత్యవసర సహాయ చర్యలను అందించేందుకు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంతో పాటు కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవో కార్యాలయాల్లో 24ఐ 7 పని చేసేలా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటుచేయడమైనదన్నారు.

జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, కడప కంట్రోల్ రూమ్ : 08562 – 246344, ఆర్డీవో కార్యాలయం, కడప : 08562 – 295990, ఆర్డీవో కార్యాలయం, జమ్మలమడుగు : 95028 36762, ఆర్డీవో కార్యాలయం, బద్వేలు : 6301432849, ఆర్డీవో కార్యాలయం, పులివెందుల : 8919134718, ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, మండల స్పెషల్ అధికారులు, తహశీల్దారులు కమిషనర్లు, కలెక్టరేట్ అధికారులు, పాల్గొన్నారు.

# నాలుగు రోడ్ల కూడలిలో రోడ్డు సమస్య పరిష్కారం



**మైదుకూరు అక్టోబర్ 26:** రాయలసీమలో ప్రముఖ కూడలి అయిన మైదుకూరు నాలుగు రోడ్ల కూడలిలో సంవత్స రాల తరబడి ప్రజలు రోడ్డు గుంతలతో ఇబ్బం దులు ఎదుర్కొంటుంటే సమస్య పరిష్కరించమని రైతు సేవా సమితి మున్సిపల్ అధికారులకు మీడి యా ద్వారా జిల్లా రాష్ట్ర స్థాయి అధికారులకు తెలియజేసిన సమస్యను పరిష్కరించకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేసి, ఈరోజు సిమెంట్ తో రోడ్డు గుంతను పూర్చివేసి సమస్య పరిష్కారానికి కృషి చేసిన మైదుకూరు నియోజకవర్గ అధికారులకు, పాలకులకు సామాజిక ఉద్యమ కార్యకర్తగా రైతు సేవాసమితి కడప జిల్లా అధ్యక్షుడిగా, మైదుకూరు నియోజకవర్గ పౌరుడిగా ఏవి.రమణ వందనాలు తెలిపారు.

# మృత దేహాలను బంధువులకు అప్పగింత





**కర్నూలు, అక్టోబరు, 26** కర్నూలు సమీపంలో చిన్నటేకూరులో ఇటీవలి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో మరణించిన వారి డిఎన్ఏ పరీక్షలు పూర్తయ్యాక, గుర్తింపు నిర్ధారణ అయిన అనంతరం సంబంధిత బాధిత కుటుంబాలకు మృతదేహాలను జిల్లా అధికారులు ఆదివారం అప్పగించారు. వారి స్వగృహాలకు అంబులెన్స్ లో పంపించేలా ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు.

# భార్యతో కోట్లాడి నదిలో దూకిన భర్త

**సిద్ధవటం అక్టోబర్ 26**: అట్లూరు మండలం గాండ్లపల్లి గ్రామం నివాసి అయిన వెంకట సుబ్బయ్య అనే అతను బెల్దారి పనులు చేసుకుంటూ జీవనము సాగిస్తున్నాడు. ఇతనికి 2014 వ సంవత్సరములో సిద్ధవటం మండలం, జ్యోతి గ్రామానికి చెందిన భాగ్యమ్మ తో వివాహము అయినది. వీరికి ఒక కొడుకు. అయితే వెంకట సుబ్బయ్య ప్రతి రోజు మద్యం సేవిస్తూ ఉండే వాడు. తన భార్య మద్యం సేవించ వద్దు అని ఎంత చెప్పినా వినేవాడు కాదు. శనివారం సాయంత్రం మద్యం సేవించి తన ఇంటికి వెళ్ళగా, తన భార్య భాగ్యమ్మ రోజులాగే మద్యం సేవించి వచ్చినందుకు ఎందుకు తాగేవు అని అడిగినది. అందుకు వెంకట సుబ్బయ్య తన భార్య తో గొడవ పడి అక్కడే మద్యం తాగి, సిద్ధవటం నందు గల పెన్నా నది బ్రిడ్జి వద్దకు వచ్చి అక్కడ బ్రిడ్జి పై నుండి నీటిలోకి దూకినాడు. అంతట నీటిలో దూకిన తరువాత బయపడి కాపాడండి అంటూ గట్టిగా కేకలు వేస్తూ ఉండినాడు. సిద్ధవటం గ్రామస్తుల ద్వారా సమాచారం అందుకున్న సిద్ధవటం పోలిస్ వారు ఎస్ ఐ సిబ్బందితో వచ్చి , సిద్ధవటం గ్రామానికి చెందిన గజ ఈత గాళ్ళ సహాయంతో పెన్నా నది బ్రిడ్జి కి దగ్గరలో ఉన్న కంప చెట్ల కు చిక్కుకొని ఉన్న వెంకట సుబ్బయ్య ను కాపాడి పెన్నా నది లో నుండి బయటకు తీసుకొని రావడం జరిగినది. అంతట నీటిలో దూకడం వలన రాళ్ళకు తగిలి గాయపడిన వెంకట సుబ్బయ్య ను సిద్ధవటం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికితచేర్పించారు.

# వన్య ప్రాణుల మాంసం అమ్మరాదు, కొనరాదు




**మహానంది అక్టోబర్ 26**

నంద్యాల జిల్లా మహానంది లో ఫారెస్ట్ శాఖ అధికారులు అనుమానితుల ఇళ్లలో ఆదివారం తనిఖీలు చేపట్టారు. వన్యప్రాణుల సంరక్షణలో భాగంగా ఈ తనిఖీలు చేపట్టినట్టు తెలుస్తుంది. వన్యప్రాణులను వేటాడి , ఉచ్చులు వేసి వధించి వాటి మాంసాన్ని క్రయవిక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినవస్తుండడంతో ఫారెస్ట్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పలువురి అనుమానిత ల ఇళ్లలో సోదాలు చేపట్టినట్లు డిఆర్ఓ హైమావతి పేర్కొన్నారు. మన్యప్రాణులను వేటాడి లేదా ఉచ్చులు వేసి చంపి వాటి మాంసాన్ని విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. వన్యప్రాణుల సంరక్షణ మన అందరి బాధ్యత అన్నారు. ఈ తనిఖీల్లో మొబైల్ పార్టీ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నాగేంద్ర ఎఫ్ బి ఓ ప్రతాప్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం



**ఆత్మకూరు అక్టోబర్ 26:** దళిత గిరిజన సంఘాల జేఏసీ ఆత్మకూరు మండల అధ్యక్షుడు కప్పల వెంగళరావు రోడ్డు ప్రమాదానానికి గుర్రై కాలు కట్ చేయాలని డాక్టర్లు చెప్పడంతో ఏం చేయాలో తెలియక దళిత గిరిజన సంఘాల జేఏసీ చైర్మన్ అయిన దేవరకొండ సుధీర్ బాబు దగ్గరికి వచ్చి సహాయం చేయమని అడగగా వెంటనే స్పందించి చికిత్స చేయించుకోమని 25 వేల రూపా యలు ఆర్థిక సాయం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే కాకుండా దేవరకొండ సూరి బాబు ఎవరికి ఏ ఆపద వచ్చినా దళిత గిరిజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నేను సాయం చేయ డానికి ముందున్నానని చెప్పడం మాకు చాలా సంతోషకరంగా ఉందన్నారు . కార్యక్రమంలో దళిత సంఘాల జేఏసీ ఫౌండర్ పాలకీర్తి రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సముద్రాల దావీదు, పాల్గొన్నారు

## సోమాజిగూడలో చికిత్స పొందుతున్న సౌత్ ఈస్ట్ జోన్ ఎస్. చైతన్య కుమార్, ఐపీఎస్ పరామర్శ





**హైదరాబాద్, అక్టోబర్ 26, 2025:** ఛాదర్‌ఘాట్ విక్టోరియా ప్లే గ్రౌండ్‌లో జరిగిన సంఘటనలో గాయపడి, సోమాజిగూడలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సౌత్ ఈస్ట్ జోన్ ఎస్. చైతన్య కుమార్, ఐపీఎస్, మరియు ఆయన గన్ మెన్ వీఎస్ఎన్ మూర్తిలను ప్రముఖులు పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని పరామర్శించిన వ్యక్తులు వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం చికిత్స పొందుతున్న ఎస్. చైతన్య కుమార్, ఐపీఎస్ మరియు ఆయన గన్ మెన్ వీఎస్ఎన్ మూర్తిల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడానికి వెళ్లిన పరామర్శకులు.. వారి ఆరోగ్యం నిలకడగా ఉందని, త్వరలోనే వారు కోలుకోవాలని ఆకాంక్షించారు. మెరుగైన చికిత్స అందించాలని ఆసుపత్రి వైద్యులకు సూచించడం జరిగింది.ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో తెలుస్తాయని భావిస్తున్నారు. ఈ సందర్భంగా గాయపడిన ఇరువురూ త్వరగా కోలుకోవాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు.

## నేడు వెల్దుర్తికి సీఎం చంద్రబాబు, లోకేష్ రాక..!



**పల్నాడు జిల్లా ప్రతినిధి:** మండల కేంద్రంలో సోమవారం అంగరంగ వైభవంగా జరగనున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడు గౌతమ్ రెడ్డి వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి లోకేష్ లు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా స్థానిక టీటీడీ కళ్యాణ మండపం ఎదురు దాదాపు 10 ఎకరాల్లో పార్టీ శ్రేణులు, అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. హెలిప్యాడ్, రిసెప్షన్ స్టేజ్,ఫుడ్ కౌంటర్ వంటి పలు ముందస్తు ఏర్పాట్లను ఎమ్మెల్యే జూలకంటి పర్యవేక్షించారు.

## మంతా తుఫాన్ నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కారంపూడి తహసీల్దార్



**పల్నాడు జిల్లా ప్రతినిధి:**-మంతా తుఫాన్ (బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం) కారణంగా రానున్న నాలుగు రోజులు( ది.27.10.2025 నుండి 29.10.2025)ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో పల్నాడు జిల్లా కూడా ఆరంజ్ జోన్లో ఉన్నట్లు ప్రకటించబడినందున శ్రీయుత జిల్లా కలెక్టర్ పల్నాడు వారి ఆదేశములు మరియు భారత వాతావరణ శాఖ వారి హెచ్చరికలు అనుసరించి, కారంపూడి మండల పరిధిలోని పట్టణ మరియు గ్రామముల పరిధిలోని ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండేందుకు, లోతట్టు ప్రాంతాలు, వాగులు, గుంటలు వర్షాలకు నిండి పొంగే అవకాశం ఉన్నందున అవగాహన కల్పించుట మరియు ఎలక్ట్రికల్ పోల్స్ కు వర్షం టైం లో తాకకుండా ఉండుట గ్రామ సచివాలయ సిబ్బంది ల ద్వారా అవగాహన కల్పించుట కావున మండలంలోని ప్రజలు అవసరమైతేనే తప్ప ఇల్లల్లో నుండి బయటకు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా లోతట్టు ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాలకు తరలించుట ,సురక్షితముగా ఉండవలసిందిగా తెలియజేస్తున్నారు. తహసీల్దార్ వారి కార్యాలయము, కారంపూడి నందు మండల తుఫాన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనది. కంట్రోల్ రూమ్ కాంటాక్ట్ నెంబర్: **7093004566** ఏర్పాటు చేయడమైనది.

## రెడ్డి కమ్యూనిటీ జాతీయ సలహాదారుగా డాక్టర్ కుంచం



**ప్రొద్దుటూరు అక్టోబర్ 25:** రెడ్డి జాతి శ్రేయస్సు, ఐక్యత కోసం పాటు పడినందుకు రెడ్డి కమ్యూనిటీ జాతీయ సలహాదారుగా డాక్టర్ కుంచం వెంకట సుబ్బారెడ్డి ని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కుంచం వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ రెడ్డి కమ్యూనిటీ డెవలమెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్రరెడ్డి ఆదేశాల మేరకు కమిటీ నుండి పూర్తి నమ్మకంతో, రెడ్డి కమ్యూనిటి డెవలప్మెంట్ సొసైటీ నియమ నిబంధనలను అనుసరించి, క్రమశిక్షణతో అన్ని రెడ్డి సంఘాలను సమన్వయంతో, రెడ్ల సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండి, రెడ్ల ఐక్యతకు, రెడ్ల సమస్యలకు పరిష్కారం దిశగా, నిస్వార్థంగా కృషి చేస్తానని తెలిపారు. నా పై అత్యంత నమ్మకంతో నాకు అప్పగించిన ఈ బాధ్యతను, బాధ్యతాయుతంగా నిర్వహించగలనని పేర్కొన్నారు.

## చెంచయ్యగారిపల్లెలో ప్రధమ చికిత్స కేంద్రానికి సీజ్ చేసిన డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ



**బ్రహ్మంగారిమఠం అక్టోబర్ 26:-** మండలం లోని మల్లేపల్లె సచివాలయం పరిధిలో ఉన్న చెంచయ్యగారిపల్లిలో రఫా ప్రధమ చికిత్స కేంద్రాన్ని ఆదివారం డిప్యూటీ డి.ఎం.అండ్.హెచ్.ఓ. వి.మల్లేష్ తనిఖీ చేసి సీజ్ చేయడం జరిగింది.అందులో ఆంటిబయాటిక్స్ మరియు సెలైన్ బాటిల్స్ వాడినట్లు రుజువు అయింది.వెంటనే డిప్యూటీ డిఎం అండ్.హెచ్.ఓ డాక్టర్ వి.మల్లేష్ ఈ ప్రధమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో బి.మఠం వీరనారాయణరెడ్డి,హెల్త్ సూపర్వేజర్స్ .ప్రసాద్, ఎం. శివగంగరాజు ,డి.వెంకటేశ్వర్లు ,పోలీస్ కానిస్టేబుల్స్ ఎస్.ఓబులేసు, పాల్గొన్నారు.

# నిధుల కొరత ,సిబ్బంది కొరత ,ప్రణాళిక లోపం వల్ల రాష్ట్రంలో నత్తనడక సాగుతున్న సాగునీటి ప్రాజెక్టులు

### - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

**వేంపల్లి** నిధుల కొరత, సిబ్బంది కొరత, ప్రణాళిక లోపం, ప్రాధాన్యత క్రమం లేకపోవడం వల్ల రాష్ట్రంలో అనేక దశాబ్దాలుగా సాగునీటి ప్రాజెక్టులు నత్తనడక సాగుతున్నాయని ,డబ్బు ఖర్చయినప్పటికీ ఫలాలు రైతులకు ,ప్రజలకు అందడం లేదని రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు.ఆదివారం కడప ప్రెస్ క్లబ్ లో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అధ్యక్షతన రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల పై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో తులసి రెడ్డి తో పాటు సాగునీటి ప్రాజెక్టుల విశ్లేషకులు టి లక్ష్మీనారాయణ ,విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబి వెంకటేశ్వరరావు ,రైతు సేవా సంస్థ అధ్యక్షులు అక్కినేని భవాని ప్రసాద్ ,సెంటర్ ఫర్ లిబర్టీ అధ్యక్షులు నల్లమోతు చక్రవర్తి లతోపాటు వివిధ పార్టీల, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాలేరు నగిరి సుజల స్రవంతి ప్రాజెక్టు కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు ఎంతో ముఖ్యమైనదని ,రెండు లక్షల 72 వేల ఎకరాలకు సాగునీటిని అందించే విధంగా, ఐదు లక్షల మందికి త్రాగునీరు అందించే విధంగా 1988లో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగిందని అన్నారు. ఇప్పటివరకు ఈ ప్రాజెక్టుపై 7,457 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. కానీ 37 సంవత్సరాలైనా ఇప్పటివరకు ఒక ఎకరాకు కూడా నీరు అందడం లేదు. కేవలం 1500 ఎకరాలకు ఇరిగేషన్ పొటెన్షియల్ మాత్రం కల్పించడం జరిగింది. ఇంకా ఫేస్ 1 పనులే పూర్తికాలేదు. ఫేస్ టు కింద ఒకటి, రెండు ,మూడు ప్యాకేజీల్లో 63.5 6% పనులు కాగా ప్యాకేజీ 4 నుండి 14 వరకు ప్రారంభమే కాలేదు.అదేవిధంగా కర్నూలు కడప, నెల్లూరు చిత్తూరు జిల్లాలలో ఐదు లక్షల ,75 వేల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా 1983లో తెలుగు గంగ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగింది. 42 సంవత్సరాలైనా ఇప్పటివరకు కేవలం 96, 485 ఎకరాలకు మాత్రమే ఇరిగేషన్ పొటెన్షియల్ కల్పించడం జరిగింది. ఇదే పరిస్థితి హంద్రీనీవా, వెలుగొండ ప్రాజెక్టులలో కూడా ఉంది.నిధుల కొరత ,సిబ్బంది కొరత ,ప్రాధాన్యత క్రమం లేకపోవడం, ప్రణాళిక లోపం వలన ఈ పరిస్థితి దాపురించింది.

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు మొత్తం రాష్ట్ర వార్షిక బడ్జెట్లో 15% సాగునీటి ప్రాజెక్టులకు కేటాయించి ఖర్చుపెట్టేవి. అందువల్ల శ్రీశైలం ,నాగార్జునసాగర్ ,ప్రకాశం బ్యారేజ్, ధవలేశ్వరం బ్యారేజ్ పూర్తి కావడమే కాకుండా తెలుగంగ, గాలేరు నగరి, హంద్రీనీవా, వెలుగొండ ,పులిచింతల తదితర ప్రాజెక్టులలో సింహభాగం పూర్తి చేయడం జరిగింది.

తర్వాత అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ,వైకాపా పార్టీలు బడ్జెట్ కేటాయింపులలో సాగునీటి ప్రాజెక్టులకు కేటాయించిన మొత్తం గణనీయంగా తగ్గించడం జరిగింది. టిడిపి పాలనలో 9 శాతానికి ,వైకాపాలనలో ఐదు శాతానికి తగ్గించడం జరిగింది .ప్రస్తుతం కూటమి పాలనలో మరింత తగ్గించడం జరిగింది .కేవలము నాలుగు శాతం నిధులు మాత్రమే కేటాయించడం జరిగింది. రాష్ట్ర వార్షిక బడ్జెట్ మూడు లక్షల 22వేల 580 కోట్ల రూపాయలు కాగా సాగునీటి రంగానికి కేటాయించింది కేవలము 12 వేల కోట్ల రూపాయలుమాత్రమే. నిధులు లేని కారణంగా ప్రాజెక్టుల నిర్మాణం నతనడక సాగుతుండగా ,నిర్వహణ లోపము కొట్టొచ్చినట్లు కనబడుతోంది. సాగునీటి రంగం శాఖలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. 185 ఏఈఈ పోస్టులు ,360 ఏఈ పోస్టులు ,130 డి ఈ ఈ పోస్టులు, 126 ఈ ఈపోస్టులు ,38 %ాజు% పోస్టులు, 17 సీఈ పోస్టులు, మూడు %జుచీజ% పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 2309 కోట్ల రూపాయలు పెండింగ్ బకాయిలు ఉన్నాయి. దీనికి తోడు ఎగువ రాష్ట్రాలైన కర్ణాటక ఆల్మట్టి ఎత్తును 519 మీటర్ల నుండి 524 మీటర్లకు పెంచుతోందని,అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం నీటి కేటాయింపు లేకుండా, అనుమతులు లేకుండా పాలమూరు రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల ప్రాజెక్టులను అక్రమంగా నిర్మిస్తోందని వారు అన్నారు ఈ నేపద్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి వారు పలు సూచనలు చేశారు 1. రాష్ట్ర వార్షిక బడ్జెట్లో సాగునీటి రంగానికి 15% నిధులు కేటాయించి ఖర్చు చేయాలి.2. . శాఖా పరంగా ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. 3. కర్ణాటక ప్రభుత్వం ఆ్మట్టి ఎత్తును పెంచకుండా చర్యలు తీసుకోవాలి. 4. ఎగువ రాష్ట్రమైన తెలంగాణ అక్రమంగానిర్మిస్తున్న పాలమూరు రంగారెడ్డి ,డిండి ఎత్తిపోతల ప్రాజెక్టులను ఆపు చేయించాలి. 5. శ్రీశైలం జలాశయంలో కనీస నీటిమట్టం 854 అడుగులు ఉండేటట్లు చూడాలి. 6. వరదలకు దెబ్బతిన్న శ్రీశైలం ప్లన్జ పూలుకువెంటనే మరమ్మతులు చేపట్టాలి..

7. కృష్ణానది యాజమాన్యబోర్డు కార్యాలయాన్ని శ్రీశైలం రిజర్వాయర్కు సమీపంలో ఏర్పాటు చేయాలి. . 8. బచావత్%జ%అవార్డు ప్రకారం కృష్ణా నదిలో ప్రాజెక్టుల వారీగా నవ్యాంధ్రకు కేటాయించిన 512 టీఎంసీల నికర జలాలపై న్యాయపరమైన పోరాటం చేయాలి. 9. ఆచరణ సాధ్యం కానీ పోలవరం ౦ బనకచర్ల ఎత్తిపోతల పథకాన్ని విరమించుకోవాలి. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు ప్రసాద్ గౌడ్, సుబ్బారెడ్డి , సత్తార్ ,ఏకాదశి రెడ్డి ,కుల్లాయప్ప, అరీపుల్లా, పాల్ సుధాకర్,అమర్నాథరెడ్డి , తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, నాగరాజు, ఐచర్ రమణ తదితరులు పాల్గొన్నారుత్వరలో సాగునీటి రంగం ఉన్నతాధికారులను ,సంబంధిత మంత్రిని ,ముఖ్యమంత్రిని కలిసి నివేదిక సమర్పిస్తామని తులసి రెడ్డి ,, వెంకటేశ్వరరావు, భవానీ ప్రసాద్, చక్రవర్తి అన్నారు.

# డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

**కడప బ్యూరో అక్టోబర్ 26:** నిధుల కొరత, సిబ్బంది కొరత, ప్రణాళిక లోపం, ప్రాధాన్యత క్రమం లేకపోవడం వల్ల రాష్ట్రంలో అనేక దశాబ్దాలుగా సాగునీటి ప్రాజెక్టులు నత్తనడక సాగుతున్నాయని ,డబ్బు ఖర్చయినప్పటికీ ఫలాలు రైతులకు , ప్రజలకు అందడం లేదని రాజ్యసభ మాజీ సభ్యులు , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. ఆదివారం కడప ప్రెస్ క్లబ్ లో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అధ్యక్షతన రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో తులసిరెడ్డి తో పాటు సాగునీటి ప్రాజెక్టుల విశ్లేషకులు టి లక్ష్మీనారాయణ , విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబి వెంకటేశ్వరరావు ,రైతు సేవా సంస్థ అధ్యక్షులు అక్కినేని భవాని ప్రసాద్ ,సెంటర్ ఫర్ లిబర్టీ అధ్యక్షులు నల్లమోతు చక్రవర్తి లతోపాటు వివిధ పార్టీల, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాలేరు నగిరి సుజల స్రవంతి ప్రాజెక్టు కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు ఎంతో ముఖ్యమైనదని , రెండు లక్షల 72 వేల ఎకరాలకు సాగునీటిని అందించే విధంగా, ఐదు లక్షల మందికి త్రాగునీరు అందించే విధంగా 1988లో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగిందని అన్నారు. ఇప్పటివరకు ఈ ప్రాజెక్టుపై 7,457 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. కానీ 37 సంవత్సరాలైనా ఇప్పటివరకు ఒక ఎకరాకు కూడా నీరు అందడం లేదు. కేవలం 1500 ఎకరాలకు ఇరిగేషన్ పొటెన్షియల్ మాత్రం కల్పించడం జరిగింది. ఇంకా ఫేస్ 1 పనులే పూర్తికాలేదు. ఫేస్ టు కింద ఒకటి, రెండు ,మూడు ప్యాకేజీల్లో 63.5 6% పనులు కాగా ప్యాకేజీ 4 నుండి 14 వరకు ప్రారంభమే కాలేదు. అదేవిధంగా కర్నూలు కడప, నెల్లూరు చిత్తూరు జిల్లాలలో ఐదు లక్షల ,75 వేల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా 1983లో తెలుగు గంగ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగింది. 42 సంవత్సరాలైనా ఇప్పటివరకు కేవలం 96, 485 ఎకరాలకు మాత్రమే ఇరిగేషన్ పొటెన్షియల్ కల్పించడం జరిగింది. ఇదే పరిస్థితి హంద్రీనీవా, వెలుగొండ ప్రాజెక్టులలో కూడా ఉంది. నిధుల కొరత , సిబ్బంది కొరత







,ప్రాధాన్యత క్రమం లేకపోవడం, ప్రణాళిక లోపం వలన ఈ పరిస్థితి దాపురించింది.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు మొత్తం రాష్ట్ర వార్షిక బడ్జెట్లో 15% సాగునీటి ప్రాజెక్టులకు కేటాయించి ఖర్చుపెట్టేవి. అందువల్ల శ్రీశైలం ,నాగార్జునసాగర్ ,ప్రకాశం బ్యారేజ్, ధవలేశ్వరం బ్యారేజ్ పూర్తి కావడమే కాకుండా తెలుగంగ, గాలేరు నగరి, హంద్రీనీవా, వెలుగొండ , పులిచింతల తదితర ప్రాజెక్టులలో సింహభాగం పూర్తి చేయడం జరిగింది.


తర్వాత అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ,వైకాపా పార్టీలు బడ్జెట్ కేటాయింపులలో సాగునీటి ప్రాజెక్టులకు కేటాయించిన మొత్తం గణనీయంగా తగ్గించడం జరిగింది. టిడిపి పాలనలో 9 శాతానికి , వైకాపా పాలనలో ఐదు శాతానికి తగ్గించడం జరిగింది .ప్రస్తుతం కూటమి పాలనలో మరింత తగ్గించడం జరిగింది .కేవలము నాలుగు శాతం నిధులు మాత్రమే కేటాయించడం జరిగింది. రాష్ట్ర వార్షిక బడ్జెట్ మూడు లక్షల 22వేల 580 కోట్ల రూపాయలు కాగా సాగునీటి రంగానికి కేటాయించింది కేవలము 12 వేల కోట్ల రూపాయలు%అ% మాత్రమే. నిధులు లేని కారణంగా ప్రాజెక్టుల నిర్మాణం నతనడక సాగుతుండగా , నిర్వహణ లోపము కొట్టొచ్చినట్లు కనబడుతోంది. సాగునీటి రంగం శాఖలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. 185 ఏఈఈ పోస్టులు ,360 ఏఈ పోస్టులు ,130 డి ఈ ఈ పోస్టులు, 126 ఈ ఈపోస్టులు ,38 %ాజు% పోస్టులు, 17 సీఈ పోస్టులు, మూడు ఇఎన్సీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 2309 కోట్ల రూపాయలు పెండింగ్ బకాయిలు ఉన్నాయి. దీనికి తోడు ఎగువ రాష్ట్రాలైన కర్ణాటక ఆల్మట్టి ఎత్తును 519 మీటర్ల నుండి 524 మీటర్లకు పెంచుతోందని,అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం నీటి కేటాయింపు లేకుండా, అనుమతులు లేకుండా పాలమవారు రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల ప్రాజెక్టులను అక్రమంగా నిర్మిస్తోందని వారు అన్నారుఈ నేపద్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి వారు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు ప్రసాద్ గౌడ్, సుబ్బారెడ్డి , సత్తార్ ,ఏకాదశి రెడ్డి ,కుల్లాయప్ప, అరీపుల్లా, పాల్ సుధాకర్, అమర్నాథరెడ్డి , తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, నాగరాజు, రమణ పాల్గొన్నారు.

## స్వర్గీయ ఎన్టీఆర్ కాంస్య విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యేలు













**బ్రహ్మంగారిమఠం అక్టోబర్ 26:-** మండల కేంద్రంలోని తెలుగు గంగ ప్రాజెక్టు రోడ్డు నందున్న కాకతీయ కమ్మ వారి అన్నదాన సత్రం నందు తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు శ్రీ స్వర్గీయ నందమూరి తారక రామ రావు కాంస్య విగ్రహ ఆవిష్కరణ చేసిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్,గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళ మాధవి.ఈ కార్యక్రమంలో విగ్రహ దాత చేరెడ్డి పేరయ్య,పాపారావు, సుబ్బారావు,మండల టిడిపి అధ్యక్షుడు సుబ్బారెడ్డి,కానాల మల్లికార్జునరెడ్డి,ఎస్సార్ శ్రీనివాస్ రెడ్డి,సాంబశివారెడ్డి,పోల్ రెడ్డి, శివ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఇతర బ్యాంకులకు దీటుగా కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ను తీర్చిదిద్దుతాం




**కరీంనగర్ :** ఎన్నికల్లో తమ ప్యానెల్ అభ్యర్థులను గెలిపిస్తే ఇతర బ్యాంకుల కంటే మరింత మెరుగ్గా అత్యుత్తమ బ్యాంకుగా కరీంనగర్ అర్బన్ బ్యాంకును తీర్చిదిద్దుతామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. తమ ప్యానెల్ అభ్యర్థులు నీతిగా నిజాయితీగా సేవలందిస్తారని ఏలాంటి మచ్చలేని వారు తమ ప్యానల్ లో ఉన్నారని తెలిపారు. కరీంనగర్ తో పాటు జగిత్యాల ఓటర్ల అదనపు బలంతో తమ ప్యానెల్ కచ్చితంగా అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో గెలిచి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కార్యాలయంలో ఆదివారం వెలిచాల రాజేందర్ రావు అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్యానల్ అభ్యర్థులను పరిచయం చేశారు. అనంతరం రాజేందర్ రావు మాట్లాడుతూ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మెరికల్ లాంటి ఇద్దరు యువకులు గాదె కార్తీక్, అనిల్ కుమార్ ను ప్రతిపాదించారని తెలిపారు. ఎమ్మెల్యే మద్దతు ఇవ్వడంతో పాటు మంచి వ్యక్తులను ప్రతిపాదించడం 1000 ఏనుగుల బలాన్ని ఇచ్చిందని రాజేందర్రావు సంతోషం వ్యక్తం చేశారు. గాదె కార్తీక్ తండ్రి గాలి వేణుగోపాల్ అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ గా పని చేశారని తెలిపారు. అనిల్ కుమార్ కౌన్సిలర్ గా పని చేశారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సహకారంతోపాటు వీరిద్దరి కృషి వల్ల జగిత్యాల నియోజకవర్గం నుంచి 80% ఓట్లు తమ ప్యానెల్ సాధించడం ఖాయమన్నారు. అదేవిధంగా ఇటీవల మంత్రులు పొన్నం ప్రభాకర్ తుమ్మల నాగేశ్వరరావు విప్ ఆది శ్రీనివాస్ ప్యానల్ అభ్యర్థులకు ఆశీస్సులు అందజేశారని తెలిపారు. మంత్రులు విప్ ప్యానల్ గెలిచి రావాలని ఆశీర్వాదం అందించడం తమకు ఎంతో రెట్టింపు ఉత్సాహాన్ని బలాన్ని ఇచ్చిందని రాజేందర్ రావు చెప్పారు. తమ ప్యానెల్ లో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ మంచి పేరు సంపాదించుకున్న వారు ఉన్నారని అదేవిధంగా గతంలో అర్బన్ బ్యాంకు డైరెక్టర్గా పనిచేసిన అనుభవం ఉన్నవారు ఉన్నారని దీనికి తోడు కాంగ్రెస్ బావాజాలం.. కాంగ్రెస్ పార్టీతో అనుబంధం ఉన్నవారు ఉండడం తమకు ఎంతో కలిసొచ్చే అంశమని పేర్కొన్నారు. గతంలో పనిచేసిన వారి పనితీరు తమ ప్యానెల్ అభ్యర్థుల వ్యక్తిత్వము ఆలోచన తీరు పనిచేసే విధానము నిజాయితీ ని చూసి అర్బన్ బ్యాంకు ఓటర్లు ఆశీర్వదించి పట్టంకట్టాలని వెలిచాల రాజేందర్రావు విజ్ఞప్తి చేశారు. తమ ప్యానల్ అభ్యర్థులతో అర్బన్ బ్యాంకు దశ దిశను మార్చి వేస్తామని ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు డిజిటలైజేషన్ సిస్టం ప్రవేశపెడతామని రాజేందర్రావు ప్రకటించారు.

ఒకటి రెండు రోజుల్లో తమ మేనిఫెస్టోను విడుదల చేస్తామని తెలిపారు. గతంలో కొందరి ప్రమేయం వల్ల అవినీతి ఆరోపణలు అనేకం వచ్చాయన్నారు. అర్బన్ బ్యాంకు డిపాజిటర్ల లో అభద్రత భావాన్ని పెంచేలా చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. డిపాజిటర్లు ఇన్వెస్టర్లు భయాందోళనలు చెందేలా కొంతమంది వ్యవహరించారని పేర్కొన్నారు. స్వచ్ఛమైన నిజాయితీవంతమైన పట్టుదలతో వచ్చిన తమ ప్యానల్ అభ్యర్థులను అర్బన్ బ్యాంకు ఓటర్లు ఆదరించాలని కోరారు. అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఒక్క ఛాన్స్ ఇస్తే అర్బన్ బ్యాంకు రూపురేఖలే మారుస్తామని అనేక సంస్కరణలు తీసుకొస్తామని రాజేందర్రావు హామీ ఇచ్చారు. ప్యానల్ అభ్యర్థులంతా పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులు మూల వెంకట రవీందర్ రెడ్డి, గాదె కార్తీక్, కూసరి అనిల్ కుమార్, ఇ లక్ష్మణ్ రాజు, అనురాసు కుమార్, వజీర్ అహ్మద్, ఉయ్యాల ఆనందం, చిందం శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, మన్నె అనంత రాజు, మునిపల్లి ఫణిత, దామెర శ్రీలత రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బట్టు వరప్రసాద్, అనంతుల రమేష్, కనకరాజు, పొన్నం మధు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్,సిసి సీటిఓ భూమిరెడ్డి రవి కళ్యాణ్ శుభాకాంక్షలు తెలిపిను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

## డిగ్రీ విద్యార్థులకు ఎన్సిసి మైదుకూరులో ప్రారంభం కావడం అభినందనీయయు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



**మైదుకూరు** మైదుకూరులోని శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజు డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ సిసి, కేర్ టేకర్ ఆఫీసర్ సిటిఓ భూమిరెడ్డి రవి కళ్యాణ్ సీనియర్ జర్నలిస్ట్ నంది రెడ్డి నాగశివారెడ్డి కుమార్తె గారి వివాహ వేడుకల్లో పాల్గొని ఆ వివాహ వేడుకలకు ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కలిసి శ్రీ బాల శివ డిగ్రీ కళాశాల అభివృద్ధి ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చేసినటువంటి సేవా కార్యక్రమాలను కొత్తగా ప్రారంభించిన ఎన్ సిసి ప్రారంభ విషయాల గురించి తెలియజేయడం జరిగింది. ఇందుకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మైదుకూరు నియోజకవర్గం స్థాయిలో ఐదు మండలాలలో ఎక్కడా కూడా డిగ్రీ స్థాయి విద్యార్థులకు ఎన్సిసి లేదని ఇప్పుడు బాలశివ డిగ్రీ కళాశాలకు ఎన్సిసిరావడంఅభినందనీయమని విద్యార్థి యొక్క నైతిక విలువలు పెంపొందించుకోవడానికి ఎన్సిసి ఎంతగానో ఉపయోగపడుతుందని కళాశాలకు, ఎన్నికైన ఎన్సిసి విద్యార్థులకు, ఎన్సిసి ఆఫీసర్ భూమిరెడ్డి రవికళ్యాణ్ కు కరచాలని కలిపి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# ప్రభుత్వానికి భూములు ఇచ్చేదే లేదు మొండి గౌరెల్లి రైతుల ఏకగ్రీవ తీర్మనం



**యాచారం అక్టోబర్ 26** ప్రభుత్వానికి భూములు ఇచ్చేది లేదంటూ రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మొండి గౌరెల్లి గ్రామ రైతులు తేల్చి చెప్పారు. ఈ మేరకు గ్రామస్తులంతా కలిసి ఆదివారం నాడు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఇటీవల మొండి గౌరెల్లి గ్రామంలోని 19, 68, 127, సర్వే నెంబర్ల లోని 821 ఎకరాలకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. 23 వ తేదీన ఆర్డీవో అనంతరెడ్డి గ్రామసభ నిర్వహించగా గ్రామస్తులు భూములు మా భూములు ఇచ్చేది లేదంటూ రైతులందరూ తెగేసి చెప్పారు. ఆదివారం మరొమారు రైతులందరూ సమావేశమయ్యారు. ప్రభుత్వం పరిశ్ర మల కోసం తమ భూములను తీసుకుంటే తాము ఎలా బతకగలమని, ఎలాంటి పరిస్థి తుల్లో భూములు ఇవ్వలేమని అవసరమైతే ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలని పార్టీలకతీతంగా అందరూ ఏకగ్రీవ తీర్మానం చేశారు.

# ఖమ్మంలో జరిగే బహిరంగసభను జయప్రదం చేయండి

● సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు




**అశ్వాపురం:** డిసెంబర్ 26న ఖమ్మం లో జరగనున్న సీపీఐ వందేళ్ళ ముగింపు ఉత్సవాలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో పార్టీ మండలం సహాయ కార్యదర్శి మేలపుర సురేందర్ రెడ్డి అధ్యక్షతన అశ్వాపురం మండల కార్యవర్గ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కమటం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలు వేల సంఖ్యలో ప్రతి మండలం, పట్టణం, గ్రామం నుంచి తరలి వెళ్లేందుకు జన సమీకరణ, వాహనాల సమీకరణపై నాయకత్వం దృష్టిసారించిందన్నారు. 5 లక్షల మందితో జరిగే భారీ బహిరంగ సభకు మన భారతదేశ నలుమూలల నుండే కాకుండా, 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సభకు అశ్వాపురం మండలం నుంచి వేలాదిగా ఖమ్మం తరలించాలని పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీకి భారతదేశ రాజకీయాలలో ఒక ప్రత్యేక స్థానం ఉందని, అధికారం లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారం, హక్కులు, సంక్షేమం సాధనే ధ్యేయంగా పనిచేసిందన్నారు. సుదీర్ఘ ఉద్యమ చరిత్ర కలిగి అనేక పోరాటాలను అందించిన సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ ఖమ్మంలో డిసెంబర్ 26న జరగనున్న నేపథ్యంలో పార్టీ ఉద్యమ చరిత్రను ఇంటింటికి తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి అనంతనేని సురేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి, మండలం సహాయ కార్యదర్శులు మేలాపుర సురేందర్ రెడ్డి, అనంతనేని శేఖర్, కొండపర్తి ప్రసాద్, జక్కుల రామచంద్రరావు, కమటం సురేష్, అక్కినపల్లి నాగేంద్రబాబు, ముత్తబోయిన వెంకటేశ్వర్లు, దండి నాగేష్, మహిళా సమైక్య నాయకులు, కొల్లు ఆశ, తెల్లం వెంకటరమణ, తురక అచ్చమ్మ, తోట వెంకట నరసయ్య, ఇరుగు శ్రీకాంత్, కొత్తపల్లి సత్యనారాయణ, వాంకుడోత్ బాలాజీ, బండ్ల తిరుపతిరావు, సబ్కా అజయ్, తదితరులు పాల్గొన్నారు

# రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చిన ఎస్సై గోపినాథ్



**తనకల్లు అక్టోబర్ 26** తనకల్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం క్రియాశీల రౌడీషీటర్లపై సమీక్ష నిర్వహించి,వారితో కౌన్సెలింగ్ నిర్వహించబడింది.కౌన్సెలింగ్ సందర్భంగా చట్టం మరియు శాంతిభద్రతలను పాటించాలని, భవిష్యత్తులో ఎటువంటి నేరపూరిత చర్యలకు పాల్పడకూడదని హెచ్చరించబడింది. రౌడీ షీటర్ల ప్రవర్తనపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించబడుతుంది అని ఎస్సై గోపినాథ్ ఈ సందర్భంగా తెలిపారు

# బిఆర్ఎస్ పార్టీ జీవనది లాంటిది



**వైరా: :** భారత రాష్ట్ర సమితి పార్టీ నుంచి ఎవరు బయటకు వెళ్లినా పార్టీకి నష్టం లేదని, బిఆర్ఎస్ పార్టీ జీవనది లాంటిదని, రాబోయే రోజులలో పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని పలువురు పార్టీ నాయకులు ఉద్ఘాటించారు. వైరా పట్టణ బిఆర్ఎస్ పార్టీ 20 వార్డుల విస్తృతస్థాయి సమావేశం ఆదివారం పట్టణ అధ్యక్షులు మద్దెల రవి అధ్యక్షతన స్థానిక శ్రీనికేతన్ స్కూల్ ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమంలో రాబోయే స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఎలా ముందుకుపోవాలి, అనుసరించవలసిన వ్యూహాలు, వాటి యొక్క ప్రణాళికల గురించి ప్రజాప్రతినిధులు, నాయకులు వివరించారు. ఈ సందర్భంగా వివిధ హోదాలలో ఉన్నటువంటి ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు%ా% సాధ్యంకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిందన్నారు. టెండర్లలో నీకెంత... నాకెంత అనే విధానంతో రాష్ట్రానికి రావలసిన పెట్టుబడులు రాకపోగా అగమ్యగోచరంగా తయారుచేశారన్నారు. ఆరు గ్యారెంటీలను అటకెక్కించి ముఖ్యమంత్రి దగ్గరి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేల వరకు వాటాల గురించి ఆలోచిస్తున్నారని ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ స్థానాలలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, జడ్పీటీసీలుగా కౌన్సిల ర్లుగా గెలుపొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా దిశా కమిటీ సభ్యులు, మాజీ ఎంపీపీ, సీనియర్ నాయకులు కట్టా కృష్ణార్జున రావు, పార్టీ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, జిల్లా వర్తక సంఘం అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్, సీనియర్ నాయకులు వనమా విశ్వేశ్వరరావు, మాజీ కౌన్సిలర్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు వివిధ హోదాలలో పనిచేసిన నాయకులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి మోడీ మన్ కీ బాత్ ను వీక్షించిన నాయకులు



**చాంద్రాయణగుట్ట, :** నరేంద్ర మోడీ 127వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని గౌలిపుర డివిజన్ లోని మగ్దుమ్ పురలో బిజెపి నాయకురాలు ఎ.సంధ్యారాణి ఇంట్లో మాజీ కార్పొరేటర్ ఆలే జితేంద్ర వీక్షించారు. ఈ కార్యక్రమంలో గౌలిపుర డివిజన్ అధ్యక్షులు ఇ. సుమన్ కుమార్ ముదిరాజ్, భాగ్యనగర్ జిల్లా మీడియా కార్యదర్శి జి.రఘు కాంత్ బీజేపి నాయకులు జమాల్పూర్ అశోక్, నర్సింగ్ రావు, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.?

# మధ్యాహ్న భోజనం వర్కర్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

● సిఐటియు జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు



**మణుగూరు:** ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే మధ్యాహ్న భోజనం వర్కర్ల సమస్యలు రోజురోజుకు పేరుకుపోతున్నాయని, నెలలు గడుస్తున్నా వేతనాలు, వంట బిల్లులు పడలేదని, తక్షణమే పెండింగ్ జీతాలు, బిల్లులు విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజనం వర్కర్ల సమావేశం స్థానిక శ్రామిక భవన్లో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి శైలజ అధ్యక్షత వహించగా సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు కిరాణా షాపుల దగ్గర అప్పులు చేసి సరుకులు తీసుకొస్తూ పిల్లలకి వడ్డిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వారికి చెల్లించాల్సిన బిల్లుల పట్ల, జీతాల విషయంలో స్పందించట్లేదని ఆరోపించారు. వంట చేసే సమయంలో పొగ వల్ల కంటిచూపు, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్నారని, ప్రభుత్వం ఇన్సూరెన్స్, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. సీఐటీయూ సీనియర్ నాయకులు కొడిశాల రాములు మాట్లాడుతూ 40 సంవత్సరాల తర్వాత సిఐటియు జిల్లా మహాసభలు మణుగూరు పట్టణంలో జరుగుతున్నాయని, ఈ మహాసభలకు పట్టణ ప్రజలు, కార్మికులు అందరూ సహాయ సహకారాలు అందించి మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ నాయకురాలు డి. రమాదేవి, ఎం. మునెమ్మ, కే సరిత, సిహెచ్ విజయ, కృష్ణవేణి, లలిత, నాగరత్నం, చంద్రమ్మ, జి. సీత తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్లు అరెస్టు చేసిన ఎస్సై గోపీనాథ్



**తనకల్లు అక్టోబర్ 26**

తనకల్లు మండల పరిధిలోని నారేవాండ్లపల్లి గ్రామ పరిసర ప్రాంతంలో తనకల్లు పోలీస్ స్టేషన్ ఎస్సై గోపీనాథ్ మరియు వారి సిబ్బంది గ్యామిల్లం%గ్ రైడ్ ఆదివారం నిర్వహించారు.ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులు అదుపులోకి తీసుకుని,వారి వద్ద నుండి రూ.3,150/-నగదు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గోపీనాథ్ ఆదివారం తెలిపారు.ఈ దాడుల్లో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# 'గంజాయి' నిందితులపై పీడీ యాక్ట్




**ఇల్లందు:** నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడి జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులలో నిందితుడిగా ఉన్న సపావత్ వెంకన్న అనే వ్యక్తిపై ఇల్లందు పోలీసులు పీడియాక్టును నమోదు చేశారు. ఎస్పీ రోహిత్ రాజు సూచనల మేరకు ఇల్లందు డిఎస్పీ చంద్రభాను సలహాలతో ఇల్లందు సీఐ సురేష్ మహబూబాబాద్ జిల్లాకు చెందిన నిందితుడు వెంకన్నపై పీడియాక్ట్ నమోదుకై ఉన్నతాధికారులకు తగిన పత్రాలను సమర్పించారు. అక్రమార్జనే ధ్యేయంగా నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న నిందితుడు వెంకన్నపై ఇల్లందు, భద్రాచలం, హైదరాబాద్ రాజేంద్ర నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసులు నమోదయ్యాయని సీఐ సురేష్ తెలిపారు. ఖమ్మం సబ్ జైలులో ఉన్న నిందితుడిపై పీడియాక్టును అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. ఆ ఉత్తర్వుల కాపీని నిందితుడికి చర్లపల్లి జైలులో అక్కడి అధికారుల సమక్షంలో అందించినట్లు తెలిపారు. నిందితుడు సపావత్ వెంకన్నపై పీడి యాక్ట్ నమోదయ్యేలా కృషి చేసిన ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, సీఐ సురేష్, సిబ్బందిని ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

# రక్తప్రసరణ సాఫీగా సాగాలంటే..!

నడవటం,పరిగెత్తటం లాంటివి రోజూ చేయటం మంచిదే.వ్యాయామాలు చేస్తే శారీరక ఆరోగ్యం కలుగుతుంది. అయితే
యోగాసనాలు వేయటం వల్ల శరీరం స్ట్రెచ్ అయినట్లు అనిపిస్తుంది. ప్రతిరోజూ యోగాసనాలు వేయటం అలవాటు చేసుకుంటే శరీరంలో ఫ్లెక్సిబిలిటీ వస్తుంది. రక్తప్రసరణ సాఫీగా జరుగుతుంది. తద్వారా గుండెకు మంచిది.
శరీరం యాక్టివ్‌గా ఉంటుంది.రోజంతా చురుగ్గా ఉంటారు.ముఖ్యంగా ఫేస్‌లో కాంతి కనిపిస్తుంది.
శరీరానికి మంచి ఫిట్‌నెసను ఇస్తుంది యోగా. శరీరం బ్యాలన్స్ అవ్వటం వల్ల కండరాలు



మరింతగా గట్టిపడతాయి.
యోగాసనాలు వేయటం వల్ల ఏకాగ్రత కలుగుతుంది.తలనొప్పులు,వెన్నెముకలాంటి సమస్యలు తగ్గిపోతాయి. నిద్రలేమి లాంటి సమస్యలతో బాధపడేవాళ్లకు యోగా అద్భుతమైన ఔషధంలా పని చేస్తుంది. సాఫీగా నిద్ర కలుగుతుంది. ముఖ్యంగా మానసిక ఒత్తిడి తగ్గిపోతుంది.
డిప్రెషన్ మూడ్ పోతుంది.మెంటల్‌గా స్ట్రాంగ్ కావటం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.
యోగా చేసేవారి వయసు కూడా కనపడదు. యంగ్ లుక్‌లో ఉంటారు.దీని వల్ల మరింత ఆనందం కలుగుతుంది. జీవనకాలం పెరుగుతుంది.
యోగాసనాలు వేయటం వల్ల ఎముకల్లో గటదనం వస్తుంది. జీవక్రియ సాఫీగా జరుగుతుంది.ముఖ్యంగా మహిళ శారీరక,మానసిక సమస్యలు చాలా వరకు తగ్గుతాయి. వ్యాధినిరోధక శక్తి కూడా కలుగుతుంది.
నిపుణుల పర్యవేక్షణలో యోగా చేయటం ఉత్తమం. అప్పుడే మంచి ఫలితాలొస్తాయి.

# శివాలయంలో నంది ఎందుకంత స్పెషల్?
## నందీశ్వరుని విశిష్టత ఏంటో మీకు తెలుసా!

శివాలయంలోకి ప్రవేశించగానే పరమేశ్వరుని కంటే ముందుగా నందిని దర్శించుకుంటారు. నంది రెండు కొమ్ముల మధ్య నుంచి పరమేశ్వరుని దర్శించడం, నందీశ్వరుని చెవిలో తమ అభీష్టాలని చెప్పుకోవడం సర్వసాధారణంగా అందరూ చేస్తూ ఉంటారు.అసలు నందీశ్వరునికి ఎందుకంత ప్రత్యేకత నంది పరమేశ్వరునికి ద్వారపాలకుడు కాబట్టే ఆయనకి అంత ప్రాముఖ్యతా? ఈ సందర్భంగా ఈ కథనంలో నందీశ్వరుని ప్రాముఖ్యతను తెలుసుకుందాం.



### శిలాదుని వృత్తాంతం
పూర్వం శిలాదుడనే ఋషి ఉండేవారు. ఆయన ఎంత జ్ఞానాన్ని సాధించినా, ఎంతటి గౌరవాన్ని సంపాదించినా, పిల్లలు లేకపోవడం ఆయనకు పెద్ద లోటుగా ఉండేది. ఎలాగైనా సరే తనకు సంతాన భాగ్యం కలిగేందుకు పరమశివుని కోసం తపస్సు చేయసాగాడు శిలాదుడు.

### శిలాదుని కఠోర తపస్సుకు మెచ్చి ప్రత్యక్షమైన శివుడు
ఎన్నో ఏళ్ళు గడిచిపోయాయి. ఋతువులు మారుతున్నాయి కానీ శిలాదుని తపస్సు మాత్రం ఆగలేదు. ఒంటినిండా చెదలు పట్టినా సరే ఆయన నిష్ఠ తగ్గలేదు. ఎట్టకేలకు శిలాదుని తపస్సుకు మెచ్చి అతని ఎదుట ప్రత్యక్షం అయ్యాడు పరమశివుడు.

### అసాధ్యమైన వరం కోరిన శిలాదుడు
తన ఎదుట ప్రత్యక్షమైన పరమశివుని చూసి శిలాదుడు తనకు అయోనిజుడయిన కుమారుడు కలగాలని కోరుకోగా, అతని భక్తికి పరవశించిన పరమేశ్వరుడు 'తథాస్తు' అంటూ వరాన్ని అనుగ్రహించాడు.

### హెూమాగ్ని నుంచి ఉద్భవించిన బాలుడు
శివానుగ్రహంతో వరాన్ని పొందిన శిలాదుడు ఒకనాడు యజ్ఞాన్ని నిర్వహిస్తుండగా, ఆ అగ్ని నుంచి ఒక బాలుడు ఉద్భవించాడు. శిలాదుడు ఆ బాలుడికి 'నందిట అని పేరు పెట్టి అల్లారు ముద్దుగా పెంచుకోసాగాడు.'నంది' అంటే సంతోషాన్ని కలిగించేవాడని అర్థమట! అయోనిజుడుగా జన్మించిన ఆ బాలుని మేథ కూడా అసాధారణంగా ఉండేది. పసిప్రాయంలోనే సకలవేదాలన్నీ ఔపోసన పట్టేశాడు.

### నంది అల్పాయుష్కుడా?
ఒకరోజు శిలాదుని ఆశ్రమానికి మిత్రావరుణులు అనే దేవతలు వచ్చారు. ఆశ్రమంలో తిరుగుతున్న పిల్లవాడిని చూసి మురిసిపోయారు. అతను తమకి చేసిన అతిథి సత్కారాలకు పరవశించిపోయారు.వెళ్తూ వెళ్తూ 'దీర్ఘాయుష్మాన్ భవ' అని అశీర్వదించబోయి ఒక్క నిమిషం ఆగిపోయారు.

### హతాశుడైన శిలాదుడు
నంది వంక దీక్షగా చూసి మిత్రావరుణులు ఎందుకలా బాధలో మునిగిపోయారో శిలాదునికి అర్థం కాలేదు. ఎంతగానో ప్రాథేయపడిన తరువాత నంది ఆయుష్షు త్వరలోనే తీరిపోనుందని తెలుసుకున్నాడు శిలాదుడు. భవిష్యత్తు గురించి తెలుసుకున్న శిలాదుడు విచారంలో మునిగిపోయాడు.

### పరమశివుని కోసం నందీశ్వరుని తపస్సు
నంది అల్పాయుష్కుడని తెలిసి శిలాదుడు బెంగపడ్డా, నంది మాత్రం తొణకలేదు, బెణకలేదు. శివుని అనుగ్రహంతో పుట్టినవాడిని కాబట్టి, దీనికి మార్గం కూడా ఆయనే చూపిస్తాడని అంటూ శివుని కోసం తపస్సు చేయడం మొదలుపెట్టాడు నంది.

### నందికి శివదర్శనం
నంది తపస్సుకి మెచ్చిన శివుడు అచిరకాలంలోనే అతనికి ప్రత్యక్షమయ్యాడు. శివయ్యని చూసిన నందికి నోట మాట రాలేదు. ఆయన పాదాల చెంత ఉండే అదృష్టం లభిస్తే ఎంత బాగుండో కదా అనుకున్నాడు. అందుకే తన ఆయుష్షు గురించో, ఐశ్వర్యం గురించో వరం కోరుకోకుండా 'ఎల్లప్పుడూ నీ చెంతనే ఉండే భాగ్యాన్ని ప్రసాదించు స్వామీ' అని శివుని వేడుకున్నాడు నంది. అలాంటి భక్తుడు తన చెంతనుంటే శివునికి కూడా సంతోషమే కదా! అందుకే నందిని వృషభరూపంలో తన వాహనంగా ఉండిపొమ్మంటూ అనుగ్రహించాడు.

### శివుని ద్వారపాలకునిగా
ఆనాటి నుంచి శివుని ద్వారపాలకునిగా ఆయనను కాచుకుని ఉంటూ, ఆయన ప్రమథగణాలలో ముఖ్యునిగా కైలాసానికి రక్షణను అందిస్తూ,తన జీవితాన్ని ధన్యం చేసుకున్నాడు నంది.

### శివ గాథలలో నంది ప్రస్తావన
శివునికి సంబంధించిన చాలా గాథలలో నంది ప్రసక్తి ఉంటుంది. వాటిలో శివుని పట్ల నందికి ఉన్న స్వామి భక్తి, దీక్ష కనిపిస్తూ ఉంటాయి. క్షీరసాగర మథనంలో హాలాహలం వెలువడినప్పుడు, దాని నుంచి లోకాలను కాపాడేందుకు శివుడు ఆ విషాన్ని మింగి గరళకంఠునిగా మారాడు. ఆ సమయంలో కొద్దిపాటి విషం కిందకి ఒలికిందట. అప్పుడు శివుని చెంతనే ఉన్న నంది ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆ కాస్త విషాన్నీ ఆరగించేశాడు. మహామహా దేవతలే హాలాహలానికి భయపడి పారిపోతుండగా, నంది మాత్రం కేవలం శివుని మీద ఉన్న నమ్మకంతో దాన్ని చప్పరించేసి నిశ్చింతగా కూర్చున్నాడు.

### అష్టసిద్ధులు సొంతం
నంది వెనుక ఇంత చరిత్ర ఉంది కాబట్టే, ఆయనను శివునికి సేవకునిగానే కాకుండా ముఖ్య భక్తునిగా కూడా భావిస్తారు పెద్దలు. తమిళనాట ఆయనను అష్టసిద్ధులు కలిగినవానిగా,జ్ఞానిగా,ప్రథమగురువులో ఒకనిగా భావిస్తారు.శైవమత ప్రభావం అధికంగా ఉన్న కర్ణాటకలోని బసవనగుడి, మైసూర్ వంటి ప్రదేశాలలో నందికి ప్రత్యేకించిన ఆలయాలు ఉన్నాయి. ఇక తెలుగునాట కూడా లేపాక్షి, మహానంది వంటి క్షేత్రాల్లో నందీశ్వరునికి ఉన్న ప్రాధాన్యతను చూడవచ్చు. శివుడు ఉన్నంత కాలం ఆయన భక్తుడైన బసవన్నకి కూడా ఏ లోటూ ఉండదు. అందుకే శివాలయాల్లో నందికి ఇంతటి ప్రాముఖ్యత! – ఓం నమఃశివాయ!

# ఫారిన్ స్టడీస్ కోసం ఇన్‌స్టంట్ లోన్ కావాలా?
## ఇలా చేస్తే రుణాలు పొందటం ఈజీ!

స్టూడెంట్స్ ఇన్‌స్టంట్ లోన్ పొందటం అంత ఈజీ కాదు. ఎందుకంటే వారికి ఇన్‌కమ్ కానీ, ఇన్‌కమ్ సోర్స్‌లు కానీ ఉండవు. సాధారణంగా విద్యార్థులు తమ ఉన్నత విద్య, విదేశీ విద్య కోసం రుణాలకు దరఖాస్తు చేస్తుంటారు. అయితే కొన్నిసార్లు ఆదాయం లేకపోవడం అనేది వారికి పెద్ద ఆటంకంగా మారుతుంది. స్టూడెంట్ లోన్ ఈజీగానే మంజూరయ్యే అవకా శాలు ఉన్నప్పటికీ, అది అన్ని రకాల ఖర్చులను కవర్ చేయదు. దీనివల్ల విద్యార్థులు ఇన్‌స్టంట్ రుణం కోసం ప్రయత్నించాల్సి వస్తుంటుంది. పలు బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు ఈ తరహా ఇన్‌స్టంట్ లోన్స్ ఇస్తుంటాయి.అవసరమైన ప్పుడే రుణ నిధులను వినియోగించుకునేలా వెసులుబాటును సైతం కల్పిస్తాయి. దీనికితోడు ప్రభుత్వం కూడా పలు పథకాల ద్వారా విద్యార్థులకు ఆర్థిక చేదోడును అందిస్తుంది.

### సులభతర దరఖాస్తు
విద్యార్థుల ఇన్‌స్టంట్ లోన్స్‌కు సులభంగా దరఖాస్తు చేయొచ్చు.వ్యక్తిగత సమాచారాన్ని అందించి కేవైసీ వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాలి. ఈఎంఐ రూపంలో రుణాన్ని తిరిగి చెల్లించొచ్చు. ఈ రుణాలకు వార్షిక వడ్డీ రేటు కనిష్ఠంగా 10.5 శాతం వరకు ఉంటుంది.



### విద్యార్థులకు బ్యాంకుల రుణాలు
యాక్సిస్,హెచ్‌డీఎఫ్‌సీ,ఎస్‌బీఐ,ఐసీఐసీఐ వంటి ప్రధాన బ్యాంకులు విద్యార్థులకు ఇన్‌స్టంట్ రుణాలను ఇస్తుంటాయి.విద్యార్థులకు ఆదాయం ఉండదు కాబట్టి,వారు ఎవరైనా ఆదాయపరులు లేదా ఆస్తిపరుల పూచీకత్తుతో బ్యాంకుల్లో రుణాన్ని పొందొచ్చు. దీనివల్ల ఈ లోన్ రిస్క్ స్థాయి తగ్గుతుంది. వ్యక్తిగత రుణాలు, క్రెడిట్ కార్డుల కంటే తక్కువ వడ్డీరేటునే విద్యార్థుల రుణాలపై వసూలు చేస్తారు. కొన్ని బ్యాంకులైతే విద్యార్థులకు రుణం మంజూరు చేశాక గ్రేస్ పీరియడ్ ఇస్తాయి.ఉద్యోగం వచ్చాకే రుణాన్ని తిరిగి చెల్లించే అవకాశాన్ని కల్పిస్తాయి. సగటున ఐదేళ్ల నుంచి 15 ఏళ్ల వరకు రీపేమెంట్ గడువును ఇస్తాయి.

### ఫిన్‌టెక్ యాప్‌లు
పలు ఫిన్‌టెక్ కంపెనీలు తక్కువ వడ్డీరేట్లు, తక్కువ డాక్యుమెంటేషన్‌తో విద్యార్థులకు ఇన్‌స్టంట్ రుణాలను మంజూరు చేస్తాయి. దరఖాస్తును ఆన్‌లైన్‌లో నేరుగా మొబైల్ యాప్ నుంచే సమర్పించొచ్చు. అవసరాన్ని బట్టి రూ.10వేల నుంచి రూ.5 లక్షల దాకా రుణం పొందొచ్చు. వ్యక్తిగత వివరాలు, ఆధార్, పాన్, ఆదాయ ధ్రువపత్రాలను ఇవ్వాలి. అయితే ఈ రుణాలను స్వల్ప కాల వ్యవధి కోసమే ఇస్తారు. ఆలస్యంగా రుణ ఈఎంఐలు చెల్లిస్తే భారీగా జరిమానాలు వడ్డిస్తారు. ఫలితంగా క్రెడిట్ స్కోర్ కూడా తగ్గుతుంది.

### పీర్ టు పీర్ రుణ సంస్థలు
దరఖాస్తుదారుడి అవసరం, ఆర్థిక స్థితి ఆధారంగా పీ2పీ రుణ సంస్థలు లోన్లు మంజూరు చేస్తాయి. ప్రత్యేకించి విద్యార్థుల కు ఇచ్చే రుణాలపై ఎక్కువ వడ్డీని వసూలు చేస్తాయి. ఎందుకంటే వారికి నిర్దిష్ట ఆదాయం ఉండదు. రుణ మొత్తం కూడా తక్కువగా ఉంటుంది.

### ప్రభుత్వ రుణ పథకాలు
విద్యార్థులకు రుణాల మంజూరుకు భారత ప్రభుత్వం పలు ప్రత్యేక పథకాలను అమలు

# టిప్పు సుల్తాన్ మనసు మార్చిన 'మధురంతేశ్వర' గణేశుడు!
## ఒక్కసారి దర్శిస్తే చాలు పెళ్లి పక్కా!

హిందూ సంప్రదాయం ప్రకారం వినాయకుని పూజించకుండా ఏ పనిని మొదలు పెట్టరు. విఘ్నాలను పోగొట్టే వినాయకుని ఆలయాలు దేశవ్యాప్తంగా ఎన్నో ఉన్నాయి. స్వయంభువుగా గణపతి కొలువైన మధురంతేశ్వర సిద్ధి వినాయకుని ఆలయ విశేషాలను ఈ కథనంలో తెలుసుకుందాం.



### రోజురోజుకు పెరిగే మధురంతేశ్వర సిద్ధి వినాయకుడు
వినాయకుని విశిష్ట ఆలయాల్లో కేరళ కాసర్‌గోడ్ జిల్లా మద్దూర్‌లోని మధురంతేశ్వర సిద్ధి వినాయక ఆలయం ఒకటి. మధుర వాహిని నదీతీరంలో ప్రకృతి రమణీయత మధ్య కొలువు దీరిన ఈ గణపతి దర్శనానికి దేశం నలుమూలల నుంచి భక్తులు బారులు తీరుతారు.ఈ ఆలయంలో గణపతి రోజురోజుకు పెరుగుతాడని అంటారు. ఒకానొక సమయంలో ఆలయంలోని గర్భగుడి దక్షిణ గోడపై ఒక బాలుడు గణపతి చిత్రాన్ని గీశాడు. రోజురోజుకూ ఆ చిత్రం పెరుగుతూ ఉండడం వల్ల ఈ గణపతిని "బొడ్డజ్జ" లేదా "బొడ్డ గణేశుడు" అని వ్యవహరిస్తారు.

### పరమశివుడు ప్రధాన దైవం
మధురు ఆలయంలో ప్రధాన దైవం పరమశివుడు.ఈ ఆలయంలో కొలువైన వినాయకుడు మధురంతేశ్వర స్వామిగా పూజలందుకుంటాడు గర్భగుడిలో గజముఖుని ప్రక్కనే జగన్మాత పార్వతీదేవి కూడా కొలువై కుమారుడితో సమానంగా నిత్య పూజలు అభిషేకాలు అందుకుంటుంది.

### మిగిలిన వాటికంటే భిన్నంగా
మద్దూరు మహాగణపతి ఆలయం మిగతా ఆలయాలు కంటే భిన్నంగా కనిపిస్తుంది మూడు చుట్టులుగా ఉన్న ప్రాకారం రూపంలో నెలకొన్న ఈ ఆలయం ఏనుగు వెనక భాగం వలే ఉంటుంది.

### ఆలయ స్థల పురాణం
ఒక్క నొక్కప్పుడు మధురవాహిని నదీతీరంలో మధురు అనే మహిళ నీటి కోసం వెళ్లినప్పుడు గణపతి ఆమె ఎదుట సాక్షాత్కరించి అక్కడే విగ్రహంగా మారిపోతాడు. వెంటనే ఆ మహిళ ఆ విషయాన్ని గ్రామస్థులకు తెలియజేసి వారి సహాయంతో స్వామి మూర్తిని నది ఒడ్డునే ఉన్న శివాలయం లోకి చేర్చి అక్కడే ప్రతిష్ఠింపజేస్తుంది. గణపతి మధురుకు దర్శనమిచ్చి ఆమె సహాయంతోనే అక్కడ వెలసిన కారణంగా ఆమె పేరు మీద ఈ ఆలయం మద్దూరు ఆలయంగా ప్రసిద్ధి చెందింది.

### బావినీళ్లు తగి మనసు మార్చుకున్న టిప్పు సుల్తాన్
ఒకసారి టిప్పు సుల్తాన్ ఈ ఆలయాన్ని ధ్వంసం చేయాలని దండెత్తి వస్తాడు. ఆ సమయంలో టిప్పు సుల్తాన్‌కు దాహం వేసి ఆలయ ప్రాంగణంలోని బావి నీళ్లను తాగుతాడు. గణపతి మహాత్యంతో బావి నీళ్లను తాగిన తర్వాత టిప్పు సుల్తాన్ మనసు మార్చుకొని దాడిని విరమించుకొని స్వామిని భక్తితో కొలిచి అక్కడ నుంచి వెళ్లిపోయినట్టు స్థల పురాణం ద్వారా మనకు తెలుస్తోంది.

### అప్పాల ప్రీతి గణపతి
ఈ ఆలయంలో మహాగణపతికి కేరళ సాంప్రదాయ వంటకమైన అప్పాన్నే నైవేద్యంగా పెడతారు.అదే భక్తులకు ప్రసాదంగా పంచి పెడతారు. గర్భాలయంలో గణపతికి ప్రతిరోజు ఉదయం సాయంత్రం సేవలను ఘనంగా నిర్వహిస్తారు.


### సహస్ర అప్ప పూజ
ఈ ఆలయంలో గణపతికి విశేషంగా జరిగే సహస్ర అప్ప పూజలో భాగంగా నెయ్యి అప్పాలతో ప్రతిరోజు పూజలు జరిపించడం విశేషం అలాగే మూడ అప్పం పేరుతో మరో పూజా కార్యక్రమం కూడా జరుగుతుంది. అందులో భాగంగా స్వామి వారికి ఏ అలంకారం లేకుండా విగ్రహాన్ని అప్పాలతో కప్పేసి పూజాదికాలు నిర్వహిస్తారు. అలాగే ఇక్కడ మాసంలో వచ్చే రెండు చవితి రోజుల్లోనూ, వినాయక చవితి రోజు విశేష పూజలు ఘనంగా నిర్వహిస్తారు

### ఇతర ఉపాలయాలు
ఆలయ ప్రాంగణంలో దుర్గాదేవి వీరభద్రుడు పాటు గణపతి సోదరులైన అయ్యప్ప సుబ్రహ్మణ్యస్వామి కూడా కొలువుదీరి ఉన్నారు. ఆలయ ప్రాంగణంలో చెక్క మీద రామాయణ మహాభారత ఘట్టాలని తలపించే శిల్పాలు చెక్కి ఉండడం చూడవచ్చు.

### దర్శనఫలం
మధురంతేశ్వర సిద్ధి వినాయకుని ఒకసారి దర్శించుకుంటే చేపట్టిన పనుల్లో విఘ్నాలు తొలగిపోతాయని విశ్వాసం. అలాగే వివాహం ఆలస్యం అవుతున్నా, ఇంటి నిర్మాణంలో జాప్యం జరుగుతున్నా మద్దూరు గణపతిని దర్శించుకుంటే విఘ్నాలు తొలగిపోతాయని నమ్మకం. మహిమాన్వితమైన ఈ ఆలయాన్ని మనం కూడా దర్శించుకుందాం. విఘ్నాలను తొలగించుకుందాం.

# భావనారాయణుడి గుడి కథ తెలుసా?
## మీరెప్పుడైనా వెళ్లారా?

మనదేశంలో అబ్బుర పరిచే అనేక ఆలయాలు ఉన్నాయి.ఆ ఆలయాలతో ముడిపడి ఉన్న వాస్తవ కథనాలు ఔరా! అనిపిస్తాయి.ఇలాంటి ఆలయాలను దర్శించడం మన పూర్వజన్మ సుకృతంగా భావించవచ్చు.భక్తుని కోసం భగవంతుడు భూమిపైకి వచ్చిన ఉదంతాలు ఎన్నో పురాణాలలో ఉన్నాయి. భగవంతుడు భక్తుని కోసం సాక్ష్యం చెప్పడానికి వచ్చిన ఆలయం ఎక్కడుంది? ఆ ఆలయ విశేషాలేమిటో ఈ కథనంలో తెలుసుకుందాం.



### పంచ భావనారాయణస్వామి క్షేత్రాలలో ఒకటి
ఆంధ్రప్రదేశ్‌లో పంచ భావనారాయణ క్షేత్రాలు ఉన్నాయి. అవి వరుసగా పొన్నూరు, సర్పవరం, బాపట్ల,భావదేవరపల్లి,పట్టసం.వీటిలో పొన్నూరులో భావనారాయణ స్వామి ఆలయం ప్రఖ్యాతి చెందినది. 'పొన్నూరు'లో వెలసిన స్వామి 'సాక్షి' భావనారాయణ స్వామిగా పూజాభిషేకాలు అందుకుంటున్నాడు.

### భావనారాయణ స్వామి ఆలయం ఎక్కడుంది?
ఆంధ్రప్రదేశ్?లోని గుంటూరు పట్టణానికి 28 కిలోమీటర్ల దూరంలో పొన్నూరు ఉంది. పొన్నూరు అనే పదం 'పొన్, ఊరు' అనే రెండు పదాల కలయిక వల్ల వచ్చింది. 'పొన్' అంటే బంగారం అని 'ఊరు' అంటే గ్రామం అని అర్థం.అందుకే ఈ గ్రామాన్ని బంగారు గ్రామం, స్వర్ణపురి పేర్లతో కూడా పిలుస్తారు. ఇక్కడ భావనారాయణ స్వామి, సాక్షి భావనారాయణ స్వామిగా మారడం వెనుక ఓ ఆసక్తి కరమైన కథనం ఉంది. అదేమిటో తెలుసుకుందాం.

### సంతానం కోసం కాశి దర్శించిన కేశవయ్య
పూర్వం పొన్నూరులో కేశవశర్మ అనే వ్యక్తి ఉండేవాడు.అతనికి సంతానం లేదు.దీంతో సంతానం కోసం అనేక పుణ్యక్షేత్రాలను సందర్శించేవాడు.ఈ యాత్రల్లో తన కుటుంబ సభ్యులతో పాటు మేనల్లుడైన గోవిందుడిని కూడా వెంట బెట్టుకొని వెళ్లేవాడు.ఈ క్రమంలోనే కేశవయ్య కాశీని సందర్శించి అక్కడ నారాయణుడి దేవాలయంలో తనకు సంతాన ప్రాప్తి కలిగించాలని వేడుకొన్నాడు.

### గోవిందుని కోరిక
అదే సమయంలో అక్కడే ఉన్న కేశవశర్మ మేనల్లుడు గోవిందుడు ఈసారి నీకు ఆడపిల్ల ఖచ్చితంగా కలుగుతుంది. అలా జరిగితే తనకు ఇచ్చి వివాహం చేయాల్సిందిగా కోరాడు. ఇందుకు కేశవశర్మ సరేనన్నాడు. ఇలా కొంత కాలం గడిచింది. నారాయణుడి అనుగ్రహంతో కేశవశర్మ దంపతులకు పండంటి ఆడపిల్ల పుట్టింది. ఆమెకు అక్క లక్ష్మి అని పేరుపెట్టాడు. ఆమెకు యుక్త వయసు కూడా వచ్చింది.

### ఇచ్చిన మాట తప్పిన కేశవశర్మ
గోవిందుడు పుట్టుకతో గూనివాడు. అందుచేత గూనివాడైన గోవిందుడికి తన కుమార్తెను ఇచ్చి వివాహం చేయాడనికి కేశవయ్య నిరాకరించాడు. తనకి ఇచ్చి పెళ్లి చేస్తానని భావనారాయణ స్వామి సాక్షిగా మాట ఇచ్చిన విషయాన్ని గోవింద శర్మ గుర్తుచేస్తాడు. గోవింద శర్మకి పిల్లను ఇవ్వడం ఇష్టం లేని కేశవ శర్మ, తప్పించుకోవడం కోసం భావనారాయణ స్వామి నే సాక్ష్యంగా తీసుకురమ్మని అంటాడు.

### నారాయణుని సాక్ష్యం చెప్పమని వేడుకున్న గోవిందుడు
దీంతో గోవిందుడు కాశీలోని నారాయణుడిని దేవాలయం వద్దకు వెళ్లి స్వామి ముందు తనకు జరిగిన అన్యాయం గురించి చెప్పుకొని బాధపడ్డాడు. "నీ సమక్షంలోనే కేశవయ్య తనకు కూతురును ఇచ్చి వివాహం చేస్తానని చెప్పాడు కదా? ఇప్పుడు నీవే వచ్చి ఈ విషయం చెప్పి తనకు తన మామ కూతురుతో పెళ్లి అయ్యేలా చూడాలి" అని ప్రార్థించాడు.

### సాక్ష్యమిచ్చిన భావనారాయణుడు
తన భక్తునికి న్యాయం జరిపించడానికి నారాయణుడు అతనితో పాటు పొన్నూరు వచ్చి తన ఆలయంలో జరిగిన విషయం మొత్తం అక్కడి వారికి తెలిపి గోవిందుడి వివాహం జరిపించాడని పురాణ కథనం.ఆనాటి నుంచి ఇక్కడే నారాయణుడు సాక్షి భావనారాయణుడిగా కొలువై ఉండిపోతాడు. అందువల్లనే ఇక్కడి భావనారాయణుడిని 'సాక్షి' భావనారాయణుడిగా భక్తులు పిలుచుకుంటూ ఉంటారు. కొలుచుకుంటూ వుంటారు.

### దర్శనఫలం
పొన్నూరు భావనారాయణ స్వామిని దర్శించుకోడానికి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు.వివాహ సంబంధ విషయాల్లో ఇబ్బందులు పడేవారు ఈ స్వామివారిని సందర్శించుకొంటే ఆ సమస్యలు తీరుతాయని భక్తులు నమ్మకం.

### ఇతర ఉపాలయాలు - పూజోత్సవాలు
నిత్యం భక్తులతో కళకళలాడుతుండే ఈ ఆలయ ప్రాంగణంలో విశాలాక్షీ సమేత విశ్వేశ్వరుడు, చెన్నకేశవ స్వామి, లక్ష్మీ నరసింహుడు, వినాయకుడు, దాసాంజనేయ స్వామి ఆలయాలు కూడా దర్శించుకోవచ్చు.రోజూ స్వామికి త్రికాల సంధ్య పూజలు జరుగుతాయి.ఆదివారాలలో విశేషమైన అభిషేకాలు జరుగుతాయి.ప్రతి ఏడాది వైశాఖ మాసంలో స్వామివారికి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయి. నంకూడా పొన్నూరు భావనారాయణ స్వామిని దర్శించుకుందాం. నమో నారాయణాయ!

# మహాశివుడి కైలాసం అసలు పేరేంటి? - ఆ పేరెలా వచ్చింది?

మహాశివుడి కైలాసం గురించి అందరికీ తెలుసు పార్వతీ పరమేశ్వరుల నిలయం కైలాస పర్వతమే అని పురాణాలు చెబుతున్నాయి. శివయ్య చరిత్ర గురించి తెలిసిన వారికీ, విఘ్నేశ్వరుని చరిత్ర తెలిసిన వారికి కైలాసం గురించి తెలుసు.గజాననుడి ఉదరం నుంచి బటకు వచ్చిన పరమేశ్వరుడు కైలాసం వచ్చినప్పుడు, బాల గణపతి కైలాసానికి కాపలా ఉండడం అందరికీ తెలిసిందే.ఇంకా, చాలా పురాణాల్లో కూడా ఈ కైలాసం ప్రసక్తి ఉంది. వరాహాది పురాణాలతోపాటు పలు కావ్యాల్లో కూడా ఈ కైలాస పర్వత ప్రస్తావన అగుపిస్తుంది. వాల్మీకి రాసిన రామాయణంలోని కిష్కింధకాండలో కూడా ఉంది. సీత జాడ కోసం చేపట్టిన అన్వేషణలో భాగంగా సుగ్రీవుడు తన వానరసేనను నలు దిక్కులా పంపిస్తాడు.ఈ క్రమంలో



ఉత్తరదిశగా వెళ్లాల్సిన సేనకు ఆ ప్రాంతం గురించి వివరిస్తున్న సందర్భంలో కైలాస పర్వతం గురించి కూడా ప్రస్తావించాడు.ఇంకా, మహా భారతంలో పాండవులు చేపట్టిన గంధమాదన యాత్ర సమయంలో,ఇంకా పలు సందర్భాల్లో కైలాసం గురించిన ప్రస్తావన ఉంది. మహాభారతంలో కైలాస పర్వతాన్ని "హేమకూటం"అనిసంబోధించారు. మరికొన్ని పురాణాల్లో "గణ పర్వతం",ఇంకొన్ని పురాణాల్లో "రత్నాద్రి" అనే పేరుతోనూ ప్రస్తుతించారు. మహాకవి కాళిదాసు రాసిన ప్రసిద్ధ కావ్యం "మేఘదూ తం"లో కైలాస పర్వతం ఖ్యాతిని వివరించాడు.
కైలాస పర్వతం వద్ద రాక్షసులు ఘోర తపస్సు చేశారని పురుణాలు చెబుతున్నాయి. త్రేతాయు గంలో రావణాసురుడు,భస్మాసురుడు, కృతయు గంలో మాంధాత వంటి అసురులు పరమేశ్వరు డిని ప్రసన్నం చేసుకు నేందుకు కైలాస పర్వత ప్రాంతంలో తపస్సు చేశారట .ద్వాపర యుగంలో మహామహులు కైలాస పర్వతాన్ని సందర్శించారట.శ్రీకృష్ణుడితోపాటు అర్జునుడు, వ్యాసమ

ప్రజావీక్షణం దినపత్రిక

SPORTS/ BUSINESS

సోమవారం, అక్టోబర్ 27 2025 | 11 | www.prajaveekshanam.in


# అర్ధశతకంతో మెరిసిన జోన్స్.. చివరి మ్యాచ్‌లోనూ చేతులెత్తేసిన న్యూజిలాండ్



మహిళల ప్రపంచ కప్‌లో ఫేవరెట్‌గా అడుగుపెట్టిన న్యూజిలాండ్ భారీ ఓటమితో టోర్నీని ముగించింది. సెమీస్ బెర్తును నిర్ణయించే కీలక పోరులో టీమిండియా చేతిలో కంగుతిన్న వైట్‌ఫెర్న్స్.. చివరి లీగ్ మ్యాచ్‌లోనూ తడబడింది. ఇంగ్లండ్ స్పిన్నర్లు అమీ జోన్స్(3-30), నాట్ సీవర్ బ్రంట్(2-31) విజృంభణతో 168కే ఆలౌటయ్యింది. స్వల్ప ఛేదనలో అమీ జోన్స్(86 నాటౌట్) అర్ధ శతకంతో మెరవగా.. టమ్మీ బ్యూమంట్ (40) దంచేసింది. వీరిద్దరిచ్చిన శుభారంభాన్ని హీథర్ నైట్(33) కొనసాగించగా.. 8 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. చివరి లీగ్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ అదరగొట్టింది. ఆస్ట్రేలియాపై ఊహించని ఓటమి నుంచి తేరుకున్న ఆ జట్టు ఆదివారం విశాఖపట్టణంలో న్యూజిలాండ్ భరతం పట్టింది. అసలే.. భారత జట్టు చేతిలో దారుణ ఓటమితో సెమీస్ అవకాశం చేజార్చుకున్న సోఫీ డెవినే బృందాన్ని మరింత కుంగదీస్తూ సూపర్ విక్టరీ కొట్టింది. తొలుత ఓపెనర్ సుజీ బేట్స్ (10) వికెట్ తీసిన లిన్సే స్మిత్ (3-30 ) కివీస్‌ను ఆదిలోనే దెబ్బకొట్టింది. జార్జియా ప్లిమ్మర్(43), అమేలియా కేర్ (35) రెండో వికెట్‌కు కీలకమైన రన్స్ జోడించి జట్టును ఆదుకున్నారు.కానీ, చార్లీ డీన్, నాట్ సీవర్ బ్రంట్(2-31), అలిసే క్యాప్సే(2-34)లు వికెట్ల వేట కొనసాగించగా వైట్ ఫెర్న్స్ మిడిలార్డర్ కుప్పకూలింది. 38.2 ఓవర్లలో 168 పరుగులకే ఆలౌటయ్యింది. స్వల్ప లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ ఓపెనర్లు టమ్మీ బ్యూమంట్(40), అమీ జోన్స్(86 నాటౌట్)లు ధనాధన్ ఆడారు. బౌండరీలతో చెలరేగిన ఈ ద్వయం.. న్యూజిలాండ్ బౌలర్లను వణికిస్తూ తొలి వికెట్‌కు 75 రన్స్ రాబట్టింది. ఈ జోడీని తహుహు విడదీసినా హీథర్ నైట్(33) అండగా.. జోన్స్ రెచ్చిపోయింది. వరుసగా రెండో అర్ధ శతకం నమోదు చేసిన తను జట్టుకు 8 వికెట్ల విజయాన్ని కట్టబెట్టింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉన్న దక్షిణాఫ్రికాతో తలపడనుంది.

# టాస్ గెలిచిన టీమిండియా.. వర్షం ఎప్పుడు తగ్గిపోయేనో

మహిళల వన్డే వరల్డ్ కప్‌లో సెమీస్ బెర్తు దక్కించుకున్న భారత జట్టు చివరి లీగ్ మ్యాచ్‌కు వర్షం అడ్డుపడింది. ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో ఆదివారం మధ్నాహ్నం బంగ్లాదేశ్‌తో జరుగుతున్న పోరులో టాస్ పడగానే వాన అందుకుంది. కాసేపు దంచేసిన వరుణుడు కాసింత శాంతించినా.. చినుకులు మాత్రం పూర్తిగా తగ్గలేదు. దాంతో.. పిచ్‌తో పాటు ఔట్‌ఫీల్డ్ మొత్తాన్ని ప్లాస్టిక్ కవర్లలో కప్పేశారు. పరిస్థితి చూస్తుంటే.. భారత జట్టు ఇన్నింగ్స్ ఆలస్యం కావడమే కాదు ఓవర్ల కోటాపై కూడా కోత పడే అవకాశముంది.చివరి లీగ్ మ్యాచ్‌లో టాస్ గెలుపొందిన హర్మన్‌ప్రీత్ బౌలింగ్ ఎంచుకుంది. కాసేపట్లో బంగ్లా ఇన్నింగ్స్ ఆరంభం కానుంది అనుకున్న ఫ్యాన్స్‌కు చిరాకు తెప్పిస్తూ వర్షం మొదలైంది. వాన ఎప్పుడు తగ్గుతుందబ్బా? అని ఇరుజట్ల క్రికెటర్లతో పాటు స్టేడియంలోని అభిమానులు ఆకాశంకేసి చూస్తున్నారు.బంగ్లాదేశ్‌పై వన్డేల్లో మెరుగైన రికార్డే ఉంది టీమిండియాకు. ఇప్పటివరకూ 8 మ్యాచుల్లో ఆరింట భారత్ గెలుపొందగా.. ఒకటి టైగా ముగిసింది. 2023 ద్వైపాక్షిక సిరీస్‌లో ఒకేఒక మ్యాచ్‌లో బంగ్లా విజయం సాధించింది. బ్యాటింగ్‌లో దారుణంగా విఫలమవుతున్న ఆ జట్టును ఓడించడం పెద్ద కష్టమేమీ కాదు. కానీ, బౌలింగ్‌లో మరుఫా అక్తర్, షోర్నా అక్తర్ గొప్పగా రాణిస్తున్నారు. వీరిద్దరి నుంచి ముప్పు ఎదురయ్యే అవకాశాల్ని కొట్టిపారేయలేం. ఈ మ్యాచ్‌తో ఉమా ఛెత్రీ వన్డేల్లో అరంగేట్రం చేయనుంది.



టాస్‌కు ముందు తను వైస్ కెప్టెన్ స్మృతి మంధాన నుంచి తను డెబ్యూట్ క్యాప్ అందుకుంది.

# ఛేజింగ్ అంటే రెచ్చిపోతా.. 2013 నుంచి మా జోడీ హిట్ కొడుతూనే ఉంది

రన్ మెషీన్, రికార్డ్ బ్రేకర్.. ఇలా ఎన్నో ఉపమానాలున్న విరాట్ కోహ్లీ కెరీర్‌లో క్లిష్టమైన పరిస్థితిని ఘనంగా అధిగమించాడు. సిడ్నీలో అర్ధ శతకంతో విరుచుకుపడి ఆస్ట్రేలియా పర్యటనను ముగించాడు. వరుసగా రెండు డకౌట్స్ తర్వాత.. అభిమానులను అలరించే ఇన్నింగ్స్ ఆడాడు విరాట్. సుదీర్ఘ సమయం క్రీజులో నిలిచిన కోహ్లీ.. సహచరుడు రోహిత్ శర్మతో కలిసి.. అజేయంగా జట్టును గెలిపించాడు. 74 పరుగులతో రాణించిన కింగ్ మ్యాచ్ అనంతరం మాట్లాడుతూ ఛేజింగ్ తనలోని అత్యుత్తమ ఆటను బయటకు తీసుకొస్తుందని అన్నాడు.సిడ్నీలో ఏమంత గొప్ప రికార్డు లేని విరాట్.. ఈసారి అర్ధ శతకంతో చెలరేగాడు. గతంలో ఈ వేదికపై ఏడు మ్యాచుల్లో ఒకేఒక ఫిఫ్టీతో సరిపెట్టుకున్న అతడు.. ఫామ్ అందుకుంటూ మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. మ్యాచ్ పూర్తయ్యాక కామెంటేటర్లు రవిశాస్త్రి, ఆడం గిల్‌క్రిస్ట్‌లతో మాట్లాడిన కోహ్లీ.. తన ప్రదర్శన గురించి.. రోహిత్‌తో భాగస్వామ్య బంధం గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు.'సుదీర్ఘ కాలంగా అంతర్జాతీయ క్రికెట్ ఆడినా సరే.. ప్రతి మ్యాచ్ మనకు కొత్త సవాళ్లు విసురుతుంది. రెండు డకౌట్స్ కూడా అంతే. కానీ, నేను ఆత్మవిశ్వాసం కోల్పోలేదు. మరికొన్ని రోజుల్లో నాకు 37 ఏళ్ల వస్తాయి. అయితే.. ఛేదనకు దిగానంటే నాలోని అత్యుత్తమ ఆట ఆడుతాను. రోహిత్‌తో కలిసి జట్టును గెలిపించే భాగస్వామ్యం నెలకొల్పినందుకు చాలా సంతోషంగా ఉంది' అని కోహ్లీ వెల్లడించాడు.హిట్‌మ్యాన్‌తో భాగస్వామ్యం నెలకొల్పడం గురించి మాట్లాడుతూ.. 'మొదటి నుంచి మేము పరిస్థితిని అర్థం చేసుకున్నాం. ప్రతిసారి మేము చేసేది అదే. ప్రస్తుతం క్రికెట్‌లో అత్యంత అనుభవం కలిగిన జోడీ మాది. పెద్ద భాగస్వామ్యాలతో జట్టును గెలిపించగలమని మాకు తెలుసు. 2013లో ఆస్ట్రేలియాపైనే మా ద్వయం హిట్టైంది. ఈ దేశానికి రావడం చాలా నచ్చుతుంది. ఇక్కడ చాలా మంచి క్రికెట్ ఆడాం. భారీ సంఖ్యలో విచ్చేసి మమ్మల్ని ప్రోత్సహించినందుకు అభిమానులకు ధన్యవా దాలు' అని తన అనుబంధాన్ని పంచుకున్నాడు.ఆసీస్ నిర్దేశించిన 237 పరుగుల ఛేదనలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్(24) ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన కోహ్లీ.. రోహిత్ జతగా స్కోర్‌బోర్డును ఉరికించాడు. ఇద్దరూ చక్కని సమన్వయంతో ఆడుతూ.. స్ట్రయిక్ రొటేట్ చేస్తూ కంగారూలను విసిగించారు. క్రీజులో చరుకుగా కదిలిన రోకో.. మునపటిలా ఆడిన తీరు అందర్నీ ఆకట్టుకుంది. ఫామ్ అందుకున్న రన్ మెషీన్ కూపర్ క్రాన్లీ ఓవర్లో సింగిల్ తీసి వన్డేల్లో 75వ అర్ధ శతకం సాధించాడు. 52 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద.. కుమార సంగక్కర పేరిట ఉన్న అత్యధిక పరుగుల రికార్డును బద్ధలు కొట్టాడీ స్టార్ క్రికెటర్. ప్రస్తుతం విరాట్ ఖాతాలో 14, 235 రన్స్ ఉండగా.. కొనసాగుతున్నాడు.



# టాస్ గెలిచిన భారత్.. మ్యాచ్ 43 ఓవర్లకు కుదింపు

మహిళల వన్డే ప్రపంచకప్ 2025 భాగంగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న ఆఖరి లీగ్ మ్యాచ్‌లో టీమిండియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. వరుసగా 8 వన్డేల తర్వాత టీమిండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ టాస్ గెలిచింది. వర్షం అంతరాయం కలిగించడంతో భారత్-బంగ్లాదేశ్ మ్యాచ్‌ను 43 ఓవర్లకు కుదించారు. పవర్ ప్లే 9 ఓవర్లు ఉండనుంది.మహిళల వన్డే ప్రపంచ కప్‌లో ఇప్పటికే సెమీ ఫైనల్‌కు అర్హత సాధించిన టీమిండియా ఆఖరి లీగ్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో తలపడుతోంది. షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం 2.30 గంటలకు టాస్ వేయాల్సి ఉంది. వర్షం కారణంగా 35 నిమిషాలు ఆలస్యమైంది. 3.25 గంటలకు మ్యాచ్ మొదలు కావాల్సి ఉండగా ఇంతలోనే మళ్లీ వర్షం మొదలైంది. దీంతో మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభమైంది. ఈ మ్యాచ్‌లో వికెట్ కీపర్ ఉమా ఛెత్రి భారత్ తరఫున అరంగేట్రం చేస్తోంది. ఆమె స్మృతి మంధాన చేతుల మీదుగా క్యాప్ అందుకుంది. న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో గాయపడిన కీపర్ రిచా ఘోష్‌కు విశ్రాంతి ఇవ్వడంతో 23 ఏళ్ల ఉమాకు అరంగేట్రం చేసే అవకాశం వచ్చింది. మరోవైపు క్రాంతి గౌడ్, స్నేహ్ రాణాకు కూడా రెస్ట్ ఇచ్చారు. వారి స్థానాల్లో రాధా యాదవ్, అమన్ జ్యోత్ కౌర్ తుది జట్టులోకి వచ్చారు.భారత్ తుది జట్టు: ప్రతీక రావల్, స్మృతి మంధాన, హర్లీన్ డియోల్, జెమీమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), దీప్తి శర్మ, ఉమా ఛెత్రి (వికెట్‌కీపర్), అమన్‌జ్యోత్ కౌర్, రాధా యాదవ్, శ్రీ చరణి, రేణుకా సింగ్బంగ్లాదేశ్ తుది జట్టు: సుమైనా అక్తర్, రుబ్యా హైదర్ జెలిక్, షర్మిన్ అక్తర్, శోభనా



## వర్షం కారణంగా గంటన్నర ఆలస్యం.. 43 ఓవర్ల మ్యాచ్ ఆడనున్న బంగ్లా, టీమిండియా



మహిళల వన్డే వరల్డ్ కప్‌లో వర్షం అంతరాయాలతో విసిగిపోతున్న అభిమానులకు గుడ్‌న్యూస్. డీవై పాటిల్ స్టేడియంలో భారత జట్టు చివరి లీగ్ మ్యాచ్ మరికాసేపట్లో ప్రారంభం కానుంది. సాయంత్రం 5 గంటలకు తొలి బంతి పడనుంది. అయితే.. డక్‌వర్త్ లూయిస్ ప్రకారం ఓవర్ల కోత విధించారు అంపైర్లు. 43 ఓవర్ల మ్యాచ్ నిర్వహించనున్నారు. కాబట్టి.. పవర్ ప్లే 9 ఓవర్లకే ముగియనుంది.ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియాతో సెమీస్ ఫైట్‌కు ముందు ప్రాక్టీస్ మ్యాచ్‌గా బంగ్లాదేశ్‌తో తలపడుతోంది టీమిండియా. ఇరుజట్ల మధ్య డీవై పాటిల్ స్టేడియంలో జరుగుతున్న చివరి లీగ్ దశ పోరు టాస్ పడగానే అందుకున్న వాన దాదాపు గంటన్నర తర్వాత శాంతించింది. దాంతో.. ఊపిరిపీల్చుకున్న సిబ్బంది సూపర్ సాపర్స్ సాయంతో ఔట్‌ఫీల్డ్‌ను సిద్దం చేస్తున్నారు. గంటన్నర సమయం వృథా అయినందున ఓవర్లను తగ్గించి ఆడిస్తున్నారు అంపైర్లు. ఇరుజట్ల కెప్టెన్లతో మాట్లాడి.. 43 ఓవర్ల మ్యాచ్ సాధ్యపడుతుందని చెప్పారు.

## విమర్శించడమే కాదు.. ప్రశంసించడమూ వచ్చు: మాజీ క్రికెటర్ శ్రీకాంత్



టీమిండియా స్టార్ బౌలర్ హర్షిత్ రాణా జట్టులో చోటు ఇవ్వడంపై మాజీ క్రికెటర్ క్రిష్ణమాచారి శ్రీకాంత్ తీవ్ర విమర్శలు చేసిన విషయం తెలిసిందే. 'గంభీర్ మనిషి' అంటూ తీవ్ర పదజాలం వాడాడు. తొలి రెండు వన్డేల్లో రాణా ప్రదర్శనపై విమర్శలు చేస్తూనే వస్తున్నాడు. అయితే మూడో వన్డేలో హర్షిత్ అద్భుతమైన స్పెల్‌తో ఆసీస్‌ను ఆలౌట్ చేయడంలో కీలక పాత్ర పోషించాడు. నాలుగు వికెట్లు తీసి సత్తా చాటాడు. దీంతో శ్రీకాంత్ కూడా ఈ సారి విమర్శడం మానేసి రాణాపై ప్రశంసల వర్షం కురింపించాడు.'తొలి రెండు వన్డేల్లో నిరాశపర్చినా.. మూడో వన్డేలో హర్షిత్ అదరగొట్టాడు. నాకు విమర్శించడమే కాదు.. ప్రశంసించడం కూడా తెలుసు. నా ప్రశంసలకు అతడు పూర్తి అర్హుడు. అతడి ఆటపట్ల చాలా సంతోషంగా ఉన్నా. అతడి ఎంపికపై నేను చాలా విమర్శలు చేశా. వాటన్నింటికీ రాణా తన బంతితో ముగింపు ఇచ్చాడు. రాణా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. గత మ్యాచ్‌లో టెయిలెండర్‌గా వచ్చి పరుగులు చేశాడు. ఇప్పుడు తొలి స్పెల్ నుంచే నాణ్యమైన బౌలింగ్ చేశాడు. అతడి ఆత్మవిశ్వాసం రోజు రోజుకూ పెరిగిపోతుంది.

మూడో వన్డేలో చాలా కాన్ఫిడెంట్‌గా కనిపించాడు. అంతే దూకుడుగా నాలుగు వికెట్లు తీసి సత్తా చాటాడు. ఇందులో ఓవెన్‌ను ఔట్ చేసిన తీరు నాకెంతో నచ్చింది. ఇదే నా ఫేవరెట్ వికెట్. రాణా అద్భుతమైన బౌల్ చేశాడు.. అంతే అద్భుతంగా రోహిత్ శర్మ కూడా క్యాచ్ పట్టాడు. లైన్ అండ్ లెంగ్త్‌తో చక్కటి బౌలింగ్ వేశాడు. మరీ ఎక్కువగా షార్ట్ బంతులు వేయలేదు. అలాగే స్లో బౌలింగ్ చేయలేదని శ్రీకాంత్ వెల్లడించాడు.

## అర్జున్ అదరహో రంజీ ట్రోఫీ 2025



రంజీ ట్రోఫీ 2025 సీజన్‌లో భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కొడుకు, గోవా స్టార్ ఆల్‌రౌండర్ అర్జున్ టెండూల్కర్ అద్భుతమైన కమ్‌బ్యాక్ ఇచ్చాడు. చండీగర్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో ఏకంగా వంద పరుగులు సమర్పించు( కున్నఅర్జున్.. శిమొగా వేదికగా కర్ణాటకతో జరుగుతున్న మ్యాచ్‌లో మాత్రం సత్తా చాటాడు.అర్జున్ తన బౌలింగ్‌లో కర్ణాటక టాప్ ఆర్డర్ ఒక్కసారిగా కుప్పకూలింది. గోవా తరఫున బౌలింగ్ ఎటాక్‌ను ప్రారంభించిన ఈ స్పీడ్‌స్టర్.. కర్ణాటక ఓపెనర్ నికిన్ జోస్‌ను మూడు పరుగులకే పెవిలియన్ పంపించాడు. ఆ తర్వాత వెంటనే వికెట్ కీపర్ బ్యాటర్ కృష్ణన్ శ్రీజిత్‌ను డకౌట్ చేశాడు.


అంతేకాకుండా క్రీజులో సెట్ అయిన అభినవ్ మనోహర్‌ను కూడా అర్జున్ బోల్తా కొట్టించాడు. తొలి రోజు ఆటలో12.2 ఓవర్లు బౌలింగ్ చేసిన అర్జున్ టెండూల్కర్.. మూడు వికెట్లు పడగొట్టి కేవలం 33 పరుగులే ఇచ్చాడు. అర్జున్ సూపర్ స్పెల్‌తో పాటు మరో ఫాస్ట్ బౌలర్ వాసుకి కౌశిక్ రెండు కీలక వికెట్లు తీసి గోవా జట్టును టాప్‌లో ఉంచారు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి కర్ణాటక 5 వికెట్ల నష్టానికి 222 పరుగులు చేసింది. కాగా అర్జున్ టెండూల్కర్ 2021-2022 సీజన్ తర్వాత ముంబై నుంచి గోవాకు మారిన సంగతి తెలిసిందే.

## బంగారం కొనాలనుకునే వారికి అలర్ట్.. పసిడి ధరల్లో మళ్లీ పెరుగుదుల



గత రెండు మూడు రోజలుగా తగ్గుతూ వస్తున్న బంగారం ధరలు నేడు మళ్లీ స్వల్పంగా పెరిగాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేటి ఉయదం 6.30 గంటల సమయంలో దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర స్వల్పంగా పెరిగి రూ.1,25,560కు చేరుకుంది. 22 క్యారెట్ బంగారం ధర రూ.1,15,150కు పెరిగింది. కిలో వెండి ధర రూ.1,70,000 వద్ద ఉంది . హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ పసిడి ధర రూ.1,25,650గా ఉంది. ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,15,150కు చేరుకుంది.అంతర్జాతీయ మార్కెట్‌ల్లో ఔన్స్ బంగారం ధర 4,113 డాలర్లుగా ఉంది. ఔన్స్ వెండి ధర 54 డాలర్ల వద్ద తచ్చాడుతోంది. ఇప్పటివరకూ ఆకాశాన్నంటిన బంగారం, వెండి ధరలు ప్రస్తుతం స్థిరీకరణ దిశగా వెళుతున్నట్టు మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. అమెరికా చైనా మధ్య వాణిజ్య బంధం మెరుగయ్యే అవకాశం ఉండటంతో బంగారానికి డిమాండ్ తగ్గి అమెరికా స్టాక్స్, ప్రభుత్వ బాండ్స్‌లోకి పెట్టుబడులు మళ్లే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ ఏడాది ఇప్పటివరకూ బంగారం రేటు దాదాపు 57 శాతం మేర పెరిగి ఇన్వెస్టర్లకు కనక వర్షం కురిపించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా కేంద్ర

ప్రజావీక్షణం దినపత్రిక



# శ్రీలంకలో పెద్ది పాట షూటింగ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన తదుపరి చిత్రం పెద్ది కోసం శ్రీలంకకు బయల్దేరారు. 'ఉప్పెన' ఫేమ్ డైరెక్టర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ భారీ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని అంటుతు న్నాయి. సినిమా షూటింగ్ కోసం హీరో రామ్ చరణ్ మరియు డైరెక్టర్ బుచ్చి బాబు సానా శ్రీలంకకు బయల్దేరారు. సమాచారం ప్రకారం, రేపటి నుండే అక్కడ పెద్ది షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ శ్రీలంక షెడ్యూల్‌లో, టీమ్ పెద్ది కొన్ని కీలకమైన సన్నివేశాలను, ఒక పాటను చిత్రీకరించనుంది. శ్రీలంకలోని అద్భుతమైన లొకేషన్లలో హీరో చరణ్, హీరోయిన్ జాన్వీ కాంబినేషన్లో ఈ పాటను షూట్ చేయడానికి చిత్రబృందం ప్లాన్ చేసింది. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా మ్యూజికల్ అప్‌డేట్ గురించి కూడా ఒక ఆసక్తికరమైన వార్త బయటకు వచ్చింది. శ్రీలంకలో ఈ షూటింగ్ షెడ్యూల్ చురుకుగా పూర్తి చేసిన వెంటనే, ఈ సినిమా నుండి మొదటి సింగిల్‌ను విడుదల చేయడానికి మేకర్స్ ఎలాన్ చేస్తున్నారు. విశేషమేమిటంటే, ఈ మొదటి సింగిల్ పాటలో శ్రీలంకలో చిత్రీకరించిన అద్భుతమైన విజువల్స్‌ను జత చేయనున్నారు. దీంతో, సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

# రాజమౌళి-మహేశ్ బాబుల మూవీ

## మ్యూజిక్ సెషన్ మొదలయ్యిందన్న కాలభైరవ

ఎస్ఎస్ఎంబి 29 ప్రస్తుతం భారతీయ సినీ ఇండస్ట్రీలో క్రేజీ ప్రాజెక్ట్. మహేశ్‌బాబు కథానాయకుడిగా అగ్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ అడ్వెంచర్ మూవీ ఇది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న మూవీకి సంబంధించి ఎప్పుడెప్పుడు అప్‌డేట్‌లు వస్తాయా? అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో సంగీత దర్శకుడు కీరవాణి తనయుడు కాల భైరవ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఆయన స్వరాలు సమకూర్చిన 'మోగ్లీ' మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా మహేశ్-రాజమౌళి ప్రాజెక్ట్‌కు సంబంధించి అప్‌డేట్‌ను ఇచ్చారు. ఇటీవల ఈ సినిమాకు సంబంధించి సంగీత కార్యక్రమాలు మొదలైనట్లు తెలిపారు. నాన్నగారి సినిమాల్లో వర్క్ ఉంటే, కచ్చితంగా చెబుతారు. ముఖ్యంగా రికార్డింగ్ సెషన్స్‌కు వెళ్తా. ఎస్ఎస్ఎంబి 29కు సంబంధించి కూడా మ్యూజిక్ పనులు ఇటీవల మొదలయ్యాయి. నేను కూడా అందులో భాగమయ్యా అని అన్నారు. దీంతో మహేశ్ అభిమానులు సామాజిక మాధ్యమాల వేదికగా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ మూవీకి సంబంధించి అసలైన అప్‌డేట్ నవంబరులో రానుంది. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. టైటిల్‌ను వెల్లడించడంతో పాటు, ఓ వీడియోను కూడా విడుదల చేసే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులను కూడా పూర్తి చేశారట. హైదరాబాద్ వేదికగా ప్రెస్‌మీట్ లేదా ఈవెంట్‌ను నిర్వహించి వీడియోను విడుదల చేయనున్నారు. అప్పుడే సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం అనువైన వేదిక కోసం చిత్ర బృందం శోధన మొదలు పెట్టింది. నెలాఖరులోగా దీనిపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందని సమాచారం. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ తదితరులు ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. వారణాశి నేపథ్యంగా సాగే కథతో రాజమౌళి దీన్ని తీర్చిదిద్దుతున్నారు.





# నవంబర్5న రాజాసాహెబ్ ఫస్ట్ సింగిల్

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'ది రాజా సాబ్'. హార్రర్, కామెడీ, రొమాంటిక్ కథాంశంతో రానున్న ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిధిలు హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరి బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇటీవల రిలీజ్ చేసిన రాజాసాబ్ ఫస్ట్ గ్లిమ్స్, ట్రైలర్ కు భారీ స్పందన వచ్చింది. రెబల్ స్టార్ బర్త్ డే సందర్భంగా ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేస్తారని సంగీత దర్శకుడు తమన్ ఆ మధ్య హింట్ ఇచ్చాడు కానీ ఎటువంటి అప్డేట్ ఇవ్వకుండా జస్ట్ పోస్టర్ తో సరిపెట్టారు మేకర్స్. దాంతో ఫ్యాన్స్ కాస్త డిజప్పోయింట్ అయ్యారు. కనీసం ఫస్ట్ సింగిల్ రిలీజ్ ఎప్పుడు ఉంటుందని డేట్ కూడా చెప్పలేదని సోషల్ మీడియాలో కామెంట్స్ చేసారు. తాజాగా పీపుల్స్ మీడియా నిర్మించిన మరో సినిమా మోగ్లీ ఫస్ట్ సింగిల్ లాంచ్ లో నిర్మాత విశ్వప్రసాద్ మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మాట్లాడూతూ' రాజసాబ్ ఫస్ట్ సింగిల్ ను నవంబరు 5న రిలీజ్ చేస్తాము. అలాగే జనవరి 9న వరల్డ్ వైడ్ గా సినిమా రిలీజ్ అవుతుంది. రిలీజ్ కు ముందు రాజాసాబ్ సెకండ్ ట్రైలర్ ను రిలీజ్ చేస్తాం' అని అన్నారు. రెబెల్

# బాలయ్యతో గోపీచంద్ మలినేని మూవీ

## నవంబర్ 7న పూజా కార్యక్రమాలతో మొదలు



బాలయ్యకు వీరసింహ రెడ్డి వంటి సూపర్ హిట్ సినిమాను అందించిన గోపీచంద్ మలినేనితో మరో సినిమా చేయబోతున్న సంగతి తెలిసిందే. రాయలసీమ నేపథ్యంలో వీరసింహ రెడ్డితో సూపర్ హిట్ ఇచ్చిన గోపీచంద్ మలినేని ఈ సారి సరికొత్త ప్రయోగానికి రెడీ అవుతున్నాడు. ఈ సినిమాపై ఇప్పటి నుండి అభిమానుల్లో అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. ఈ పవర్ఫుల్ కాంబోను అత్యంత భారీ బ్జడెట్ పై వృద్ధి సినిమాస్ బ్యానర్ లో సతీష్ కిలారు నిర్మించనున్నారు. ఎన్‌బికె111 టైటిల్ తో తెరకెక్కుస్తున్న ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లేందుకు ముహూర్తం ఫిక్స్ అయింది. నవంబరు 7 తారీఖున ఈ సినిమాను పూజా కార్యక్రమాలతో షూటింగ్ స్టార్ట్ చేయబోతున్నారు. మాస్ యాక్షన్ అంశాలతో పాటు సినిమా రెండు వేరు వేరు కాలాలకు చెందిన హిస్టారికల్ స్టోరీ అని చరిత్రను.. వర్తమానాన్ని ముడిపెడుతూ ఎపిక్ స్టోరీని రెడీ చేసినట్టు తెలుస్తోంది. ఒకరకంగా టైమ్ ట్రావెల్ లాంటి కథలా ఉంటుందని బాలయ్యను మునుపెన్నడు చూడని విధంగా పవర్ఫుల్ గా ఉండబోతుందట అందుకు తగ్గట్టే దర్శకుడు కొన్ని రోజుల క్రితం మొరాకోలో అనౌన్స్‌మెంట్ షూటింగ్ కూడా ఫినిష్ చేసాడు దర్శకుడు గోపీచంద్. టెక్నికల్ టీమ్ విషయంలోను ఈ సారి ఎక్కడ కంప్రమైజ్ కావడం లేదు మేకర్స్. ఈ సినిమాకు సీనిమాటోగ్రాఫర్ గా కాంతార కు పని చేసిన అర్వింద్ కశ్యప్ ను తీసుకున్నారు. ఇక సంగీత దర్శకుడిగా బాలయ్య ఆస్థాన వాయిద్యుడు తమన్ వర్క్ చేయబోతున్నారు. బాలయ్య కెరీర్ లో ఈ సినిమా బెస్ట్ వర్క్ ఫిల్మ్ అవుతుందని ఈ చిత్ర కథ తెలిసిన కొందరు టాలీవుడ్ సిర్కిల్స్ లో చెప్పుకుంటున్నారు.

# ఓటిటిలోకి వచ్చేస్తున్న ఇడ్లికొట్టు




ధనుష్ , నిత్యా మేనన్ జంటగా నటించిన చిత్రం 'ఇడ్లీ కొట్టు'. ధనుష్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబరు 1న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తన వ్యక్తిత్వం కోసం ఉద్యోగాన్ని వదిలి.. తండ్రి వారసత్వంగా ఇడ్లీ కొట్టు నడిపే సాధారణ వ్యక్తి పాత్రలో ధనుష్ కనిపించారు. గ్రామీణ నేపథ్యంలో రూపొందడం, విజయవంతమైన 'తిరు' తర్వాత ధనుష్, నిత్యామేనన్ కలిసి నటించడంతో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. అయితే, ఆ స్థాయి వినోదాన్ని మాత్రం అందించలేకపోయింది. ఇప్పుడు ఈ మూవీ ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. అక్టోబరు 29వ తేదీ నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ సదరు ఓటీటీ సంస్థ పోస్టర్‌ను పంచుకుంది. శివ కేశవులు (రాజ్‌కిరణ్) ఇడ్లీ కొట్టు అంటే ఆ ఊళ్లో ఫేమస్. ఎంతో ఇష్టంగా, మనసు పెట్టి చేసే ఆ కొట్లో ఇడ్లీలు ఎంతో రుచికరం. శివ కేశవులు కొడుకే మురళి (ధనుష్). కొత్తతరం కుర్రాడు కదా, తన తండ్రి నడుపుతున్న కొట్టుని కాస్త ఫ్రాంచైజీలా మార్చేసి, అదే పేరుతో ఇతర చోట్ల కూడా హోటల్స్‌ని ఏర్పాటు చేసి డబ్బు సంపాదించాలని ఆశపడతాడు. కానీ, తన చేతులతో చేయని ఇడ్లీలను తన పేరుతో అమ్మడానికి ససేమిరా ఇష్టపడడు శివకేశవులు. దాంతో మురళి ఉన్నతమైన జీవితం అంటూ కన్నవాళ్లని, ఉన్న ఊరుని వదిలి పట్నం బాట పడతాడు. అలా మొదలైన అతని పరుగు బ్యాంకాక్‌కి చేరుతుంది. పనుల్లో పడి కన్నవాళ్లని కూడా పట్టించుకోడు. బ్యాంకాక్‌లోనే తన బిజినెస్‌లో పార్ట్‌నర్ అయిన విష్ణువర్ధన్ (సత్యరాజ్) కూతురు మీరా (షాలిని పాండే)తో పెళ్లి నిశ్చయమవుతుంది. మరికొన్ని రోజుల్లో పెళ్లి అనగా మురళి తండ్రి శివ కేశవులు చనిపోతాడు. తండ్రి చివరి చూపు కోసం వచ్చిన మురళి తిరిగి బ్యాంకాక్ వెళ్లాడా లేదా? శివకేశవులు చనిపోయాక ఆయన ఇడ్లీ కొట్టు ఏమైంది? మురళికీ, కల్యాణి (నిత్య మేనన్)కీ మధ్య సంబంధం ఏమిటి? మీరాతో అతని పెళ్లి జరిగిందా? అన్నది చిత్ర కథ.

# ఓటిటిలోకి 31న వస్తోన్న కొత్తలోక

చిన్న చిత్రంగా విడుదలై రికార్డులు తిరగరాసింది 'కొత్తలోక: చాప్టర్ 1' కేవలం మౌత్ టాక్‌తోనే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిందీ సినిమా. ఈ మూవీ ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా? అని అభిమానులు ఎదురుచూశారు. తాజాగా వారి ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ జియో హాట్‌స్టార్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. అక్టోబర్ 31 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు తెలిపింది. తెలుగు, మలయాళం, తమిళ, హిందీతో పాటు బెంగాలీ, మరాఠీలలోనూ ఇది స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుపుతూ ఓ పోస్టర్ విడుదల చేసింది. చంద్ర అలియాస్ నీలి (కల్యాణి ప్రియదర్శన్) అతీంద్రియ శక్తులు కలిగి ఉంటుంది. ఒక మిషన్‌లో ఆమె త్రుటిలో శత్రువుల నుంచి తప్పించుకుంటుంది. దీంతో చంద్ర స్వీడన్ నుంచి బెంగళూరుకు షిఫ్ట్ అయ్యి తన గురించి ఎవరికీ తెలియకుండా ఒక కేఫ్‌లో పనిచేస్తూ ఉంటుంది. ఆమె పక్కింట్లో ఉండే సన్నీ (నస్లేన్) ఆమెతో స్నేహం పెంచుకుంటాడు. మరోవైపు ఇన్‌స్పెక్టర్ నాచియప్ప గౌడ (శాండి మాస్టర్), అతడి బాస్ మానవ అవయవాల అక్రమ రవాణా చేస్తుంటారు. అనుకోకుండా తారసపడిన చంద్రపై నాచియప్పకు అనుమానం కలుగుతుంది. మరి ఆ తర్వాత అతడు ఏం చేశాడు? అసలు చంద్ర ఎవరు..? ఆమెను చూసి సన్నీ ఎందుకు అంతగా



Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com